# నల్లగొండ వార్త

నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి

శనివారం 8, జూలై 2023 | 16 పేజీలు








## పనిసర్దుబాటుకు ఉపాధ్యాయులు ససేమిరా..?

**ఉన్నతపాఠశాలల్లో వేధిస్తున్న టీచర్ల కొరత**

**సర్దుబాటుకు అవసరమైన ప్రతిపాదనలు సిద్ధం చేస్తున్న ఎంఈఓలు**



ప్రభాతవార్త-నల్లగొండ : ప్రభుత్వ ఉన్నత పాఠశాలల్లో సబ్జెక్టు ఉపాధ్యాయుల కొరత అధిగమించేందుకు పని సర్దుబాటు (వర్క్ అడ్జెస్ట్‌మెంట్) చేపట్టాలని విద్యాశాఖ నిర్ధేశించింది. ప్రక్రియను గత నెలాఖరు వరకు పూర్తిచేయాలని స్పష్టమైన ఆదేశాలు జారీ చేసింది. కానీ గడువు ముగిసినా ఇప్పటివరకు ఆ ప్రక్రియ జిల్లాలో ప్రారంభం కాలేదు. ఖాళీలు భర్తీ కాకపోవడం, ఉపాధ్యాయుల హేతుబద్ధీకరణ చేయకపోవడంతో

2లో...



## ఫలక్ నుమా ఎక్స్‌ప్రెస్‌లో
# చెలరేగిన మంటలు

- పూర్తిగా దగ్ధమైన మూడు భోగీలు, ఏడు బోగీలకు వ్యాపించిన అగ్ని
- పొగలు చూసి చైన్ లాగడంతో తప్పిన పెనుప్రమాదం
- ప్రాణనష్టం జరగకపోవడంతో ఊపిరి పీల్చుకున్న అధికారులు
- మూట, ముల్లె, బ్యాగులు వదిలి రైలు నుండి దూకి పరిగెత్తిన ప్రయాణికులు

వివరాలు 2 లో..

**భువనగిరి, ప్రభాతవార్త :** హౌరా నుండి సికింద్రాబాద్ వెళ్తున్న ఫలక్‌నుమా ఎక్స్‌ప్రెస్‌లో మంటలు చెలరేగాయి. మూడు భోగీలు పూర్తిగా దగ్ధం కాగా మరో నాలుగు భోగీలకు మంటలు అంటుకుని పాక్షికంగా దగ్ధమయ్యాయి. రైల్లో వస్తున్న పొగలను చూసిన ఒక ప్రయాణికుడు చైన్ లాగడంతో వెంటనే డ్రైవర్ రైలును నిలిపివేశాడు. ఈ నేపథ్యంలో మిగతా ప్రయాణికులంతా తీవ్ర భయాందోళనలతో అప్రమత్తమై వెంట ఉన్న బ్యాగులను విలువైన వస్తువులను వదిలిపెట్టి పిల్లా పాపలతో బ్రతుకు జీవుడా అంటూ రైలు డబ్బాల నుండి బయటకు దూకి ప్రాణాలను కాపాడుకున్నారు. ఈ ఘటన శుక్రవారం బీబీనగర్ నడికుడి రైలు మార్గంలో యాదాద్రి భువనగిరి జిల్లా బొమ్మాయిపల్లి పగిలిపల్లి రైల్వేస్టేషన్‌ల మధ్య కేబీఆర్ ఇంజనీర్ కాలేజీ సమీపంలో ఉదయం 11 గంటలకు జరిగింది. ముందుగా ఎస్ 4 భోగిలో మంటలు చెలరేగి ఎస్2,3,4,5,6,7 భోగిలకు మంటలు వ్యాపించాయి.

## నైరుతి రుతు పవనాల
# మందగమనం



- దిక్కుతోచని రైతులు
- వానాకాలం పంట సాగేనా
- అదును దాటుతుండటంతో అధైర్యపడుతున్న సాగర్ ఆయకట్టు రైతులు

వివరాలు 2 లో..

**నేరేడుచర్లటౌన్ జూలై 7 ప్రభాతవార్త**

నైరుతి రుతు పవనాల గమనం మందగించి ఈ సంవత్సరం వానాకాలం పంట సాగు భారంగా మారింది. ఆలస్యంగా రుతుపవనాల ప్రవేశం, ఆశించిన రీతిలో వర్షాలు లేక రైతులు దిక్కుతోచని స్థితి ఎదుర్కొంటున్నారు. గత కొన్ని రోజులుగా ముసురుతున్న మబ్బులకేసి ఆశగా ఎదురు చూస్తున్న అన్నదాతకు నిరాశే మిగిలింది. ప్రకృతి సహకరించక, వర్షాలు లేక సాగర్ ప్రాజెక్ట్‌లో సమృద్ధిగా నీరు లేక నారుమళ్లు పెట్టడానికి సైతం నీరు లభించక అదనుదాటుతుందని రైతులు ఆవేదన పడుతున్నారు. సాగర్ ఎడమకాలువ ఆయకట్టు 1.21 లక్షల హెక్టార్ల సాగు

## 104 కిజీల గంజాయి
# పట్టివేత



**చిట్యాల, ప్రభాతవార్త :** జాతీయ రహదారి మీదుగా హైద్రాబాద్‌కు అక్రమంగా రవాణా చేస్తున్న 104 కెజీల గంజాయిని పట్టివేసినట్లు నల్లగొండ డిఎస్పీ నర్సింహారెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం చిట్యాల పోలీస్ స్టేషన్‌లో ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ హైద్రాబాద్‌లోని షేక్‌పేటకు చెందిన బిటెక్ సెకండియర్ చదువుతున్న గుంటి సాయి వరుణ్ అతని స్నేహితుడు తనూజ్ స్థానికంగా గంజాయి కొనుగోలు చేసి తాగుతూ మత్తుకు అలవాటు పడ్డారు. అనంతరం వీరు స్థానికంగా కాకుండా గంజాయి సరఫరా చేసే వారి వద్ద నుండి నేరుగా గంజాయి కొనేందుకు

2లో...

# ఫలక్ నుమా ఎక్స్‌ప్రెస్‌లో చెలరేగిన మంటలు





మొదటి పేజీ తరువాయి

ఈ విషయం తెలిసిన రైల్వే అధికారులు స్థానిక పోలీసులు ఫైర్ ఇంజన్‌లను అప్రమత్తం చేయడంతో 8 ఫైర్ ఇంజన్‌లు సంఘటన స్థలానికి చేరుకుని మంటలను అదుపులోకి తెచ్చి మిగతా భోగిలకు నష్టం జరగకుండా రెండున్నర గంటల్లోనే మంటలను అదుపులోకి తీగలిగారు. అప్పటికే మూడు భోగిలు పూర్తిగా దగ్ధం కాగా నాలుగు భోగీలు పాక్షికంగా దగ్ధమయ్యాయి. పగటి పూల ప్రమాదం జరగడంతో పెను ప్రమాదం తప్పినట్లు అయ్యింది. ప్రయాణికులు మరో గంటలోపే సికింద్రాబాద్ గమయ్య స్థలానికి చేరుకోనుండగా ఈ ఘటన చోటుచేసుకుంది. బోగీలు దగ్ధమైన పరిస్థితి చూస్తే పెద్ద పెను ప్రమాదం నుండి ప్రయాణికులంతా సరక్షితంగా బయటపడిన విషయం పరిస్థితి చూస్తే పెద్ద పెను ప్రమాదం నుండి ప్రయాణికులంతా సురెఓఇతంగా బయటపడిన విషయం అవగతం అవుతుంది. ప్రమాద సమచారం అందుకున్న రైల్వే, శాఖల అధికారులు ఎన్‌డీఆర్‌ఎఫ్ సిబ్బంది రైల్వే సిబ్బంది యాదాద్రి జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి, రాచకొండ కమీషనర్ ఇతర శాఖల అధికారులు సంఘటన స్థలానికి చేరుకుని సహాయ చర్యలు చేపట్టారు. రైలు ప్రయాణికులందరిని కేవీఆర్ ఇంజనీరింగ్ కళాశాలకు తరలించి భోజన వసతులు కల్పించారు. కొంతమంది రైలు కట్ట మార్గాన హైద్రాబాద్ మెయిన్ రోడ్డుకు చేరుకొని బస్సులలో సికింద్రాబాద్‌కు వెళ్ళారు.

## ప్రమాదమా ... విద్రోహమా ..?

ఫలకనుమా ఎక్స్‌ప్రెస్‌లో రైల్లో చోటుచేసుకున్న అగ్నిప్రమాదం ప్రమాదవశాత్తు జరిగిందా లేక విత్రృహ కుట్ర కారణమా అన్న సందేహాలు వ్యక్తం అవుతున్నాయి. ఎస్‌ఫోర్ బోగీలో మంటలు చెలరేగడానికి సిగరేట్ కాల్చడం లేక సెల్‌ఫోన్ చార్జింగ్‌తో షార్ట్‌సర్క్యూట్ అయ్యిందా అనే కోణంలో పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. చార్జింగ్ పాయింట్ వద్ద సిగరేట్ కాల్చిన వ్యక్తిని తోటి ప్రయాణికులు వాదించినా వినిపించుకోలేదని చెబుతున్నారు. మరికొంత మంది ప్రయాణికులు ఎస్4 భోగిలో ఒక బ్యాగ్‌లో నుండి పొగలు వస్తున్నాయని ప్రయాణికులు చెప్పారని తెలిపారు. ఎవరైనా ఆ బ్యాగులో బాంబులు లేదా సిగరేట్లు కాల్చివేశారా అని అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. ఆ బ్యాగుకు సంబంధించిన ప్రయాణికులు ఫలక్నామా ఎక్స్‌ప్రెస్ స్టార్ట్ అయిన నుండి భోగిలో ఉన్నట్లు ప్రమాదాన్ని పసిగట్టి చైన్ లాగిన విజయవాడ ప్రయాణికులు చెప్తున్నారు. ఈ ప్రమాదంపై రైల్వే క్లూస్ టీం రంగంలోకి దిగింది. మంటల్లో దగ్ధమైన భోగిల ప్రయాణికుల స్టేట్మెంట్ రికార్డు చేశారు.

## విచారణకు ఆదేశం .. దక్షిణ మధ్య రైల్వే జీఎం

రైలు ప్రమాదంపై దక్షిణ మధ్య రైల్వే జీఎం ఏకే జైన్ విచారణకు ఆదేశించినట్లు పేర్కొన్నారు. ప్రయాణికులను సికింద్రాబాద్ స్టేషన్ తరలిస్తున్నామని ట్రాక్ పునఃరుద్ధరణ పనులు చేపడుతున్నామని తెలిపారు. ఎన్‌డీఆర్‌ఎస్ బృందం సహాయక చర్యల్లో పాల్గొన్నదని తెలిపారు.

## తీవ్రభయాందోళనకు గురైన ప్రయాణికులు

ఈ ప్రమాదం నుండి ప్రాణాలతో బయటపడిన ప్రయాణికులు తీవ్ర ఆందోళనకు గురయ్యారు. తమ సామాగ్రి అంతా ఖాళీ బూడిద అయ్యిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఉద్యోగం కోసం హైద్రాబాద్‌కు వెళ్తున్నానని తన సర్టిఫికేట్లన్ని రైల్లోనే ఉన్నాయని అవి నా కళ్ళముందే కాలిపోయాయని ఓ యువతి కన్నీరుమున్నీరు అయ్యింది. సికింద్రాబాద్ యశోద ఆసుపత్రిలో వైద్య చికిత్స కోసం వస్తున్న ప్రయాణికులు నగదు డబ్బు, బట్టలు, తులం బంగారం, వస్తువులు మంటల్లో కాలిపోయాయని ఆవేదన వ్యక్తం చేశారు. షిరిడి దర్శనానికి వెళ్తున్న కుటుంబం ఎస్4లో ప్రయాణిస్తున్నారు. అదే భోగిలోనే మంటలు వ్యాపించాయి. ఆందోళనతో పిల్లలతో పాటు రైలు దిగి ప్రాణాలు దక్కించుకున్నారు. కానీ వెంట తెచ్చుకున్న బ్యాగులన్ని మంటల్లో కాలిపోయిన ఆవేదన మిన్నంటాయి.

## రెండు రైళ్ళు రద్దు .. 4 రైళ్ళు దారి మళ్ళింపు

ఈ ప్రమాదం కారణంగా సికింద్రాబాద్ రేపల్లె, సికింద్రాబాద్ – మన్మాడ్ రైళ్ళను రద్దు చేసినట్లు సౌత్ సెంట్రల్ రైల్వే అధికారులు వెల్లడించారు. సికింద్రాబాద్ తిరువనంతపురం, శబరి ఎక్స్‌ప్రెస్ వయా కాజీపేట, విజయవాడ, సికింద్రాబాద్, హౌరా, ఫలక్‌నుమా ఎక్స్‌ప్రెస్ వయా కాజీపేట, విజయవాడ, గుంటూరు వెళ్ళే రైలు కాజీపేట మీదుగా మళ్ళించినట్లు తెలిపారు.

### ఈ ప్రమాదానికి ఇటీవల వచ్చిన లేఖకు సంబంధం లేదు

ఫలక్‌నుమా ఎక్స్‌ప్రెస్‌లో జరిగిన మంటల ఘటనపై సిపీఆర్‌వో రాకేష్ స్పందిస్తూ పూర్తిస్థాయి అనంతరమే ప్రమాదానికి గల కారణాలు వెల్లడిస్తామన్నారు. ఈ ప్రమాదానికి ఇటీవల వచ్చిన బెదిరింపు లేఖకు సంబంధం లేదన్నారు. అయితే బెదిరింపు లేఖపై విచారణ కొనసాగుతుందన్నారు. మరో వారం రోజుల్లో ఒడిస్సా తరహా ఘోర రైలు ప్రమాదం జరగబోతుందంటూ బీహెచ్‌ఈఎల్‌కు చెందిన ఓ సౌట్ సెంట్రల్ రైల్వేకు లేఖ రాసిన విషయం తెలిసిందే. అతని గోపాలపురం పోలీఉలు అరెస్టు చేసి దర్యాప్తు చేస్తున్నారు. హైద్రాబాద్ ఢిల్లీ మార్గంలోని ఈ ఘటన జరుగుతుందని సదరు వ్యక్తి ఆ లేఖలో పేర్కొన్న విషయం తెలిసిందే.







# నైరుతి రుతు పవనాల మందగమనం..

మొదటి పేజీ తరువాయి

ప్రశ్నార్థకమైంది. ఆయకట్టు ప్రాంత రైతాంగానికి సాగర్ ఎడమకాలువ మేజర్లు, వాటిపై నిర్వహించే ఎత్తిపోతల పథకాలకు సాగు జలాలందిస్తాయి. చెరువుల కింద, వ్యవసాయ బావులకింద మరికొంత వానాకాలం పంట సాగవుతుంది. జూన్ నుండి సెప్టెంబర్ వరకు నైరుతి రుతుపవనాల ప్రభావం ఉంటుంది. సుమారు 500మి.మీ. వర్షం కురవాలి. ఇప్పటి వరకు మండలంలో 62.2 మి.మీ వర్షపాతం మాత్రమే నమోదైంది. జూన్ మొదటి వారంలో ప్రవేశించాల్సిన రుతు పవనాలు జూన్‌నెల చివరిలో అడుగంటాయి. ఇప్పటివరకు 10శాతం వర్షపాతం కూడా నమోదు కాలేదు. ఇటీవల నాలుగైదు సంవత్సరాలలో ఇంత తక్కువ వర్షపాతం నమోదుకాలేదు. జూన్ నుండి నేటి వరకు కొద్దిపాటి చిరు జల్లులకే వర్షం పరిమితమైంది. కనీసం ఇంకా భూమి కూడా చల్లబడలేదు. దుక్కులు దున్నే స్థాయి లో కూడా భూమి లేదు. దీనికితోడు ఈ సంవత్సరం ఎండలు తీవ్రంగా ఉండటంతో పడిన చిరుజల్లులకు ఇంకా భూమి వేడిగానే ఉంది. భూగర్భ జలాలు సైతం అడుగంటి పోతున్నాయి. సాగర్ ప్రాజెక్ట్‌లో సమృద్ధిగా నీరు లేక స్థానికంగా వర్షాలు కురవకపోవడంతో అన్నదాత ఆకాశంవైపు ఆశగా చూస్తూ అగమ్యగోచరంగా ఉందని ఆందోళన చెందుతున్నారు. బావులు, బోర్లు ఉన్న రైతులు ఆ నీటితో నారుమళ్ల పెంచడానికి విద్యుత్ మోటార్ల సహాయంతో కష్టపడుతున్నారు. వర్షాలు లేక సాగర్ నీరు రాక ఆయకట్టు రైతులు వ్యవసాయ పనులు చేయలేక ఖాళీగాఉన్నారు. బావులు, బోర్ల వసతి ఉన్న కొద్దిమంది రైతులు నారుమళ్ల పెంచడంలో నిమగ్నమైనారు.

# 104 కెజీల గంజాయి పట్టివేత

మొదటి పేజీ తరువాయి

మరో స్నేహితుడు టిల్లు ద్వారా చత్తీస్‌ఘడ్‌కు చెందిన మోహన్‌ను సంప్రదించారు. అనంతరం సాయి వరుణ్, తనుజ్ హైద్రాబాద్‌లోని ఓ ప్రైవేట్ ట్రావెల్స్ నుండి కారును అద్దెకు తీసుకుని చత్తీస్‌ఘడ్ రాష్ట్రంలోని కుంట గ్రామంలో మోహన్ వద్ద రెండున్నర కెజిల గంజాయి ప్యాకెట్‌లను కొనుగోలు చేశారు. ఇదే క్రమంలో గంజాయి అమ్మకం చేసే మోహన్‌తో పాటు మల్లిఖార్జున్‌లు కలిసి మరో 100 కెజిల గంజాయిని తీసుకుని వీరి వెంట కారులో హైద్రాబాద్‌కు బయలుదేరారు. ఈ క్రమంలో గురువారం వీరు ప్రయాణిస్తున్న కారు చిట్యాల మండలం వెలిమినేడు శివారు వద్దకు రాగానే అదుపు తప్పి రహదారి పక్కన ఫల్టీలు కొట్టింది. ఈ ప్రమాదంలో సాయివరుణ్ తీవ్ర గాయాలతో కారులోనే ఇరుక్కుపోగా కారులోని మరో ముగ్గురు పరారయ్యారు. గాయపడిన సాయివరుణ్‌ను నార్కెట్‌పల్లి కామినేని ఆసుపత్రిలో చికిత్సకు తరలించి అనంతరం అరెస్టు చేసినట్లు తెలిపారు. పట్టుబడిన గంజాయి విలువ మార్కెట్‌లో సుమారుగా రూ. 20 లక్షల వరకు ఉంటుందని పేర్కొన్నారు. ఈ సమావేశంలో నార్కెట్‌పల్లి సిఐ మహేష్, చిట్యాల ఎస్ఐ ఇరుగు రవి తెలిపారు.



# పనిసర్దుబాటుకు ఉపాధ్యాయులు ససేమిరా..?

మొదటి పేజీ తరువాయి

ఉన్నత పాఠశాలల్లో పెద్దఎత్తున ఖాళీలు ఏర్పడ్డాయి. గత విద్యా సంవత్సరం మధ్యలో పని సర్దుబాటు ప్రక్రియ ప్రారంభించి..ఈ విద్యా సంవత్సరం ఆరంభంలోనే పూర్తిచేయాలని ఆదేశించారు. అయినప్పటికీ జిల్లా విద్యాశాఖ నిర్లక్ష్యం వహిస్తోంది.

కొన్ని పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా ఉపాధ్యాయులు లేరు. కొన్ని బడుల్లో విద్యార్థుల సంఖ్య కంటే ఉపాధ్యాయులు ఎక్కువగా ఉన్నారు. వీరిని సర్దుబాటు చేయకపోవడంతో పిల్లలకు నాణ్యమైన బోధన అందడం అనుమానంగా మారింది.

### ప్రతిపాదనల రూపకల్పనలో ఎంఈవోలు..

విద్యా వాలంటీర్ల నియామకం నిలిచిపోయిన తర్వాత రెండేళ్లుగా సర్దుబాటు పేరిట నెట్టుకొస్తున్నారు. ఇందులో భాగంగానే ప్రస్తుత విద్యా సంవత్సరంలో ఎంఈఓలు ఉన్నత పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా ఉపాధ్యాయుల సర్దుబాటుకు అవసరమైన ప్రతిపాదనలు సిద్ధం చేస్తున్నారు. ప్రాథమికోన్నత బడుల్లో పనిచేసే స్కూల్ అసిస్టెంట్లతోపాటు ఉన్నత పాఠశాలల్లో అదనంగా

ఉన్న ఉపాధ్యాయులకు పని సర్దుబాటు చేసేందుకు అవసరమైన మార్గదర్శకాలు రూపొందించారు.

అయితే, పనిసర్దుబాటుకు సంబంధించి ఉపాధ్యాయుల నుంచి మిశ్రమ స్పందన వస్తోంది. కొందరు ఉపాధ్యాయులు పక్కనున్న బడుల్లో బోధించేందుకు ససేమిరా అంటున్నారని వార్తలు వినిపిస్తున్నాయి.

## జీపీ కార్మికులకు కనీస వేతనం రూ. 21 వేలు ఇవ్వాలి

తిరుమలగిరి సాగర్, జులై 07, ప్రభాతవార్తః గ్రామ పంచాయతీ కార్మికులందరిని పర్మినెంట్ చేయడంతో పాటు కనీస వేతనం రూ. 21 వేలు ఇవ్వాలని తెలంగాణ గిరిజన సంఘం జిల్లా కార్యదర్శి కుర్ర శంకర్‌నాయక్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం తిరుమలగిరి సాగర్ మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయం ముందు గ్రామ పంచాయతీ కార్మికులందరూ తమ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ రెండో రోజు నిరసన సమ్మె చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం జీవో నెంబర్ 51ని తీసుకొచ్చి మల్టీ పర్పస్ వర్కర్ విధానాన్ని అమలు చేస్తుందని, దీనిని వెంటనే సవరించాలని డిమాండ్ చేశారు. గ్రామాల్లో చెత్తచెదారం, జంతు కళేబరాలను, కుళ్లిపోయిన శవాలను తొలగిస్తూ మురికి కాల్వలను శుభ్రం చేస్తున్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం మండల నాయకులు ఎ. వెంకటేశ్వర్లు, తెలంగాణ గిరిజన సంఘం మండల కార్యదర్శి ముడావత్ హరినాయక్, ఎస్‌కె. అలీ, గ్రామ పంచాయతీ కార్మికులు తదితరులు ఉన్నారు.



## సమస్యలను పరిష్కరించాలి

చిట్యాల, జూలై 7 ప్రభాతవార్త

చిట్యాల మండలంలోని గ్రామాల్లో నెలకొన్న సమస్యల పరిష్కారానికి అధికారులు శక్తి వంచన లేకుండా పనిచేయాలని చిట్యాల ఎంపిపి కొలను సునీత వెంకటేష్‌గౌడ్ అన్నారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో శుక్రవారం జరిగిన సర్వసభ్య సమావేశానికి ఆమె అధ్యక్షత వహించి మాట్లాడారు. ముందుగా సుంకెనపల్లి ఎంపిటిసి మర్రి వెంకటేశం ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా సంతాప తీర్మానాన్ని ఉరుమడ్ల ఎంపిటిసి పెద్దబోయిన సత్తయ్య యాదవ్ ప్రవేశపెట్టగా అందరూ సంతాపం తెలిపారు. అనంతరం పలువురు సభ్యులు మాట్లాడుతూ మండలంలోని బొంగోనిచెరువు, నేరడ, ఎలికట్టె గ్రామాల్లోని వైకుంఠ దామాలకు విద్యుత్ కనెక్షన్ ఇవ్వాలని అధికారులను కోరారు. గ్రామాల్లో అసంపూర్తిగా ఉన్న మిషన్ భగీరథ పనులను పూర్తి చేసి ప్రజలకు తాగు నీరు అందించాలని కోరారు. చిన్నకాపర్తి గ్రామంలోని చెరువులో పేరుకుపోయిన కంపచెట్లను తొలగించాలని కోరారు. ఎలికట్టె ఉన్నత పాఠశాలను మూసివేయవద్దని గొలనుకొండ దశరథ విద్యాశాఖ అధికారులను కోరారు.




## గ్రామపంచాయితీ కార్మికుల సమ్మెకు సిఐటియు మద్దతు

వేములపల్లి, జులై 7 ప్రభాతవార్త

వేములపల్లి మండల కేంద్రంలోని ఎంపిడిఓ కార్యాలయం ఎదుట గ్రామపంచాయితీ కార్మికులు చేస్తున్న రెండవరోజు సమ్మెకు సిఐటియు జిల్లా నాయకులు రొండి శ్రీనివాస్, వైస్ ఎంపిపి పాదూరి గోవర్ధని శశిధర్ రెడ్డి సంపూర్ణ మద్దతు తెలిపారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ మండల వ్యాప్తంగా 70మంది కార్మికులు గత 40 సంవత్సరాల నుంచి గ్రామపంచాయితీలలో మురుగునీటి కాల్వలు, చెత్తతీయడం గ్రామంలోని ప్రతి ఇంటికి నీటి వసతి కల్పించడం విద్యుత్ స్తంబాలకు లైట్లు వేయడం గ్రామపంచాయితీ ట్రాక్టర్‌ను అవసరాల రీత్యా తోలడంలాంటి పనులు చేస్తున్నారన్నారు. ప్రభుత్వం పారిశుధ్య కార్మికుల పట్ల చిన్నచూపు చూస్తున్నదని వీరు చేసిన పనుల వలన దేశవ్యాప్తంగా ఉత్తమ రాష్ట్రంగా తెలంగాణకు అవార్డు వచ్చిందన్నారు. తెలంగాణ ప్రభుత్వం దశాబ్ది ఉత్సవాల పేరుతో గ్రామపంచాయితీ సిబ్బందిని శాల్వాలతో సన్మానించి చేతులు దులుపుకుంది తప్ప కార్మికుల పొట్ట నింపే పరిస్థితి కల్పించకపోవడం శోచనీయం అన్నారు. గతంలో 48రోజులపాటు సమ్మె కొనసాగిస్తే ప్రస్తుతం ఇస్తున్న రూ.8,500 వేతనంతో సరిపెట్టి కార్మికుల నోరుమూయించి ఒదన్నారు. నేటి ప్రపంచీకరణ వ్యవస్థలో రూ.8,500 నెలసరి వేతనంతో గ్రామపంచాయితీ కార్మికుల కుటుంబాలు ఏవిధంగా గడుస్తాయో, కార్మికుల పిల్లల చదువులు ఇంటి అవసరాలు ఎలా తీరుతాయో ప్రభుత్వమే చెప్పాలన్నారు. నిత్యావసర వస్తువులు కూరగాయల ధరలు ఆకాశాన్ని అంటుతున్న నేటి పరిస్థితిని అర్థం చేసుకుని ప్రభుత్వం కనీస వేతన చట్టం ప్రకారం కనీస వేతనం రూ.26వేల వేతనం అందించాలన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం కార్మికుల సమస్యల పరిష్కారంపై దృష్టిపెట్టి న్యాయమైన కోరికలను తీర్చాలని డిమాండ్ చేశారు. కొందరు గ్రామపంచాయితీ సర్పంచులు, కార్యదర్శులు సమ్మెని విచ్చిన్నం చేయాలనే దురుద్దేశంతో సిబ్బందిని బెదిరించి పనిచేయిస్తున్నారని పరిస్థితి ఇలాగే కొనసాగితే గ్రామ పంచాయితీ ఆఫీసుల ముందు టెంట్ వేసి అక్కడే సమ్మె కొనసాగిస్తామని హెచ్చరించారు. ఈకార్యక్రమంలో గ్రామపంచాయితీ కార్మికుల యూనియన్ జిల్లా కమిటీ సభ్యులు నరసయ్య, సైదులు, పుట్టల శాంతి, షేక్ పాషా, లక్ష్మమ్మ, లక్ష్మయ్య, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.



## నేరాలు-దారుణాలు



### విద్యుత్ ఘాతంతో బాలుడు మృతి

గరిడేపల్లి, జూలై 7 ప్రభాతవార్త

కరెంటుకోసం వైరును సరి చేస్తుండగా ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్ తగిలి బాలుడు మృతి చెందిన సంఘటన శుక్రవారం గరిడేపల్లి మండలం సర్వారం గ్రామంలో చోటు చేసుకుంది. పోలీసుల కథనం ప్రకారం మహబూబాబాద్ జిల్లా తొర్రూర్ గ్రామానికి చెందిన కందుకూరి ముత్తయ్య తన కుటుంబంతో కలిసి మండలంలోని సర్వారం గ్రామానికి వచ్చారు. బుడిగజంగాలయిన ముత్తయ్య కుటుంబం గ్రామశివారులో గుడిసె వేసుకుని నివాసం ఉంటు గ్రామంలో కథలు చెప్పుకుంటు జీవనం సాగిస్తున్నారు. గ్రామశివారులోని ఒక వ్యవసాయభూమిలో గుడెసె వేసుకుని ఉంటున్న ముత్తయ్య కుటుంబం గుడెసెలో కరెంటుకోసం ఏర్పాటు చేసిన వైరును ముత్తయ్య కుమారుడు కందుకూరి వీరయ్య(17) పక్కనే ఉన్న రావిచెట్టు ఎక్కి సరిచేస్తుండగా ప్రమాదవశాత్తు కరెంటు షాక్ తగిలి కిందపడటంతో తీవ్ర గాయాలయ్యాయి. గాయపడిన వీరయ్యను హుజుర్‌నగర్ ఆసుపత్రికి తరలించగా వైద్యులు అప్పటికే చనిపోయినట్లు తెలిపారు. ఈసంఘటనపై వీరయ్య తల్లి కందుకూరి గో పమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు గరిడేపల్లి ఎస్‌ఐ వెంకటరెడ్డి తెలిపారు.



### చికిత్స పొందుతూ యువకుడు మృతి

కేతేపల్లి, జూలై 7, ప్రభాతవార్త:

కేతేపల్లి మండలం కొత్తపేట గ్రామానికి చెందిన కందికంటి రాజశేఖర్ మూడు రోజుల క్రితం ఐలాపురం స్టేజి వద్ద రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడ్డారు. వెంటనే అతడిని ఉస్మానియా ఆసుపత్రికి తీసుకెళ్ళారు. పరిస్థితి విషమంగా ఉండటంతో శుక్రవారం ఉదయం చనిపోయినట్లు డాక్టర్లు తెలిపారు. మృతుడికి భార్య కొడుకు, కూతరు ఉన్నట్లు బంధువులు తెలిపారు.



## జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ ఆధ్వర్యంలో ర్యాగింగ్ అరికట్టడంపై అవగాహన సదస్సు

ప్రభాతవార్త ప్రతినిధి, నల్లగొండ:




జాతీయ, రాష్ట్ర న్యాయ సేవ అధికార సంస్థ ఆదేశాల మేరకు శుక్రవారం వినూత్న జూనియర్ కాలేజీ, నల్లగొండలో జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ ఆధ్వర్యంలో ర్యాగింగ్ అరికట్టడంపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి సీనియర్ సివిల్ జడ్జి బి. దీప్తి ర్యాగింగ్‌పై మాట్లాడుతూ ఇతరుల పట్ల హింస విడనాడి స్నేహభావముతో ఉండాలని, ర్యాగింగ్‌కు పాల్పడి తమ బంగారు భవిష్యత్తును కోల్పోవడం సరికాదని సూచించారు. ప్రభుత్వ న్యాయ చట్టాలపై అవగాహన కలిగించడం జరిగింది. ఈ సదస్సులో సిఐ ఆదిరెడ్డి, బార్ అసోసియేషన్ అధ్యక్షులు నేతి రఘుపతి, కళాశాల ప్రిన్సిపాల్ శ్రీకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

## యంఈఓ కార్యాలయంలో సమ్మె నోటీస్ అందజేత

కేతేపల్లి, జూలై 7, ప్రభాతవార్త:



కేతేపల్లి మండలంలోని 18 గ్రామ పంచాయితీలోని ప్రభుత్వ పాఠశాలలో చదువుకునే పిల్లలకు మధ్యాహ్న భోజన పథకం ఏజెన్సీ కార్మికుల కొంత కాలంగా భోజనం వండి పెట్టడం జరుగుతుంది. ప్రభుత్వం వారు ఏజెన్సీ కార్మికులకు ఇచ్చే మెను చార్జీలు నేటి మార్కెట్‌లో సరుకులు లభించడం లేదు పిల్లలకు మధ్యాహ్న భోజన వండి పెట్టడం భారంగా తయారైంది. కొంత కొన్ని గ్రామాల్లో వంట చేయుటకు ఎవరూ ముందుకు రావడం లేదు వంట చేసే వారికి సరియైన గిట్టుబాటు లేదు ఐనా కొంత మంది మధ్యాహ్న భోజన పథకాన్ని అమలు చేస్తున్నారు. వారికి ప్రభుత్వ ప్రకటించిన రూ. 2వేలు వేతనం ఇంత వరకు అందలేదు. అందుకే కార్మికులు టోకెన్ సమ్మె చేయడం కోసం పూనుకున్నారు. శుక్రవారం నాడు యంఈఓ కార్యాలయంలో సమ్మె నోటీస్ ఇచ్చారు.

## నేడు జరిగే మోడీ సభను జయప్రదం చేయండి

తిరుమలగిరి 07 ప్రభాతవార్త

నేడు వరంగల్‌లో జరిగే మోడీ బహిరంగ సభను జయప్రదం చేయాలని భాజపా జిల్లా అధ్యక్షులు బొబ్బ భాగ్యరెడ్డి కోరారు. శుక్రవారం మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ 5500 కోట్ల రూపాయల వ్యయంతో పలు అభివృద్ధి పనులకు అందులో ముఖ్యంగా రైల్వే ప్రాజెక్ట పనులకు ప్రధాని మోడీ తెలంగాణ అభివృద్ధికి కట్టుబడి ఉన్నారని తెలిపారు. బహిరంగ సభకు సూర్యాపేట జిల్లా నుండి 20 వేల మందిని తరలిస్తున్నామని ఆయన చెప్పారు. రాష్ట్రంలో రానున్న రోజుల్లో జరిగే ఎన్నికల్లో అధికారమే లక్ష్యంగా బిజెపి పనిచేస్తుందని చెప్పారు. రాష్ట్రంలో కుటుంబ పాలనకు చరమగీతం పాడుతామన్నారు. దేశ వ్యాప్తంగా జరిగిన సంక్షేమ పథకాలన్ని కూడా ప్రధాని మంత్రి వివరిస్తారని చెప్పారు. నియోజకవర్గం నుండి 5 వేల వరకు తరలిరావాలని కోరారు. ఈ సమావేశంలో నాయకులు యశ్వంత్, రవికుమార్, దీనదయాళ్, యాదగిరి, బంగారు స్వామి, మూల వెంకటరెడ్డి, కొండ సోమయ్య, సోమిరెడ్డి, సోమయ్య తదితరులు పాల్గొన్నారు.



# ఎస్సీ వర్గీకరణపై తాడో పేడో తేల్చుకుంటాం

**పీడిత వర్గాల అస్తిత్వానికి, ఆత్మగౌరవానికి నిదర్శనంగా ఎమ్మార్పీఎస్ ఆవిర్భావం**

**ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ**

*కోదాడ రూరల్, జూలై 7 ప్రభాతవార్త*



ఎస్సీ వర్గీకరణకై నిదర్శనంగా తెలుగు నేలపై ఆవిర్భవించిన ఎమ్మార్పీఎస్ నేడు దేశవ్యాప్తంగా పీడిత వర్గాల అస్తిత్వానికి, ఆత్మగౌరవానికి జాతీయ స్థాయిలో బలమైన సంఘంగా ఏర్పడిందని ఎమా మ్మర్పీఎస్, ఎంఎస్పి వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ అన్నారు. శుక్రవారం ఎమ్మార్పీఎస్ 29వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా మహాజన సోషలిస్టు పార్టీ నియోజకవర్గ ఇంచార్జి ఏపూరి రాజు మాదిగ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో ఆయన జెండా ఆవిష్కరించి మాట్లాడారు. కేంద్రంపై తాడో పేడో తేల్చుకునేందుకు జరిగే ఉద్యమానికి మాదిగలు సిద్ధంగా ఉండాలన్నారు. కేంద్రంలో ఉన్న మోదీ ప్రభుత్వం వర్గీకరణకు అనుకూలం అంటూనే పార్లమెంట్‌లో తమకు అనుకూలమైన చట్టాలను చేసుకుంటూ వర్గీకరణ చట్టం చేయకుండా జాప్యం చేస్తుందన్నారు. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ లోని ముఖ్యమంత్రులు అఖిలపక్షాన్ని ఢిల్లీకి తీసుకెళ్లకుండా మౌనం పాటించడం బాధాకరమన్నారు. పీడిత వర్గాల అభ్యున్నతికి ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో గత 29 ఏళ్లుగా ఎన్నో పోరాటాలు చేసి హక్కులను సాధించుకున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఈఎఫ్ జాతీయ నాయకులు డాక్టర్ కత్తి వెంకటేశ్వర్లు, ఎంఎస్పి రాష్ట్ర నాయకులు కొండపల్లి ఆంజనేయులు, యలమర్తి రాము, గంధం బంగారుబాబు, కుదుముల లక్ష్మీనారాయణ, వంగాల పిచ్చయ్య, ఎస్కె బాజాన్, తమలపాకుల సైదులు, ఎమా మ్మర్పీఎస్ పట్టణ నాయుకలు ఏపూరి సత్యంరాజు, లక్ష్మీనారాయణ, కలకొండ రాంకుమార్, వల్లపట్ల వంశీ, పిడమర్తి మధు తదితరులు పాల్గొన్నారు.

## ఎబిసిడి వర్గీకరణతోనే మాదిగలకు న్యాయం

*కోదాడ రూరల్, జూలై 7 ప్రభాతవార్త*



ఎబిసిడి వర్గీకరణతోనే మాదిగలకు న్యాయం జరుగుతుందని టిఎస్ ఎమ్మార్పీఎస్ జాతీయ ప్రధాన కార్యదర్శి చింతాబాబు మాదిగ పేర్కొన్నారు. శుక్రవారం ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా నియోజకవర్గ అధ్యక్షుడు బచ్చలకూరి నాగరాజు ఆధ్వర్యంలో పట్టణంలోని హుజూర్‌నగర్ రోడ్డులో ఆయన సంఘ జెండాను ఆవిష్కరించి మాట్లాడారు. కేంద్రంలో ఉన్న నరేంద్ర మోదీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 100 రోజుల్లో ఎస్సీ వర్గీకరణ అమలు చేస్తామని చెప్పి నేటికి 9 సంవత్సరాలు గడుస్తున్నా అమలు చేయకుండా మాదిగలను మోసం చేసిందన్నారు. పార్ల మెంట్‌లో ఎస్సీ వర్గీకరణ చట్టం అమలు చేయకపోతే రానున్న రోజుల్లో బిజెపిని ఓడించడానికి మాదిగలు సిద్ధంగా ఉన్నారన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ, ఎస్టీ, ఓబిసి, మైనార్టీ నాయుకలు పంది తిరపయ్య, ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు కలకొండ ఆదినారాయణ, ఎస్సీ నాయకులు రెమిడాల ఆనంద రావు, వెంకటయ్య, పోలంపల్లి శ్రీను, ప్రసాద్, పిడమర్తి బాబూరావు, పంది యేసు, ఉప్పలయ్య, చింత వినయ్ తదితరులు పాల్గొన్నారు.

## అధికారులు, ప్రజా ప్రతినిధులు సమన్వయంతో పనిచేయాలి

**ఎంపిపి దూదిపాల రేఖాశ్రీధర్‌రెడ్డి**

*కొండమల్లేపల్లి, జులై 7 ప్రభాతవార్త*




అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేయాలని ఎంపిపి దూదిపాల శ్రీధర్‌రెడ్డి అన్నారు. శుక్రవారం మండల పరిషత్ కార్యాలయంలో ఎంపిడిఓ బాలరాజిరెడ్డి ఆధ్వర్యంలో ఎంపిపి దూదిపాల రేఖ అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. వివిధ శాఖల అధికారులు తమ ప్రగతి నివేదికను సభ్యులముందు చదివి వినిపించారు. ఎంపిటిసిలు, సర్పంచులు సమస్యలపై ప్రశ్నించారు. అధికారులు, ప్రజాప్రతినిధులు గ్రామాల్లో నెలకొన్న సమస్యల పరిష్కారానికి సమన్వయంతో పనిచేయాలని పెండింగ్ పనులు త్వరితగతిన పూర్తిచేయాలని సూచించారు. వ్యవసాయాధికారులు రైతు వేదికలలో రైతుల సమావేశాలు నిర్వహించి రైతులు పండించే పంటలపై అవగాహన కల్పించాలని, నకిలీ విత్తనాలు అమ్మకుండా తరచూ ఫర్టిలైజర్ షాపుల్లో తనిఖీలు నిర్వహించాలన్నారు. ఈకార్యక్రమంలో వైస్ ఎంపిపి కాసర్ల వెంకటేశ్వర్లు, పిఏసిఎస్ ఛైర్మన్ దూదిపాల వేణూధర్‌రెడ్డి, మండల కో-ఆప్షన్ సభ్యుడు ఎంఎ సిరాజ్‌ఖాన్, ఎంపిటిసిలు, సర్పంచులు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## కుల వృత్తులను ఆదుకునేందుకు ప్రభుత్వం కృషి

*కోదాడ రూరల్, జూలై 7 ప్రభాతవార్త*



కులవృత్తులను ఆదుకునేందుకు ప్రభుత వ్వం కృషి చేస్తుందని ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్ అన్నారు. శుక్రవారం పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం వద్ద రెండవ విడత గొర్రెల పంపిణీ కార్యక్రమాన్ని ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్ ప్రారంభించారు. ఈ స oదర్భంగా ఆయన మాట్లా డుతూ గ్రామీణ ఆర్థిక వ్యవస్థ బలోపేతానికి ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. పశు సంపద అభివృద్ధితో పాటు గొర్రెల పెంపకందారుల జీవితాలలో ప్రభుత్వం వెలుగులు నింపుతుందన్నారు. స్వయం ఉపాధి కల్పన ప్రభుత్వ లక్ష్య మన్నారు. సీఎం కెసిఆర్ నాయకత్వంలో మార్గదర్శకంలో గొల్ల కురుమల అభివృద్ధికి గొ ర్రెల పంపిణీ పథకమని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో కిషోర్‌కుమార్, ఎంపిపిలు కవితరెడ్డి, చుండూరు వెంకటేశ్వర్లు, యాతాకుల జ్యోతి మధుబాబు, సొసైటీ చైర్మన్ ఆవుల రామారావు, వెటర్నరీ జిల్లా ఆఫీసర్ శ్రీనివాసరావు, డాక్టర్లు నాగే oద్రబాబు, అఖిల, రవికుమార్, సురేంద్ర, ఆయా గ్రామాల సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, బిఆర్ఎస్ పార్టీ నాయకులు, యాదవ సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఇంటర్ అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్షల్లో 60 శాతం ఉత్తీర్ణత

**వృత్తి విద్యా కోర్సుల్లో 59 శాతం ఉత్తీర్ణత**

*ప్రభాతవార్త, సూర్యాపేట*

మే మాసంలో జరిగిన ఇ ంటర్మీడియెట్ అడ్వాన్స్‌ డ్ సప్లిమెంటరీ పరీక్షల ఫలితాలు ఇంటర్ బోర్డు అధికారులు శుక్రవారం విడుదల చేశారు. సూరా ్యపేట జిల్లాలో ఇంటర్ ద్వితీయ సంవత్స రం జనరల్ కోర్సు ల్లో 60 శాతం మంది విద్యార్థులు ఉత్తీర్ణులైనట్లు డిఐఈవో జానపాటి కృష్ణయ్య తెలిపారు. జనరల్ కోర్సు ల్లో 2558 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా 1554 మంది ఉత్తీర్ణులై 60 శాతం ఫలితాలు సాధించారు. ద్వితీయ సంవత్స రం వృత్తి విద్యా కోర్సు ల్లో 493 మంది పరీక్షలు రాయగా 293 మంది ఉత్తీర్ణులై 59 శాతం ఫలితాలు సాధించారు. జనరల్ కోర్సు ల్లో బాలురు 59 శాతం, బాలికలు 63 శాతం, వృత్తి విద్యా కోర్సు ల్లో బాలురు 59 శాతం, బాలికలు 64 శాతం ఉత్తీర్ణులయ్యారు. ఇంటర్ ప్రధమ సంవత్స రం జనరల్ కోర్సు ల్లో 4616 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా 2769 మంది ఉత్తీర్ణులై 59 శాతం ఫలితాలు సాధించారు. బాలురు 52 శాతం, బాలికలు 66 శాతం ఫలితాలు పొందారు. ప్రధమ సంవత్స రం వృత్తి విద్యా కోర్సు ల్లో 748 మంది పరీక్షలు రాగా 429 మంది ఉత్తీర్ణులై 57 శాతం ఫలితాలు సాధించారు. బాలురు 53 శాతం, బాలికలు 69 శాతం ఫలితాలు సాధించారు.

కోదాడ వార్త



## సప్లి విద్యార్థులు దోస్త్‌ను సద్వినియోగం చేసుకోవాలి

*కోదాడ టౌన్ , జూలై 7 ప్రభాతవార్త*



ఇంటర్మీడియెట్ సప్లిమెంటరీ ఫలితాల్లో ఉత్తీర్ణతను సాధించిన విద్యార్థులు డిగ్రీ చదువుటకు దోస్త్ విధానాన్ని సద్వినియోగం చేసుకోవాలని త్రివేణి డిగ్రీ కళాశాల చైర్మన్ బాణాల వసంత వెంకటరెడ్డి తెలిపారు. శుక్రవారం స్థానిక డిగ్రీ కళాశాలలో ఏర్పాటు చేసిన డిగ్రీ అడ్మిషన్ల ప్రక్రియ సమీక్షా సమావేశంలో ఆమె పాల్గొని మాట్లాడారు. తమ విద్యా సంస్థలు డిగ్రీ చదువుల ద్వారా ఎందరో విద్యార్థులను ఉన్నత లక్ష్యాలను సాధించే విధంగా భోదించడం జరుగుతుందని, కళాశాలకు చెందిన పలువురు విద్యార్థులు అనేక విజయాలు సాధించారని ఈ సందర్భంగా ఆమె గుర్తు చేశారు. డిగ్రీలో చేరేందుకు మూడవ దశ ప్రక్రియ మొదలైందని, తమ కళాశాల ద్వారా, మీ సేవా కేంద్రాల్లో దోస్త్ ద్వారా ప్రవేశాలకై ధరఖాస్తు చేసుకోవచ్చని ఆమె సూచించారు. బిఎస్సీ, బిబిఎ, బికాం, బిఎ ఇంగ్లీష్ మీడియం నందు గ్రూపులు అందిస్తున్నామని తెలిపారు.

## వాసవి క్లబ్ ఆధ్వర్యంలో యాచకులకు అన్నదానం

*కోదాడ టౌన్, జూలై 7 ప్రభాతవార్త*



వాసవి వనితా క్లబ్ కోమరబండ వారి ఆధ్వర్యంలో దివ్వెల పాపారావు 6వ వర్ధంతి సందర్భంగా వారి కుమారులు దివ్వెల శ్రీనివాసరావు, వీరు, వెంకన్న, కుమార్తె, అల్లుడు బండారు సుకన్య, వెంకన్న, మనవళ్లు, మనవ రాళ్లు ఆర్థిక సహాయంతో శుక్రవారం బస్టాండ్ సెంటర్‌లో యాచకులు, పాదచారులకు అన్నదాన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమంలో కొమర బండ వాసవి వనితా క్లబ్ అధ్యక్షురాలు బుస్సా శ్వేత, అనిల్ కుమార్, కార్యదర్శి పయిడిమర్రి శారద, కోశాధికారి పయిడిమర్రి శ్రీదేవి, మాజీ మండల ఉపాధ్యక్షులు ఒరుగంటి పాండు, నాగరోహిత్, పయిడిమర్రి సతీష్, వంగవేటి లోకేశ్వరరావు, పయిడిమర్రి రామారావు పాల్గొన్నారు.

## పశుగ్రాస వారోత్సవాలు

*కోదాడ రూరల్, జూలై 7 ప్రభాతవార్త*



మండల పరిధిలోని గుడిబండ గ్రామంలో శుక్రవారం పశు వైద్య, పశుసంవర్ధ క శాఖ ఆధ్వర్యంలో పశుగ్రాస వారోత్స వాలు నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా పశు వైద్య, పశుసంవర్ధకశాఖ అధికారి డాక్టర్ శ్రీనివాసరావు మాట్లాడుతూ రైతులు అధిక దిగుబడినిచ్చే పశుగ్రాసాలు సాగు చేసుకోవాలని ప్రతి రైతు తన భూమిలో కొంత భాగం పశుగ్రాసానికి కేటాయించాలని కోరారు. పాడి పరిశ్రమ లాభదాయకంగా ఉండాలంటే పశుగ్రాసాలు సమృద్ధిగా ఉ ండాలని అధిక పాలోత్పత్తికి విరివిగా పశుగ్రాసాలు సాగు చేయాలని సూచించారు. బహు వార్షిక పశుగ్రాసాల సాగుకు సూపర్ నేపియర్ సాగు చేసుకోవాలని సూచించారు. డాక్టర్ నాగేంద్రబాబు మాట్లాడుతూ అధిక పాల ఉత ్పత్తికి పచ్చి మేత అత్యంత అవసరమని రైతులకు సూచించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ సురేంద్ర, పశు వైద్య సిబ్బంది సాయికృష్ణ, పాడి రైతులు శ్రీను, రాంబాబు, సిద్దయ్య, పుల్లయ్య, లింగయ్య తదితరులు పాల్గొన్నారు.

# మతోన్మాద బిజెపిని గద్దె దించడం ఖాయం

**మునగాల, జూలై 7 ప్రభాతవార్త**

రానున్న ఎన్నికల్లో మతోన్మాద బిజెపికి ఓటమి తప్పదని సిపిఎం జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున రెడ్డి అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో జరిగిన సిపిఎం పార్టీ మునగాల, నడిగూడెం, మోతె మండలాల పార్టీ సభ్యుల రాజకీయ శిక్షణ తరగతులకు ఆయన ముఖ్య అతిధిగా హాజరై మాట్లాడారు. అనేక వాగ్దానాలు ఇచ్చి అధికారంలోకిక వచ్చిన బిజెపి ప్రభుత్వం దేశంలో ఐక్యంగా ఉన్న ప్రజల మధ్య అనైక్యత సృష్టిస్తూ మత విద్వేషాలు రెచ్చగొట్టి మళ్లీ అధికారంలోకి వచ్చేందుకు ప్రయత్నిస్తుందని, ఆ ప్రయత్నాలను ప్రజలంతా తిప్పి కొట్టాలని కోరారు. నిరుద్యోగ యువతకు సంవత్సరానికి రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామని చెప్పిన మోదీ ప్రభుత్వం ఈ పదేళ్ల కాలంలో కూడా రెండు కోట్ల ఉద్యోగాలు ఇచ్చిన పాపాన పోలేదన్నారు.



ప్రభుత్వ రంగ సంస్థలను రక్షించాల్సిన బిజెపి ప్రభుత్వం లాభాల్లో ఉన్న ప్రభుత్వ రంగ సంస్థలను అంబానీ, అదాని లాంటి కార్పోరేట్ శక్తులకు ప్రజల సంపద కట్టబెడుతుందని విమర్శించారు. 10 సంవత్సరాల కాలంలో పేదలపై అనేక భారాలు మోపుతుందన్నారు. తమ ప్రభుత్వం అధికారంలోకి వస్తే రుణమాఫీ చేస్తామని చెప్పి అధికారంలోకి వచ్చిన బిఆర్ఎస్ నేటికీ ఇచ్చిన హామీని అమలు చేయలేదన్నారు. గృహలక్ష్మి పథకం కింద ప్రతి నియోజక వర్గానికి 3 వేల ఇళ్లు కేటాయిస్తామని ప్రకటించడం అవి ఏ మూలకు సరిపోతాయని విమర్శించారు. సూర్యాపేట జిల్లాకు లక్ష ఇళ్లను మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. బిసి రుణాలను అర్హులందరికీ అందజేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు బుర్రి శ్రీరాములు, మేదరమెట్ల వెంకటేశ్వరరావు, మట్టిపల్లి సైదులు, దేవరం వెంకటరెడ్డి, ఆయా మండలాల పార్టీ కార్యదర్శులు చందా చంద్రయ్య, బెల్లంకొండ సత్య నారాయణ, గోపాల్‌రెడ్డి, నాయకులు బచ్చల కూరి స్వరాజ్యం, సైదా, విజయలక్ష్మి, స్టాలిన్ రెడ్డి, శ్రీనివాస్, వీరాంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామపంచాయితీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

**మునగాల, జూలై 7 ప్రభాతవార్త**



గ్రామపంచాయితీ కార్మికుల, ఉద్యోగుల వేతనాలు పెంచి వారిని పర్మినెంట్ చేయాలని రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు శుక్రవారం మండల కేంద్రంలో సమ్మె శిబిరంలో ఐఎఫ్‌టియు నాయకులు డి. రవి, సిఐటియు నాయకులు బచ్చలకూర స్వరాజ్యంలు పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామపంచాయితీ సిబ్బంది అందరినీ పర్మినెంట్ చేయాలని, గుర్తింపు కార్డులు ఇవ్వాలని, పని భద్రత కల్పించాలని, జీవో నెంబర్ 60 ప్రకారం వేతనాలు పెంపు చేయాలని, మల్టీపర్పస్ వర్కర్ విధానాన్ని రద్దు చేయాలని, కారోబార్, బిల్ కలెక్టర్‌లను సహాయ కార్యదర్శులుగా నియమించాలన్నారు. పంచాయితీ కార్మికుల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పంచాయితీ కార్మికుల సంఘం ఉపాధ్యక్షురాలు బండారు గురవమ్మ, రాజ్‌కుమార్, వాసిమేకల వెంకటేశ్వర్లు, పరశురాములు, రాజేష్, ముత్తయ్య, వెంకన్న, రాము, రమేష్, నాగేంద్ర, రేణుక, రాములమ్మ, మరియమ్మ, కుమారి, గోపయ్య, సీతారాములు తదితరులు పాల్గొన్నారు.

# రెండవ రోజుకు చేరిన గ్రామపంచాయతి సిబ్బంది సమ్మె

**నకిరేకల్, జూలై 07 ప్రభాతవార్త :**

గ్రామ పంచాయతి కార్మికులకు పిఆర్‌సి ప్రకారం కనీస వేతనం చెల్లించి సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ గ్రామపంచాయతి కార్మికులు చేపట్టిన సమ్మె శుక్రవారం 2వ రోజుకు చేరింది. ఈ సందర్భంగా స్థానిక ఎంపిడివో కార్యాలయం ముందు చేపట్టిన సమ్మెలో భాగంగా ఎంపిడివో ఆండాలుకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆ సంఘం జిల్లా సభ్యులు కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, మండల అధ్యక్షులు పల్స సైదులు మాట్లాడుతూ జివో నెంబర్ 60 ప్రకారం స్వీపర్లకు రూ.15600, బిల్ కలెక్టర్‌లు, కారోబార్‌లకు రూ.19500 వేతనాలు చెల్లించాలన్నారు. గ్రామ పంచాయతి సిబ్బంది వేతనాల కోసం ప్రత్యేక గ్రాంటును కెటాయించాలని, జనాభా ప్రాతిపాదికన పెరుగుతున్న జనాభా ప్రకారం కార్మికుల సంఖ్య పెంచాలన్నారు. ప్రతి నెల రెగ్యూలర్‌గా వేతనాలు చెల్లించాలని, పెండింగ్‌లో ఉన్న వేతనాలు వెంటనే ఇవ్వాలన్నారు. ప్రతి వర్కర్‌కు ఇన్సూరెన్స్ రూ.5లక్షలు అమలు చేయాలని, ప్రమాద భీమా రూ.10లక్షలు ఇవ్వాలని, దహన సంస్కారాలకు రూ.30వేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ



కార్యక్రమంలో ఉపాధ్యాక్షుడు కందిమల్ల రాంరెడ్డి, కోశాధికారి పబ్బతి శ్రీశైలం, సభ్యులు ఎండి జానిపాషా, వెంకన్న, శ్రీనివాసులు, రామకృష్ణ, ప్రకాశ్, విమల, యాదమ్మ తదితరులు ఉన్నారు.

# బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా పోలంపల్లి సుధాకర్‌గౌడ్

**మునగాల, జూలై 7 ప్రభాతవార్త**



మండల పరిధిలోని ఆకుపాముల గ్రామానికి చెందిన పోలంపల్లి సుధాకర్‌గౌడ్‌ను నియమిస్తూ హైద్రాబాద్‌లోని బిసి భవన్‌లో బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు ఆర్. కృష్ణయ్య నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్బంగా నూతనంగా ఎన్నికైన సుధాకర్‌గౌడ్ మాట్లాడుతూ విద్యార్థులు, నిరుద్యోగుల సమస్యల పరిష్కారానికి నిరంతరం పోరాటం చేస్తూ సంఘం బలోపేతానికి కృషి చేస్తానన్నారు. తన నియామకానికి సహకరించిన బిసి విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షుడు జిల్లేపల్లి అంజి, జాతీయ ప్రధాన కార్యదర్శి పచ్చిపాల రామకృష్ణ, బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి గాలి శ్రీనివాస్‌నాయుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# రుణమాఫీ వెంటనే అమలు చేయాలి

**నకిరేకల్, జూలై 07 ప్రభాతవార్త :**

రైతులకు లక్ష రూపాయల రుణమాఫీ వెంటనే అమలు చేయాలని రైతు సంఘం రాష్ట్ర కమిటి సభ్యురాలు కందాళ ప్రమీళ డిమాండ్ చేశారు. నకిరేకల్‌లోని సిపిఎం పార్టీ కార్యాలయంలో జరిగిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆమె మాట్లాడుతూ వానాకాలం సీజన్ ప్రారంభమైన రైతులకు ఇచ్చిన రుణమాఫీ నేటికి అమలు కాలేదన్నారు. రైతులు పండించిన ధాన్యంకు సంబంధించిన డబ్బులు కూడా నేటికి కొందరి రైతుల ఖాతాలలో జమకాలేదన్నారు. ప్రభుత్వం వెంటనే రైతులకు చెల్లించాల్సిన డబ్బులు వారి ఖాతాలలో జమచేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు బొజ్జ చిన్నవెంకులు, కల్లుగీత కార్మిక



సంఘం జిల్లా సహాయ కార్యదర్శి రాచకొండ వెంకట్‌గౌడ్, సిఐటియూ జిల్లా నాయకులు వంటెపాక వెంకటేశ్వర్లు, లుర్ధు మారయ్య, పాక కృష్ణ, కొప్పుల అంజయ్య, చిన్నబోయిన నాగమణి తదితరులు ఉన్నారు.

# దస్లీ మృతి బాధాకరం

**కొండమల్లేపల్లి, జులై 7 ప్రభాతవార్త**

మండలంలోని ఏపూర్‌తండాకు చెందిన రమావత్ దస్లీ మృతి బాధాకరమని ఎంఎల్ఎ, బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు రమావత్ రవీంద్ర కుమార్ అన్నారు. శుక్రవారం ఏపూర్‌తండాలో ఆమె మృతదేహానికి పూల మాలవేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను ఓదార్చి మనోధైర్యం కల్పించారు. ప్రగాఢ సంతాపాన్ని తెలిపారు. ఆయన వెంట రైతుబంధు అధ్యక్షుడు కేసాని లింగారెడ్డి, జడ్‌పిటిసి సలహాదారుడు పసునూరి యుగేంధర్ రెడ్డి, మారుపాకుల సురేష్, సుభాష్‌గౌడ్, రమావత్ దస్రూనాయక్, టివిఎన్ రెడ్డి, తులసీరాం నాయక్, వెంకటేశ్ పాల్గొన్నారు.

# ఎమ్మార్పీఎస్ జెండా ఆవిష్కరణ

**నడిగూడెం, జూలై 7 ప్రభాతవార్త**



ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ జన్మదినోత్సవ వేడుకలను శుక్రవారం ఎమ్మార్పీఎస్, ఎంఎస్‌పి, ఎంఎస్ఎఫ్, ఎంఈఎఫ్‌ల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ జెండాను ఆవిష్కరించారు. కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో మందకృష్ణ మాదిగ నాయకత్వంలో ఎన్నో ఉద్యమాలు చేపట్టి విజయం సాధించినట్లు నాయకులు పేర్కొన్నారు. అనంతరం ర్యాలీ చేపట్టారు. ఈ కార్యక్రమంలో నాయకులు మిట్టగణపుల మోష, అభిమన్యు, నవీన్ కుమార్, శ్రీకాంత్, శ్యామ్, నాగార్జున, వంశీ, మహేష్ పాల్గొన్నారు.

# గ్రామపంచాయితీ కార్మికుల అర్ధనగ్న ప్రదర్శన

**నడిగూడెం, జూలై 7 ప్రభాతవార్త**

సమస్యలు పరిష్కరించాలని గ్రామపంచాయితీ కార్మికులు, ఉద్యోగులు చేపట్టిన నిరవధిక సమ్మె శుక్రవారం రెండవ రోజుకు చేరింది. ఈ సందర్భంగా అర్ధనగ్న ప్రదర్శన నిర్వహించారు. ప్రభుత్వం వెంటనే స్పందించి సమస్యలను పరిష్కరించాలని కార్మికులు డిమాండ్ చేశారు. సర్వీస్‌ను క్రమబద్ధీకరించాలని వేతనాలను పెంచాలని కోరారు. సమ్మెతో గ్రామాల్లో పనులు స్తంభించిపోయాయి. వారు చేపట్టిన సమ్మెకు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బూతుకూరి వెంకటరెడ్డి, ప్రధాన కార్యదర్శి ఏపూరి సుధీర్, సిఐటియు మండల కన్వీనర్ మల్లెల వెంకన్న, ఎమ్మార్పీఎస్ నాయకులు మిట్టగణుపుల మోష సంఘీభావం తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయితీ కార్మికులు నాగరాజు, వెంకట్రాములు, వెంకన్న, ఏసు తదితరులు పాల్గొన్నారు.



# పలువురు బిఆర్ఎస్ పార్టీలో చేరికలు

**తిరుమలగిరి 07 ప్రభాతవార్త**

తిరుమలగిరి మండలంలోని వెలిశాల గ్రామం నుండి కాంగ్రెస్ పార్టీకి చెందిన పలువురు శుక్రవారం నాడు ఎమ్మెల్యే గాదరి కిషోర్‌కుమార్ సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు. ఎమ్మెల్యే వారికి కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు. బిఆర్ఎస్ పార్టీ చేస్తున్న అబివృద్ధి సంక్షేమ కార్యక్రమాలకు ఆకర్షితులై పార్టీలో చేరామని తెలిపారు. పార్టీలో చేరిన వారు పల్లె కృష్ణ, చిలుకల మధు, ఆలకుంట్ల సంపత్, ఉపేంద్రచారి, బొడ్డు మహేష్, బొడ్డు సంపత్, సంజయ్ వారితో పాటు పలువురు చేరారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు రఘునందన్‌రెడ్డి, ఆ గ్రామ సర్పంచ్ వీరయ్య, బిఆర్ఎస్ నాయకులు దూపటి రవి, వెంకన్న, యాకుబ్, స్టాలిన్, నాని శ్రీను, బిఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# బెదిరింపులతో జిపి కార్మికుల సమ్మెను విచ్ఛిన్నం చేయలేరు

**జిల్లా జెఎసి ఛైర్మన్ సిహెచ్ లక్ష్మీనారాయణ**

నల్లగొండ, జులై 7 ప్రభాతవార్త

గ్రామపంచాయితీ కార్మికుల న్యాయమైన డిమాండ్ల సాధన కోసం జులై 6 నుంచి జరుగు తున్న నిరవదిక సమ్మెపై పంచాయితీరాజ్ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ నుంచి పంచాయితీ కార్య దర్శుల వరకుకార్మికులను బెదిరించి అదిరించి వేదింపులకు గురిచేసి సమ్మెను విచ్ఛిన్నం చేయాలని చూస్తే అది మరింత ఉద్ధృతం అవు తుందని తెలంగాణ గ్రామపంచాయితీ ఉద్యోగ కార్మిక సంఘాల జెఏసి జిల్లా ఛైర్మన్ సిహెచ్ లక్ష్మీ నారాయణ శుక్రవారం ఓ ప్రకటనలో హెచ్చ రించారు. సమ్మె ప్రారంభించి ఒక రోజు గడవక ముందే ప్రభుత్వ ప్రోత్సాహంతో అధికారులు, కార్మికులను బెదిరించి పోటీ కార్మికులను తెస్తామని, మిమ్మల్ని తొలగిస్తామని భయ భ్రాంతులకు గురిచేసి సమ్మెను విచ్ఛిన్నం చేయాలని చూస్తే తగిన ప్రతిఘటన తప్పదని హెచ్చరించారు. కార్మిక సమస్యలపై ఏమాత్రం చిత్తశుద్ధి ఉన్నా జెఏసి రాష్ట్ర నాయకత్వాన్ని పిలిచి చర్చలు చేసి సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. సమ్మెనోటీస్ ఇచ్చి నెలలు గడిచినా పట్టించుకోని ప్రభుత్వం గత్యంతరం లేక సమ్మెలోకి పోయిన కార్మికులపై సమస్యలు పరిష్కరించకుండా నిర్బంధాన్ని ప్రయోగించడం ఏరకమైనా నీతో టిఆర్ఎస్ ప్రభుత్వం చెప్పాలని ప్రశ్నించారు. ఉద్యోగులు తమ హక్కుల కోసం పోరాడినప్పుడు సిఐటియు నాయకత్వంలో ఆ పోరాటాలను సంపూర్ణంగా బలపరిచి మద్దతు ఇచ్చామని ఇప్పుడు మాత్రం కార్మికులు పోరాడుతుంటే వారిని వేదించడం ఎంతవరకు సబబు అని ప్రశ్నించారు. అధికారులకు కార్మి కులపై ప్రేమ ఉంటే ప్రభుత్వానికి సమస్యలు తెలియజేసి పరిష్కరించే విధంగా కృషి చేయాలని కోరారు. నిర్బంధాలతో బెదిరింపులతో ఉద్య మాలను ఆపిన చరిత్ర ప్రపంచంలో ఎక్కడ జరగలేదని ఎంత నిర్బంధాన్ని కొనసాగిస్తే అంత ఉవ్వెత్తున పోరాటం కొనసాగుతుందని అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం ఇలాంటి చౌకబారు పనులు మాని సమస్యల పరిష్కారానికి కృషి చేయాలన్నారు.

# జులై 10న అంగన్వాడీ డిమాండ్స్‌డే
# నల్లచీరలతో కలెక్టరేట్ ముందు నిరసన

**సిడిపిఓకు వినతి**

నల్లగొండ, జులై 7 ప్రభాతవార్త



జులై 10న అంగన్వాడీ ఉద్యోగులు కోర్కెల దినం సందర్భంగా జిల్లా కలెక్టరేట్ ముందు జరిగే నల్లచీరలతో నిరసన కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి దండెంపల్లి సత్తయ్య పిలుపు నిచ్చారు. శుక్రవారం నల్లగొండ సిడిపిఓ ఆఫీసులో నిరసన కార్యక్రమానికి సహకరించాలని అధికారులకు వినతి అందజేశారు. ఈ సందర్భంగా సత్తయ్య మాట్లాడుతూ ఐసిడిఎస్‌కు బడ్జెట్ పెంచాలని నూతన జాతీయ విద్యావిధానం రద్దుచేయాలని, కనీస వేతనం రూ.26వేలు ఇవ్వాలని, 45వ ఐఎల్‌సి స్వీపర్ల అమలు చేయాలని, పిఎఫ్,ఈఎస్ఐ ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం అంగన్వాడీ ఉద్యోగులకు గ్రాటివిటీ వెంటనే చెల్లించాలని, నాలుగు లేబర్ కోడ్లను రద్దు చేయాలని, ఎలాంటి కండిషన్లు లేకుండా మినీ అంగన్వాడీ టీచర్లను మెయిన్ టీచర్‌గా నియమించాలని పేర్కొన్నారు. 2018 అక్టోబర్‌లో కేంద్ర ప్రభుత్వం పెంచిన వేతనం అంగన్వాడీ టీచర్లకు రూ.1500 హెల్పర్లకు, మినీ అంగన్వాడీ టీచర్లకు రూ.750 రాష్ట్రప్రభుత్వంలో ఏరియర్స్‌తో సహా మూడు సంవత్సరాల రేషన్ షాప్ ట్రాన్స్‌పోర్ట్ చార్జీలను చెల్లించాలని పిఆర్‌సి ఏరియర్స్ 2021 జులై, అక్టోబర్, నవంబర్ చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు అద్దంకి నరసింహ, అంగన్వాడీ యూనియన్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కె.విజయలక్ష్మీ, ప్రాజెక్టు నాయకురాలు పాదూరి లక్ష్మీ, అంగన్వాడీ టీచర్లుశాంతాదేవి, పద్మావతి, హెల్పర్ సునీత తదితరులు పాల్గొన్నారు.

# అర్హత కలిగిన పోడు రైతులందరికీ హక్కు పత్రాలు ఇవ్వాలి

**తెలంగాణ గిరిజన సంఘం జిల్లా కార్యదర్శి కొర్ర శంకర్‌నాయక్**

నల్లగొండ, జులై 7 ప్రభాతవార్త



నల్లగొండ జిల్లా వ్యాప్తంగా అర్హత కలిగిన గిరిజన, గిరిజనేతర పోడు రైతులందరికీ హక్కు పత్రాలు ఇవ్వాలని తెలంగాణ గిరిజన సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు మూడవ రవినాయక్, కొర్ర శంకర్‌నాయక్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం నల్లగొండ పట్టణంలో తెలంగాణ గిరిజన సంఘం జిల్లా ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించడం జరిగింది. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ అటవీ హక్కుల చట్టంపై గ్రామస్థాయిలో పంచాయితీ కార్యదర్శులు, ఇతర అధికారులు పూర్తిస్థాయి అవగాహన లేకపోవడం వలన ప్రాథమిక దశలోనే వందలాది మంది రైతుల దరఖాస్తులను తిరస్కరించినట్లు తెలుస్తుందని అన్నారు. తాత ముత్తాతల కాలం నుంచి సాగు చేసుకుంటున్న రైతులు అర్హత కలిగిన రైతులు, గ్రామ ఎఫ్ఆర్‌సి కమిటీపై పూర్తి అవగాహన లేక గ్రామస్థాయిలో వారు మోసపోయారని పేర్కొన్నారు. నల్లగొండ జిల్లా కలెక్టరేట్‌లో వందల దరఖాస్తులు వస్తున్నాయని ప్రతి రైతుకు సర్వే చేసి హక్కు పత్రాలు వచ్చే విధంగా అధికారులు పకడ్బందీగా చర్యలు తీసుకోవాలని అన్నారు. గత దశాబ్దకాలంగా పోడు రైతుల సమస్య కోసం పోరాటం చేసిన గిరిజన రైతులకు గిరిజన సంఘం నాయకులకు జిల్లా కమిటీ తరుపున వారికి ప్రత్యేక విప్లవాభివందనాలు తెలియజేశారు. ఈకార్యక్రమంలో తెలంగాణ గిరిజన సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు వినోద్ నాయక్, ధనావత్ బాబు నాయక్, గిరిజన సంఘం సీనియర్ నాయకులు సపావత్ పాపానాయక్, లావూరి దేశరామ్ నాయక్, ఎర్రనాయక్, శ్రీను నాయక్, కుర్ర శివనాయక్, నాగేశ్వరరావు నాయక్, జగన్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.


## బిసిలకు పార్లమెంట్, అసెంబ్లీ సీట్లలో 50శాతం సీట్లు ఇవ్వాలి

ప్రభాతవార్త ప్రతినిధి, నల్లగొండ :

బిసిలకు పార్లమెంట్, అసెంబ్లీ సీట్లలో 50 శాతం సీట్లు ఇవ్వాలని బిసి బలగం కళామండలి కో కన్వీనర్ జటంగి వెంకటనర్సయ్య డిమాండ్ చేశారు. శుక్రవారం హైదరాబాద్‌రోడ్డులోని జిల్లా యాదవ సంఘం అధ్యక్షులు మేకల యాదయ్య నివాసంలో బిసి బలగం కళామండలి గోడపత్రికలను ఆయన విడుదల చేసి మాట్లాడారు. బిసిలకు బిసిబంధు రూ.5లక్షలు ఇవ్వాలని, గొర్రెల పథకం వాటాధనం లేకుండా రూ.2లక్షలు ప్రభుత్వం డిమాండ్ చేశారు. సర్పంచ్‌లు, జెడ్పిటిసిలు, ఎంపిటిసిలు, కౌన్సిలర్‌లకు పెన్షన్ ఇవ్వాలన్నారు. బిసిల కులగణన జరిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో రామగిరి వెంకటేశ్వర్లు, ఎన్ జనార్ధన్, అల్లి వేణు, సల్ల సైదులు తదిరులు ఉన్నారు.



# నల్లగొండ వార్త



## చండూరులో రోడ్డు విస్తరణ పనులు ప్రారంభం

చండూరు,7జూలై,ప్రభావార్త:



చండూరు మున్సిపాలిటీలో ప్రధాన రోడ్డు విస్తరణ పనులు ప్రారంభమయ్యాయి.అంగడిపేట పరిధిలోగల కృష్ణచైతన్య వెంచర్ ప్రక్కన గల పెట్రోల్‌బంకు నుండి జంగల్ కటింగ్ పనులు ప్రారంభించారు.రోడ్డుకు ఇరువైపులా 3.3అడుగుల మేర మొదటగా డ్రైనేజి పనులు ప్రారంభించనున్నారు.సెంటర్ ఇందిరాగాంధీ చౌరస్తాలో 90ఫీట్లు, మిగిలినచోట 100 ఫీట్లమేర సిసిరోడ్డు చేస్తున్నట్లు తెలిపారు.మధ్యలో డివైడర్‌తోపాటు బటం ప్లై లైట్లు వేస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు.మొత్తం మూడు నెలల్లో పూర్తి అయ్యేలా పనులను వేగంగా చేయనున్నట్లు వారు తెలిపారు.

## కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడిగా కోడి గిరిబాబు

చండూరు,7జూలై,ప్రభావార్త:



చండూరు మున్సిపల్ కేంద్రానికి చెందిన మాజి సర్పంచ్ కోడి గిరిబాబును మండల పార్టీ అధ్యక్షునిగా నియమించి నట్లు పిసిసి అధ్యక్షులు రేవంత్‌రెడ్డి తెలుపుతూ ఒక ప్రకటనలో ఉత్తర్వులు జారీ చేశారు. కోడి గిరిబాబు మాట్లా డుతూ తనపై నమ్మకం ఉంచి మండల పార్టీ బాధ్యతలు అప్పగించిన అధ్యక్షులు రేవంత్‌రెడ్డి,టిపిసిసి ప్రధాన కార్యదర్శి, మునుగోడు నియోజకవర్గ ఇన్చార్జ్ చలమల కృష్ణారెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ కార్యకర్తలందరికి అందుబాటులో ఉండి, అందరి సమస్యలు పరిష్కరించే దిశలో పనిచేస్తానని తెలిపారు.

## ఉచిత వైద్యశిభిరం

చండూరు,7జూలై,ప్రభావార్త:

చండూరు మున్సిపల్ కేంద్రంలో గల గగన్ హాస్పిటల్‌లో ఉచితంగా షుగర్,థైరాయిడ్ పరీక్షలు ఈ నెల 9న ఆదివారం నిర్వహిస్తున్నట్లు హాస్పిటల్ డాక్టర్ శ్రావణ్‌కుమార్,నిర్వాహకులు పొన్నెబోయిన రాజు నీలకంఠస్వామి ఒక ప్రకటనలో తెలిపారు.ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు.

## డిమాండ్ల సాధనకై ఐక్యంగా పోరాడుదాం

త్రిపురారం,7జులై,ప్రభావార్త:

వెట్టి చాకిరి,శ్రమ దోపిడినుండి విముక్తి కల్పించి పనికి తగ్గ వేతనం చెల్లించడంతోపాటు అర్హులైనవారిని క్రమబద్దీకరించాలని గ్రామపంచాయితీ ఎంప్లాయిస్అండ్ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు పోలే సాంబయ్య అన్నారు. సంఘం రాష్ట్ర కమిటి పిలుపుమేరకు స్థానిక ఎంపిడివో కార్యాలయం ముందు సమ్మె చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 11వ పిఆర్సీ ప్రకారం సిబ్బందికి కేటగిరివారిగా వేతనాల చెల్లింపుతో పాటు,జివో నెంబర్ 51ని సవరించి మల్టి పర్పస్ విధానాన్ని రద్దుచేయాలని,ప్రమాదభీమా, పిఎఫ్,ఈఎస్ఐ సౌకర్యాన్ని కల్పించాలని, ప్రభుత్వ సెలవుదినాలను వర్తింపజేయాలన్నారు. కేంద్రప్రభుత్వ లేబర్ కోడ్‌లను రద్దు చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం మండల అధ్యక్షులు సురేష్,ఉపాధ్యక్షులు ముత్తమ్మ, కోశాధికారి మేకల సైదులు,కార్యదర్శి, అల్లాడి శీనులతో పాటు వివిధ గ్రామాల పంచాయితీ కార్యదర్శులు పాల్గొన్నారు.



# ఘనంగా ఎమ్మార్పీఎస్ 29వ ఆవిర్భావ దినోత్సవం

**తిరుమలగిరి 07 ప్రభాతవార్త**



ఎమ్మార్పీఎస్ 29వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను తిరుమలగిరి మండల కేంద్రంలోని తెలంగాణ చౌరస్తా వద్ద ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా డా.బి.ఆర్.అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. మహజన్ సోషలిస్టు పార్టీ సీనియర్ నాయకులు కందుకూరి శ్రీను మాదిగ జెండా ఆవిష్కరణ చేశారు. అనంతరం మందకృష్ణ మాదిగ 59వ జన్మదినం సందర్భంగా కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమానికి మహజన్ సోషలిస్టు పార్టీ ఉమ్మడి జిల్లా కో ఆర్డినేటర్ కందుకూరి సోమన్న మాదిగ ముఖ్య అతిథిగా హాజరై ఆయన మాట్లాడుతూ సామాజిక న్యాయమైన ఎస్సీలకు కల్పించిన రిజర్వేషన్లను వర్గీకరించాలని 29 సంవత్సరాలుగా సుదీర్ఘ కాలంగా భారతదేశ చరిత్రలోనే తెలుగు నేల మీద అనేక బలమైన ప్రజా ఉద్యమాలు మిలిటెంట్ పోరాటాలు నిర్వహించారని అన్నారు. ఎస్సీ వర్గీకరణ సమస్యను పాలకులు సామాజిక సమస్యగా చూడకుండా కేవలం రాజకీయ సమస్యగా చూడడం వలనే పాలకవర్గం పక్షపాత కుట్రల మూలంగానే తమ సమస్య నేటికి పరిష్కారం కాలేదన్నారు. ఎస్సీ వర్గీకరణతో పాటు అన్ని వర్గాలైన వృద్ధులు, వితంతువులు, వికలాంగుల పెన్షన్ కోసం మరియు గుండె జబ్బు చిన్నారుల కోసం చేసిన ఉద్యమ పోరాటామే ఆరోగ్యశ్రీ కార్డుగా మారిందని ఎస్సీ, ఎస్టీ ప్రమోషన్లలో రిజర్వేషన్, ఎస్సీ, ఎస్టీ అట్రాసిటి ఆత్యాచార నిరోధక చట్టం తదితర అంశాలపై పోరాటాలు చేసి సాధించింది కేవలం మందకృష్ణ మాదిగతోనే అని ఆయన తెలిపారు. ఎస్సీ వర్గీకరణ సాధించుకోవడానికే ఈ అంతిమ పోరాటంలో మాదిగ ఉప కులాలు ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొనాలని కోరారు. ఈ కార్యక్రమంలో సామాజిక తెలంగాణ మహాసభ రాష్ట్ర కన్వీనర్ కొత్తగట్టు మల్లయ్య, పేరాల వీరేష్, సోమన్న, పోతరాజు సైదులు, వీరన్న, ప్రభాకర్, ప్రశాంత్, వెంకన్న, శ్రీనివాస్, సోమేశ్వర్, చిన్న సోమన్న, రామచంద్రు, అనుదీప్, వెంకట్, శ్రీను, ఇటికాల నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## శిగ పిచ్చమ్మ మృతికి నివాళులు

**జాజిరెడ్డిగూడెం 07 ప్రభాతవార్త**



జాజిరెడ్డిగూడెం గ్రామంలో సిపిఎం పార్టీ నాయకుడు శిగ వెంకన్న తల్లి శిగ పిచ్చమ్మ అనారోగ్యంతో మృతి చెందింది. శుక్రవారం సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జునరెడ్డి పిచ్చమ్మ మృతదేహాన్ని సందర్శించి పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మట్టిపల్లి సైదులు, సిపిఎం మండల కార్యదర్శి వజ్జె శ్రీనివాస్, సిపిఎం మండల నాయకులు నిమ్మనగోటి అబ్బులు, సరోజ, వెంకన్న, వినయ్, శేఖర్, అవిలయ్య, కృష్ణయ్య, కొమ్ము విజయ్, శిగ రవి, యాదయ్య, సైదయ్య, సైదులు, బాలయ్య, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయం

**జాజిరెడ్డిగూడెం 07 ప్రభాతవార్త**



వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని కాంగ్రెస్ ఎస్సీ సెల్ రాష్ట్ర చైర్మెన్ నాగరి గారి ప్రీతం అన్నారు. శుక్రవారం జాజిరెడ్డిగూడెంలో పలు కుటుంబాలకు ఆర్థికసాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు నర్సింగ శ్రీనివాస్‌గౌడ్, మండల పార్టీ అధ్యక్షుడు మోరపాక సత్యం, యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షుడు శిగ ససీర్‌గౌడ్, గ్రామశాఖ అధ్యక్షుడు నర్సింగ కృష్ణమూర్తి, దాసరి సోమయ్య, నోముల నరేష్, యాదగిరి, వెంకన్న, కమటం రాజు, లింగయ్య, లింగమల్లు, సత్తయ్య, సోమయ్య, కృష్ణమూర్తి, యాదయ్య, రాములు, శేఖర్, కోటి తదితరులు పాల్గొన్నారు.

## సంక్షేమ పథకాలపై కళాజాత కార్యక్రమం

**జాజిరెడ్డిగూడెం 07 ప్రభాతవార్త**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన అభివృద్ధి సంక్షేమ పథకాలపై తెలంగాణ సాంస్కృతిక సారధి కళాబృందం కళాజాత కార్యక్రమం నిర్వహించారు. శుక్రవారం మండల పరిధిలోని సూర్యనాయక్ తండాలో సంక్షేమ పథకాలు, హరితహారం, సీజన్ వ్యాధులపై ప్రజలకు ఆటపాటలతో అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ సాంస్కృతిక సారధి సూర్యాపేట జిల్లా టీం లీడర్ మేడిపల్లి వేణు, కళాకారులు వెన్నెల నాగరాజు, గడ్డం ఉదయ్, పాలకుర్తి శ్రీకాంత్, పాక ఉపేందర్, పల్లెల రాము, లక్ష్మణ్, మంజుల, నాగలక్ష్మి, శిరీష, ప్రియాంక, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రధాని సభను విజయవంతం చేయాలి

**తుంగతుర్తి 07 ప్రభాతవార్త**



నేడు వరంగల్ పట్టణంలో జరిగే ప్రధానమంత్రి నరేంద్ర మోడీ సభను విజయవంతం చేయాలని బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి మల్లెపాక సాయిబాబా పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. శుక్రవారం మండల కేంద్రంలో విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ నరేంద్ర మోడీ నాయకత్వంలోనే దేశం అభివృద్ధి దిశలో పయనిస్తుందని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో వరంగల్‌లో రైల్వే కోచ్ ఫ్యాక్టరీ, జాతీయ రహదారులు, వరంగల్ మెగా టెక్స్‌టైల్ పార్కు మొదలగు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేయనున్నారని అన్నారు. కావున పార్టీ కార్యకర్తలు అధిక సంఖ్యలో బహిరంగ సభలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు గాజుల మహేందర్, ఉపాధ్యక్షులు కత్తుల నరేష్, లక్ష్మణ్, మధు, నాగరాజు, శ్రీకాంత్, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మ దగ్ధం

**తిరుమలగిరి 07 ప్రభాతవార్త**



తిరుమలగిరి మండల కేంద్రంలో కేంద్రంలో పరువు నష్ట కేసులో ఏఐసిసి మాజీ అధ్యక్షులు రాహుల్ గాంధీకి విధించిన శిక్షపై స్టే ఇవ్వడానికి గుజరాత్ హైకోర్టు నిరాకరించడాన్ని నిరసనగా కేంద్ర ప్రభుత్వ దిష్టిబోమ్మను కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో దహనం చేశారు. ఈ సందర్భంగా తిరుమలగిరి మండల అధ్యక్షుడు వై.నరేష్ మాట్లాడుతూ బిజెపి ప్రభుత్వం న్యాయవాద వ్యవస్థలను తమ గుప్పెట్లో పెట్టుకోని నియంతృత్వ పాలన కొనసాగిస్తుందన్నారు. దేశం కోసం ప్రాణాలను ఆర్పించిన కుటుంబానికి చెందిన వ్యక్తిపై కక్ష సాధింపు చర్యలకు పాల్పడడం ప్రజాస్వామ్యాన్ని అవమానపరచడమే అన్నారు. యావత్ భారత లోకమంతా రాహుల్ గాంధీకి అండగా ఉంటుందని రాహుల్ గాంధీ భయపడే వ్యక్తి కాదని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు పేరాల వీరేష్, మైనార్టీ సెల్ చైర్మెన్ హాఫీజ్, ఎంపిటిసి జమ్మిలాల్, కౌన్సిలర్ భాస్కర్, ఎస్టీ సెల్ చైర్మెన్ ప్రేమ్‌ప్రసాద్, కాంగ్రెస్ నాయకులు సుధాకర్, అబ్బాస్, నర్సింహ్మ, వంశీ, రాకేష్, కళ్యాణ్, ఉపేందర్, వెంకన్న, విజయ్, యశ్వంత్, వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

## రెండవ రోజు గ్రామపంచాయతీ కార్మికుల సమ్మె

**తిరుమలగిరి 07 ప్రభాతవార్త**



గ్రామపంచాయతీ కారోబార్, బిల్ కలెక్టర్లు, సిబ్బందిని ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని శుక్రవారం నాటికి రెండు రోజులుగా మండల పరిషత్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. తమ సమస్యలు వెంటనే పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది బక్కయ్య, నాగయ్య, శోభ, మహేష్, నాగన్న, సైదులు, రాజు, గౌరయ్య, ప్రసాద్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు దుస్తులు పంపిణీ

**తిరుమలగిరి 07 ప్రభాతవార్త**

తిరుమలగిరి మండలంలోని వెలిశాల ప్రాథమిక పాఠశాలలో రాష్ట్ర ప్రభుత్వం పాఠశాల విద్యార్థులకు ఉచితంగా ఇచ్చే రెండు జతల యూనిఫాంలను శుక్రవారం వెలిశాల కాంప్లెక్స్ ప్రదానోపాధ్యాయులు శ్రావణ్ కుమార్ అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య అందుతుందని ప్రభుత్వ పాఠశాలల్లో వచ్చే నిరు పేదలకు ఉచితంగా పాఠ్య పుస్తకాలు, ఉచిత దుస్తులు మధ్యాహ్నభోజనం, గుడ్లు నాణ్యమైన విద్య అందుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ప్రదానోపాధ్యాయులు సోమయ్య, ఎల్లమ్మ, విద్యార్థులు పాల్గొన్నారు.



## జాజిరెడ్డిగూడెం గ్రామ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడిగా నోముల నరేష్

**జాజిరెడ్డిగూడెం 07 ప్రభాతవార్త**



జాజిరెడ్డిగూడెం గ్రామ యువజన కాంగ్రెస్ కమిటీ ఎన్నిక శుక్రవారం నిర్వహించారు. గ్రామ కాంగ్రెస్ యువజన అధ్యక్షుడిగా నోముల నరేష్ యాదవ్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఉపాధ్యక్షులుగా ఎలమకంటి యాదగిరిగౌడ్, బండారి గిరిబాబు, ప్రధాన కార్యదర్శిగా వల్లాల చిన్నకోటి యాదవ్, వర్కింగ్ ప్రెసిడెంట్‌గా ఓర్సు నరేష్, సోషల్ మీడియా మండల ప్రవీణ్, కోశాధికారిగా కర్నాని నాగరాజులు ఎన్నికయ్యారు.

## ధాన్యం నిల్వలను పరిశీలించిన తహసీల్దార్

**నాగారం 07 ప్రభాతవార్త**



నాగారం మండల పరిధిలోని ధాన్యం కొనుగోలు సెంటర్ల ద్వారా కొనుగోలు చేసి మిల్లులలో నిల్వ ఉంచిన ధాన్యాన్ని శుక్రవారం తహసీల్దార్ హరిచంద్రప్రసాద్ పరిశీలించారు. ఈ సందర్భంగా మండల పరిధిలోని నాగారం బంగ్లా వాసవి రైస్ మిల్లు, పస్తాల భవాని రైస్ మిల్లును తనిఖీ చేసి ధాన్యాన్ని పరిశీలించారు. అనంతరం మాట్లాడుతూ ధాన్యం కొనుగోలు కేంద్రాలలో కొనుగోలు చేసిన ధాన్యం నుండి ప్రభుత్వానికి మిల్లర్లు బియ్యం అందజేయాలని అన్నారు. మిల్లర్లు అవకతవకలకు పాల్పడకుండా సకాలంలో ప్రభుత్వానికి బియ్యం అందజేయాలని ఆదేశించారు. ఆయన వెంట మిల్లు యజమాన్యం తదితరులు ఉన్నారు.

# తొలకరి చినుకు.. ఆరుద్ర మెరుపు





## -రైతుల కళ్లలో ఆనందం

**నల్లగొండటౌన్ జూలై 7 ప్రభాతవార్త :** ఆరుద్ర కార్తె పేరు వినగానే మొదట గుర్తుకొచ్చేవి ఆరుద్ర పరుగులే. వాతావరణం చల్లబడి తొలకరి జల్లులు కురవగానే నల్లని నేలపై ఇవి ఎర్రని బొట్లుగా మెరుస్తూ కనిపిస్తాయి. వర్షాలు కురుస్తుండటంతో ఈ మృగశిరకార్తెలోనే ఆరుద్ర పురుగులు నేలపై తిరుగుతూ సందడి చేస్తుంటాయి. రైతులకు ఆనందం కలిగిస్తుంటాయి. అన్నదాతలకు మేలు చేసే పర్యావరణ నేస్తాలు ఇవి. ఇప్పటి తరానికి ఇవేవో తెలియదు. కానీ పల్లెటూళ్లలోఉండే పెద్దవారికి, 30 ఏళ్ల పైబడిన వారందరికీ ఆ పురుగులు ఏమిటో, అవి తీసుకొచ్చే సమాచారం ఏమిటో స్పష్టంగా తెలుసు. ఇవి రైతులు దుక్కులు దున్నాక పొలాల్లో సందడి చేస్తాయి. ఏ రైతు వీటిని చంపడు. ఎవరినీ చంపనీయడు. దేవతలకు, వరుణ దేవుడికి వీటిని భావిస్తారు.. కొలుస్తారు. అలాంటి ఆరుద్ర పురుగులు వర్షాలు కురిసే కాలమవుతుందనుకుంటే మనుషులకు కనిపిస్తాయి. ఈ పురుగులు గ్రామాలలో కనిపించాయంటే రైతులు సంతోషంగా గంతులేస్తా రు. ఎందుకంటే ఆరుద్ర పురుగులు కనిపించాయంటే ఆ సంవత్సరం సమృద్ధిగా వర్షాలు పడతాయని సంకేతం. చెరువులు, కుంటలు, ప్రాజెక్టులు నిండుతాయనే ధీమా రైతులలో ఉంటుంది. ఆరుద్రతో రైతుల కళ్లలో ఆనందం వెల్లివిరుస్తుంది. బీడువారిన నేలపై తొలకరి జల్లులు పడగానే బిలబిలమంటూ ఆరుద్ర పురుగులు నేలపైకి వచ్చేస్తాయి. ఆరుద్ర పురుగులు నేలపై కనిపిస్తే వర్షాలు ఎక్కువగా కురుస్తాయని, రైతన్నలు చక్కగా వ్యవసాయం చేసుకోవచ్చని పెద్దలు చెపుతుంటారు. ఎర్రగా, బొద్దుగా చూడముచ్చటగా ఉండే ఆరుద్ర పురుగులు ఆగమనాన్ని రైతులు శుభంగా భావించి వ్యవసాయ పనులు మొదలు పెట్టడానికి ఆనందంగా పొలాలకు వెళతారు. వ్యవసాయ పనులు మొదలు పెట్టేందుకు ఆరుద్ర కార్తె అనుకూలమైనది. ఈ కార్తెలో కనపడే అందమైన పురుగు కాబట్టి ఆరుద్ర పురుగు అంటారు. మనిషి స్వార్థం కోసం ఎరువులు, రసాయనాలు వాడుతూ పుడమి తల్లిని కాలుష్య కాసారంగా మారుస్తున్నాడు. దీంతో వీటి ఉనికికే ప్రమాదం ఏర్పడింది. ఈ ఆరుద్ర పురుగును కొన్నిచోట్ల పట్టుపురుగు అని, చందమామ పురుగు, లేడీబర్డ్అని, ఇంద్రగోప పురుగు అని అంటారు. చాలా పేర్లు ఉన్న ఈ పురుగు చూడటానికి ఎర్రని మఖ్మల్ బట్టతో చేసిన బొమ్మలాంటి పురుగులా ఉంటుంది. ముడుచుకుపోయే స్వభావం ఉన్న ఈ పురుగులు నేలమీద కాసింత, ఇసుక నేలల్లో, పచ్చగడి కాసింత ఉన్నచోట్ల విరివిగా కనిపిస్తాయి. ఈ అందమైన, మెత్తనైన పురుగులు వర్షాకాలం తొలకరి వర్షాలు కురవగానే బిలబిలమంటూ కుప్పలు కుప్పలుగా కనిపించి కనువిందు చేస్తాయి.

# విద్యతోనే సామాజిక అభివృద్ధి



**కోదాడ రూరల్, జూలై 7 ప్రభాతవార్త**

విద్యాతోనే సామాజిక అభివృద్ధి సాధ్యమవుతుందని కోదాడ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్ అన్నారు. శుక్రవారం పట్టణంలోని బాలుర ఉన్నత పాఠశాలలో బివిఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో విద్యార్థులకు పుస్తకాల బ్యాగుల పంపిణీ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిధిగా పాల్గొని మాట్లాడారు. తెలంగాణ ప్రభుత్వం విద్య, వైద్య, వ్యవసాయ, సామాజిక రంగాలకు తొలి ప్రాధాన్యత ఇస్తుందన్నారు. ప్రభుత్వ విద్యా రంగ పరిరక్షణలో భాగంగా మన ఊరు - మన బడి పథకంతో వేల కోట్ల రూపాయల నిధులను పాఠశాలల అభివృద్ధికి కేటాయించిందన్నారు. ఈ పథకంతో పాఠశాలల రూపురేఖలు మారాయన్నారు. నేడు కార్పోరేట్ ప్రైవేట్ పాఠశాలకలు ధీటుగా ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలల్లో విద్యనందిస్తుందన్నారు. పాఠశాలల బలోపేతానికి సమాజ భాగస్వామ్యంలో బాగంగా దాతలతో ప్రభుత్వం కమిటీని ఏర్పాటు చేసిందన్నారు. బివిఆర్ ఫౌ ండేషన్ విద్యార్థులకు సేవా కార్యక్రమాలు నిర్వహించడానికి ముందుకు రావడం అభినందనీయమన్నారు. డిఎస్పీ వెంకటేశ్వరరెడ్డి మాట్లాడుతూ దాతల సహకారాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకుని ఉన్నత లక్ష్యాలను సాధించాలన్నారు. బివిఆర్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు బుర్ర పుల్లారెడ్డి మాట్లాడుతూ బివిఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో అన్ని ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు స్కూల్ బ్యాగుల పంపిణీ కార్యక్రమం నిర్వహిస్తున్నామన్నారు. విద్యా, వైద్యం పేదలకు అందించాలనే లక్ష్యంతోనే ఫౌండేషన్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపిపిలు కవితరెడ్డి, చుండూరు వెంకటేశ్వర్లు, వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ బుర్రా సుధారాణి పుల్లారెడ్డి, బుర్ర వెంకటరెడ్డి, ఫౌండేషన్ కోశాధికారి బుర్ర ప్రమోద్‌రెడ్డి, పిఎసిఎస్ గోండ్రియాల మాజీ చైర్మన్ బుర్ర నర్సింహారెడ్డి, మాజీ సర్పంచ్‌లు పయిడిమర్రి సత్యబాబు, గ్రంధాలయ చైర్మన్ రహీం, బుర్రా రాఘవరెడ్డి, బుర్ర గోవిందరెడ్డి, బస్విరెడ్డి, విశ్రాంత ప్రధానోపాధ్యాయులు ముత్తవరపు రామారావు, ఉపాధ్యాయులు షేక్ రెహమాన్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి పనులను ప్రారంభించిన ఎమ్మెల్యే

**అడ్డగూడూరు 07 ప్రభాతవార్త**

మండల పరిధిలోని చౌళ్లనామారం గ్రామంలో రూ.10 లక్షలతో నిర్మించిన సిసి రోడ్లను, మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో రూ.15 లక్షల వ్యయంతో మన ఊరు-మన బడి కార్యక్రమంలో భాగంగా రూ.15 లక్షలతో జరిగిన అభివృద్ధి పనులకు శుక్రవారం ఎమ్మెల్యే గాదరి కిషోర్‌కుమార్, యాదాద్రి జడ్పీ చైర్మెన్ ఎలిమినేటి సందీప్‌రెడ్డితో కలిసి ప్రారంభించారు. అదేవిధంగా శ్రీ సీతారామచంద్ర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి రూ.8 లక్షల నిధులతో ప్రహారీ గోడ నిర్మాణణ పనులకు, అనంతరం కంచనపల్లి కస్తూర్బా గాంధీ పాఠశాలలో రూ.2.30 లక్షలతో నిర్మిస్తున్న అదనపు తరగతులకు ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాలికలు స్వయం సమృద్ధితో ఎదగాలని రాష్ట్ర ప్రభుత్వం కేజిబివి, గురుకుల పాఠశాలలో ఇంటర్మీడియట్, డిగ్రీ ఏర్పాటు చేసిందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి దర్శనాల అంజయ్య, జడ్పిటిసి శ్రీరాముల జ్యోతి అయోధ్య, పిఎసిఎస్ చైర్మెన్ పొన్నాల వెంకటేశ్వర్లు, రైతు సమన్వయ సమితి జిల్లా సభ్యులు కొమ్మిడి ప్రభాకర్‌రెడ్డి, సర్పంచ్‌లు జోజి, జ్యోతి, నాయకులు మేఘారెడ్డి, మహేంద్రనాధ్, భాస్కర్‌రెడ్డి, ఉప సర్పంచ్ లక్ష్మి, ఏఎంసి చైర్మెన్ యాదగిరి, మండల విద్యాధికారి శ్రీధర్, ప్రదానోపాధ్యాయులు యాదగిరి, సరిత, మండల ప్రజా ప్రతినిధులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# నేరేడుచర్ల ఎస్ఐ నవీన్‌కుమార్ బదిలి




**నేరేడుచర్లటౌన్ జూలై 7 ప్రభాతవార్త**

నేరేడుచర్ల ఎస్ఐగా పని చేస్తున్న నవీన్‌కుమార్ సూర్యపేటకు బదిలీ చేస్తూ జిల్లా ఎస్‌పి శుక్రవారం ఉత్తర్వ్యులు జారీ చేశారు. ఎన్నికలు సమీపిస్తుండటంతో దీర్ఘకాలికంగా ఉన్న ఎస్ఐల సాధారణ బదిలీలలో భాగంగా నవీన్‌కుమార్‌ను సూర య్యపేట ట్రాఫిక్ పోలీస్‌స్టేషన్‌కు బదిలీ చేశారు. ఆయన నేరేడుచర్లలో శాంతి భద్రతలు పరిరక్షణలో సమర్ధవంతంగా నిర్వహించగా స్థానికుల ప్రశంసలు అందుకున్నారు. నేరేడుచర్లలో జాతీయ రహదారి విస్తరణ, మున్సిపాల్టీ పరిధిలోని రామాపురం రోడ్డు, మున్సిపాల్టీ రోడ్డు, జాన్‌పాడ్ రోడ్డు విస్తరణలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా నిర్మాణాలు తొలగించారు. ఇటీవల నిరుపేదల సంఘం ఆధ్వర్యంలో ఇండ్ల స్థలాల కోసం గుడిసెలు వేసుకోగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా శాంతి భద్రతలు పర్యవేక్షించారు.

# వాకింగ్ ట్రాక్ ప్రారంభించిన ఎమ్మెల్యే

**మిర్యాలగూడ రూరల్, జూలై 7 ప్రభాతవార్త**



మానసిక ప్రశాంతత, అరోగ్య పరిరక్షణకు వాకింగ్ వ్యాయామం ఎంతో అవసరమని మిర్యాలగూడ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు అన్నారు. శుక్ర వారం పట్టణంలోని ప్రభుత్వ కళాశాల మైధానంలో నూతనంగా నిర్మించిన వాకర్స్ ట్రాక్‌ను ప్రారంభించారు. అన్ని వయసుల వారు క్రమం తప్పకుండా వ్యాయామం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్‌చైర్మన్ కుర్రా కోటేశ్వర్‌రావు, ఎంపిపి నూకల సరళహన్మంతరెడ్డి, పిడి కన్నెబోయిన వెంకటేశ్వర్లుయాదవ్, ప్రిన్సిపల్ ధన్‌రాజ్ తదితరులు పాల్గొన్నారు.

# ఫలక్‌నుమా ఎక్స్‌ప్రెస్

# రైలు దుర్ఘటనపై సీపీ ఆరా

**భువనగిరి, ప్రభాతవార్త :**



మంటల్లో చిక్కుకున్న ఫలక్ నుమా ఎక్స్‌ప్రెస్ రైలు దుర్ఘటన జరిగిన ప్రదేశాన్ని రాచకొండ కమీషనర్ డీ.ఎస్.చౌహాన్ ఐపీఎస్ సందర్శించారు. రైల్వే శాఖ అధికారులు, సిబ్బందితో కలిసి ఎటువంటి శాంతి భద్రతల సమస్య తలెత్తకుండా చర్యలు తీసుకున్నారు. సికింద్రాబాద్ వెళ్తున్న ఫలక్‌నుమా ఎక్స్‌ప్రెస్ యాదాద్రి భువనగిరి జిల్లాలోని బొమ్మాయిపల్లి -పగిలిపల్లి మధ్యకు చేరుకోగానే ఒక్కసారిగా బోగిల్లో మంటలు చెలరేగి దట్టంగా పొగలు అలుముకున్నాయి. దీంతో వెంటనే అప్రమత్తమైన అధికారులు రైలును అక్కడే నిలిపివేసి, రెండు బోగిల్లోని ప్రయాణికులను దించేశారు. ట్రాఫిక్ డీసీపీ అభిషేక్ మహంతి ఐపీఎస్, యాదాద్రి భువనగిరి డీసీపీ రాజేష్‌చంద్ర, ఇతర అధికారులు కమిషనర్ వెంట ఉన్నారు.

# వచ్చే ఎన్నికల్లో హ్యాట్రిక్ విజయం ఖాయం

ఎంఎల్ఎ, బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రమావత్ రవీంద్రనాయక్



కొండమల్లేపల్లి, జులై 7 ప్రభాతవార్త : తొమ్మిదేండ్లలో సిఎం కెసిఆర్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు బిఆర్ఎస్‌కు శ్రీరామరక్ష అని, ప్రజల ఆశీర్వాదంతో మళ్లీ అధికారంలోకి వస్తామని ఎంఎల్ఎ, బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు రమావత్ రవీంద్రకుమార్ అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని పాలశీతలీకరణ కేంద్రంలో గుడితండా, హర్యాతండాలకు చెందిన 200మంది గిరిజనులు ఎంఎల్ఎ సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణలో ఎన్నడూ లేనివిధంగా అభివృద్ధి చేసిన ఘనత సిఎం కెసిఆర్‌దేనన్నారు. రాష్ట్రంలో 2014 సంవత్సరానికి ముందు ఆకలిచావులు ఉండేవి, నేడు కెసిఆర్ పాలనలో రాష్ట్రంలో మూడు పూటలు కడుపు నింపుతున్న ఘనత సిఎం కెసిఆర్‌దే అన్నారు. ఈకార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్ష, కార్యదర్శులు రమావత్ దస్రూనాయక్, పసునూరి యుగేందర్ రెడ్డి, రైతుబంధు అధ్యక్షుడు కేసాని లింగారెడ్డి, మాజీ ఎంపిపి మేకల శ్రీనివాస్ యాదవ్, సర్పంచ్ నేనావత్ అంజలి, ఎంపిటిసి నేనావత్ రజిత, ఎస్‌టి సెల్ జిల్లా అధ్యక్షుడు నేనావత్ రాంబాబు నాయక్, నేనావత్ శంకర్‌నాయక్; ఉపసర్పంచ్ గంధం సురేష్, బిఆర్ఎస్ పార్టీ మండల యూత్ అధ్యక్షుడు రమావత్ తులసీరాం నాయక్; మధునాయక్, బాలు నాయక్, రావుల సత్యనారాయణ, రమావత్ శ్రీను నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# కేంద్ర ప్రభుత్వ విధానాలు ప్రజా స్వామ్యానికి గొడ్డలి పెట్టు

మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి



నాగార్జునసాగర్, జులై 7, ప్రభాతవార్త: నాగార్జున సాగర్‌లోని తన నివాసంలో మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి శుక్రవారం విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలపై విమర్శలు చేశారు. దేశంలో ప్రజా స్వామ్యానికి గడ్డు పరిస్థితులు వచ్చాయన్నారు. ఈ మధ్యకాలంలో జరిగిన కొన్ని సంఘటనలు చూస్తుంటే దేశంలో ప్రజాస్వామ్యము ఎటు పోతుంది అనిపిస్తుంది కేవలం అధికార వాంఛతో ఆయా రాష్ట్రాల్లో ఉన్న ప్రతిపక్ష పార్టీల ఎమ్మెల్యేలను పార్టీ పిరాయింపులకు ప్రోత్సహించి అధికారాన్ని బిజెపి దక్కించుకుంది. ఈ పద్ధతి మంచిది కాదు. ప్రజాస్వామ్యానికి గొడ్డలిపెట్టు అవుతుందన్నారు. దేశంలో జిడిపి రేట్ పడిపోయింది దేశం మొత్తం అప్పుల ఊబిలో కూరుకుపోయిందని అన్నారు. 60 సంవత్సరాల్లో అప్పటి ప్రభుత్వాలు అభివృద్ధి కోసం 57వేల కోట్లు అప్పులు తీసుకువస్తే గడిచిన తొమ్మిది ఏండ్లలో బిజెపి ప్రభుత్వం 100 లక్షల కోట్లు అప్పులు తెచ్చింది. దానిని ప్రజలపై భారంగా నెట్టింది. ఈమధ్యకాలంలో వరుసగా జరుగుతున్న రైల్ ప్రమాదాలు మోది పాలనకు నిదర్శనం. కేంద్ర ప్రభుత్వ అసమర్థ పాలన వలనే రైల్ ప్రమాదాలు జరుగుతున్నాయి. మొన్న జరిగిన రైల్ ప్రమాదంలో సుమారు 300 మందిని కేంద్రం పొట్టనపెట్టుకుంది. బిజెపి పార్టీ మతతత్వ పార్టీ బిఆర్ఎస్ పార్టీ లౌకికవాదపార్టీ కేసిఆర్ పాలనలో రాష్ట్రం ఎంతో అభివృద్ధి చెందింది. అన్ని వర్గాల ప్రజలు సంతృప్తిగా ఉన్నారు. ఈ కార్యక్రమంలో మిర్యాలగూడ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు, సత్యనారాయణరెడ్డి, బ్రహ్మారెడ్డి పాల్గొన్నారు.

# భూ సమస్యలను త్వరితగతిన పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలి

ప్రభాతవార్త, సూర్యాపేట : భూ సమస్యలను త్వరితగతిన పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని రెవిన్యూ శాఖ ముఖ్య కార్యదర్శి నవీన్ మిట్టల్ సూచించారు. శుక్రవారం హైదరాబాద్ నుండి రెవిన్యూ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ నవీన్ మిట్టల్, జిల్లా కలెక్టర్లు, రెవిన్యూ అధికారులు, తహసీల్దార్లతో వీడియో సమావేశం నిర్వహించి జీవో 58. 59, 76, 118 కింద భూక్రమబద్దీకరణ, ధరణి పెండింగ్ ధరఖాస్తులు, ధరణిలో నూతన ఆప్షన్స్‌పై సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జీవో 59 కింద గతంలో వచ్చిన ధరఖాస్తులలో 10 లక్షల కంటే అధికంగా చెల్లించాల్సిన 1458 ధరఖాస్తులు ఇప్పటి వరకు చెల్లింపులు ప్రారంభించలేదని, వెంటనే వారికి నోటీసులు జారీ చేసి చెల్లింపులు చేయని పక్షంలో భవన నిర్మాణాల కూల్చివేతలు ప్రారంభించాలని ఆయన సూచించారు. జీవో 59 కింద లక్ష రూపాయలలోపు చెల్లించాల్సిన 3689 ధరఖాస్తుదారులకు సైతం నోటీస్ అందించి త్వరితగతిన చెల్లింపు చేసేలా అవగాహన కల్పించాలని ఆయన తెలిపారు. ప్రభుత్వం చాలా తక్కువ ధరకు భూ క్రమబద్దీకరణ చేస్తున్నప్పటికీ అలసత్వం వహించడం సరికాదని, లబ్దిదారులు ముందుకు వచ్చి చెల్లింపులు ప్రారంభించాలని ఆయన పేర్కొన్నారు. భూముల క్రమబద్దీకరణ కటాఫ్ తేదీని జూన్ 2, 2020కు పొడిగిస్తూ జీవో 58, 59, 76 కింద ప్రభుత్వం మరో మారు ధరఖాస్తులను స్వీకరించిందని, జీవో 58 కింద 1,20,357, 59 కింద 57,661, జీవో 76 కింద 11,810 ధరఖాస్తులు వచ్చాయని, వీటిని క్షేత్ర స్థాయిలో విచారణ చేపట్టేందుకు బృందాలను ఏర్పాటు చేసి నెల రోజుల వ్యవధిలో క్షేత్ర స్థాయి



విచారణ ద్వారా అర్హులను ఎంపిక చేయాలని ఆయన సూచించారు. జీవో 118 కింద పెండింగ్ ఉన్న ధరఖాస్తులను 15 రోజుల్లో పూర్తి చేయాలన్నారు. జిల్లా కలెక్టర్ ఎస్. వెంకట్రావ్ మాట్లాడుతూ జిల్లాలో జీవో 59 కింద 296 ధరఖాస్తులు వచ్చాయని, వీటిని క్షేత్ర స్థాయిలో విచారణ చేపట్టి నిబంధనల ప్రకారం అర్హులను ఎంపిక చేస్తామని కలెక్టర్ వెంకట్రావ్ తెలిపారు. ధరణి పెండింగ్ సమస్యల పరిష్కారానికి ప్రత్యేక చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ మోహన్‌రావు, ఆర్‌డీవోలు రాజేంద్రకుమార్, కిషోర్‌కుమార్, సూపరింటెండెంట్ సుదర్శన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# శాంతి భద్రతలకు అందరు సహకరించాలి

చింతలపాలెం జూలై 7 ప్రభాతవార్త : శాంతి భద్రతలకు అందరు సహకరించాలని నూతన ఎస్ఐ హరీష్‌రెడ్డి అన్నారు. శు క్రవారం మండలకేంద్రంలోని పోలీస్‌స్టేషన్‌లో పదవి బాధ్యతలను చేపట్టారు. గతంలో ఉన్న ఎస్ఐ కృష్ణారెడ్డి నల్లగొండ జిల్లా విఆర్‌కు బదిలీ అయ్యారు. నల్లగొండ జిల్లా విఆర్‌నుండి మండలకేంద్ర పోలీస్‌స్టేషన్‌కు ఎస్ఐ హరీష్‌రెడ్డి పదవీ బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల ప్రజలు, ప్రజా ప్రతినిధులందరు సహకరించాలన్నారు. ప్రజలకు ఎల్లప్పుడు అందుబాటులో ఉండి సేవలు అందిస్తామన్నారు. పోలీసులకు ప్రజలు సహకరించాలన్నారు. పోలీస్ చట్టానికి ఎవరైనా విరుద్ధంగా ఉంటే చర్యలు తీసుకుంటామన్నారు. మండలంలో అందరు శాంతి భద్రతల దృష్ట్యా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా ప్రశాంత వాతావరణంలో ఉండాలని కోరారు.



# ఆరు మాసాల్లో అయిటిపాముల లిఫ్టు నిర్మాణం పూర్తి

## రూ.100 కోట్లతో లిఫ్టు నిర్మాణం

## రైతుల కళ్ళల్లో ఆనందంమే తన జీవితాశయం

## నకిరేకల్ శాసనసభ్యులు చిరుమర్తి లింగయ్య



కట్టంగూర్, జూలై 7, ప్రభాతవార్త : నల్లగొండ జిల్లా నకిరేకల్ నియోజకవర్గపరిధిలోని కట్టంగూర్ మండలంలోని అయిటిపాముల లిఫ్ట్ నిర్మాణ పనులను త్వరలో ప్రారంభించి ఆరు మాసాల్లో పనులు పూర్తి చేసి ఈ ప్రాంత రైతుల చిరకాల వాంఛను సాకారం చేయనున్నట్లు నకిరేకల్ శాసనసభ్యులు చిరుమర్తి లింగయ్య తెలిపారు. మండల పరిధిలోని ఐటిపాముల రిజర్వాయర్ వద్ద రూ.100 కోట్ల వ్యయంతో నిర్మించనున్న లిఫ్ట్ పనులు చేపట్టే ప్రాంతాన్ని శుక్రవారం సంబంధిత అధికారులతో కలిసి పరిశీలించారు. లిఫ్ట్ నిర్మాణ నమూనా, స్థిరీకరించిన ఆయకట్టు మ్యాపులను పరిశీలించి చేపట్టే పనులపై అధికారులతో చర్చించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే చిరుమర్తి మాట్లాడుతూ నకిరేకల్ నియోజకవర్గ సమగ్ర అభివృద్దే ధ్యేయంగా ఈ నియోజకవర్గ అభివృద్ధి కోసం అహర్నిశలు శ్రమిస్తున్నట్లు తెలిపారు. నకిరేకల్ నియోజకవర్గాన్ని సస్యశ్యామలం చేసే బ్రాహ్మణ వెల్లంల ప్రాజెక్టు, ఐటి పాముల లిఫ్ట్ నిర్మాణాలను పూర్తి చేసి నియోజకవర్గంలోని ప్రతి ఎకరాకు సాగునీరు అందించి రైతుల కళ్ళల్లో ఆనందం చూడడమే తన జీవితాశయంగా పెట్టుకున్నట్లు చెప్పారు. ఈ రెండు ప్రాజెక్టుల నిర్మాణాలను పూర్తి చేసేందుకు నిరంతరం పర్యవేక్షణ చేస్తున్నానని, నిధుల కోసం పలుమార్లు ముఖ్యమంత్రి కేసీఆర్ కలిసి విన్నవించగా ఆయన సానుకూలంగా స్పందించి పనుల పూర్తి కోసం సహకరిస్తూ అపర భగీరథునిలా నిలుస్తున్నారన్నారు. మరో పక్షం రోజుల్లో మంత్రులు హరీష్‌రావు, జగదీశ్‌రెడ్డిల చేతుల మీదుగా ఐటిపాముల లిఫ్ట్ పనులను ప్రారంభించి కచ్చితంగా ఆరు మాసాల్లో నిర్మాణ పనులను పూర్తి చేసి ఈ ప్రాంతంలోని ఎనిమిది వేల ఎకరాల బీడు భూములకు సాగునీటిని అందించి తీరుతామని చెప్పారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎంపీపీ జెల్లా ముత్తిలింగయ్య, కట్టంగూర్, నకిరేకల్ జడ్పీటిసిలు తరాల బలరామ్, మాద ధనలక్ష్మినగేష్‌గౌడ్, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు ఊటూర్కు ఏడుకొండలు, నకిరేకల్ మార్కెట్ వైస్ చైర్మన్ పోగుల నర్సింహా, సింగిల్ విండో చైర్మన్ నూక సైదులు, మండల రైతు సమన్వయ సమితి అధ్యక్షుడు గుండగోని రాములు, వైస్ ఎంపీపీ గడుసు కోటిరెడ్డి, మండలం ఎంపీటీసీల ఫోరం అధ్యక్షుడు పాలడుగు హరికృష్ణ, నీటిపారుదలశాఖ అధికారులు,పలువురు బిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.






# రైలు ప్రయాణికులకు పులిహోర, అల్పాహారం అందజేత

మిర్యాలగూడ రూరల్, జూలై 7 (ప్రభాతవార్త)

రైలు ప్రమాదంతో అకస్మాత్తుగా రైళ్లు నిలిపోయి.. ఆకలితో అల్లాడుతున్న ప్రయాణికుల బాధలు చూసి చలించిన రైల్వే సిబ్బంది, స్టాల్స్ నిర్వాహకులు పులిహోర, అల్పాహారాలను ఉచితంగా అందించి వారి ఆకలి బాధలను తీర్చిన సంఘటన శుక్రవారం మిర్యాలగూడ రైల్వేస్టేషన్‌లో జరిగింది. వివరాలు ఇలా ఉన్నాయి. ఫలక్‌నామా రైలు దగ్ధమైన దుర్ఘటనతో పలు రైలు ఆలస్యం కావడంతో మిర్యాలగూడ రైల్వే స్టేషన్లో పలు ప్రాంతాలకు వెళ్లాల్సిన ప్రయాణికులు గంటల కొద్ది వేచి ఉండాల్సిన పరిస్థితి నెలకొంది. రైళ్లు సకాలంలో రాకపోవడంతో పిల్లలతో సహ ప్రయాణికులు ఆకలితో అల్లాడుతుండడం గమనించిన రైల్వే ఎస్ఐ అశ్విన్‌కుమార్, బీర్బల్, సైదానాయక్, బాబు, నాయకులు వారికి పులిహోర, అల్పాహారం అందజేశారు. వారి వితరణ పట్ల ప్రయాణికులు హర్షం వ్యక్తం చేశారు



# పంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

## రెండవ రోజు కొనసాగుతున్న పంచాయతీ కార్మికుల నిరవధిక సమ్మె

మిర్యాలగూడ రూరల్ జూలై 7 (ప్రభాతవార్త)

రాష్ట్ర వ్యాప్తంగా గ్రామపంచాయతీలలో పనిచేస్తున్న పారిశుద్ధ్య కార్మికులు , బిల్‌కలెక్టర్లు, కరోబార్ల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని మిర్యాలగూడ మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి కోరారు. స్థానిక ఎంపిడిఓ కార్యాలయంలో పంచాయతీ కార్మికుల ఆధ్వర్యంలో చేపట్టిన రెండవ రోజు నిరవధిక సమ్మె కార్యక్రమానికి మద్దతు తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పిఆర్‌సిలో సూచించిన మేరకు కార్మికులకు కనీస వేతనం రూ.19వేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. జిఓ 60 మేరకు కనీస వేతనం అమలుపర్చడంతో పాటు, మల్టీపర్పస్ కార్మికుల పేరుతో తీసుకొచ్చిన జిఓ 51ను రద్దు చేయాలని కోరారు. కార్మికులందరికి పిఎఫ్, ఈఎస్ఐ వర్తింపజేయడంతో పాటు 10 లక్షల ఇన్సూరెన్స్ అమలు అయ్యేలా చర్యలు తీసుకోవాలన్నారు. కార్మికుల న్యాయమైన డిమాండ్ల పరిష్కరించాలని కోరుతూ ముఖ్యమంత్రికి తాను లేఖ రాసినట్లు తెలిపారు.. రాష్ట్రపంచాయతీరాజ్ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావుతో మాట్లాడి డిమాండ్లు సాధించేందుకు కృషి చేస్తానని హామినిచ్చారు. అనంతరం బంజారా ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు మాలోతు దశరథనాయక్, ఎంసిపిఐయు రాష్ట్ర నాయకులు వస్కుల మట్టయ్యలు దీక్ష శిబిరాన్ని సందర్శించి సంపూర్ణ మద్దతు తెలిపారు. మిర్యాలగూడ మండల అధ్యక్షులు చెన్నబోయిన వీరయ్య మాట్లాడుతూ పంచాయతీలలో పనిచేసే పారిశుద్ధ్య కార్మికులకు కనీస వేతనం ఇవ్వకపోవడం బాధకరమన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియూ జిల్లా సహాయ కార్యదర్శి మల్లు గౌతమ్‌రెడ్డి, గ్రామపంచాయతీ సిబ్బంది ఏసయ్య, బుచ్చయ్య, అనూక్, మట్టయ్య, కోటయ్య, రామాంజి, శ్రీను, సైదులు, భిక్షం, సైదులు, సైదమ్మ తదితరులు పాల్గొన్నారు.



# కోమటిరెడ్డి పరామర్శ....ఆర్థిక సహాయం అందజేత

నార్కట్‌పల్లి, జూలై 7 (ప్రభాతవార్త)

మరోమారు ప్రజలకు అండగా నిలిచి మానవత్వాన్ని చాటుకున్న ఎంపి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి.తాను ఎక్కడ ఉన్నా తన సొంత మండలంలోని ఏ గ్రామంలో నైన ప్రజలు ఆపదలో ఉన్నారన్న విషయం తెలియగానే వెంటనే స్పందించే హృదయం ఆయనది.మండలంలోని యల్లారెడ్డిగూడెం గ్రామానికి చెందిన ఐతగోని నాగరాజు గౌడ్ ఇటీవలి రోడ్డు ప్రమాదానికి గురై తీవ్ర గాయాలతో చికిత్స పొందుతున్న విషయం తెలుసుకున్న ఆయన డాక్టర్లతో చికిత్స గురించి మాట్లాడి ఫోన్‌లో నాగరాజును పరామర్శించి మండల పార్టీ అధ్యక్షుడు బత్తుల ఉషయ్య , గ్రామ ఉపసర్పంచ్ వడ్డె భూపాల్ రెడ్డిల ద్వారా తక్షణ ఆర్థిక సహాయం రూ.1.5 లక్షలను అందేశారు.కోమటిరెడ్డి చేసిన సహాయానికి గ్రామ ప్రజలు కృతజ్ఞతలు తెలుపుతూ హర్షం వ్యక్తం చేశారు.ప్రజలను కన్న బిడ్డలుగా చూసుకుంటారని నిరూపించడానికి ఇదే నిదర్శనం అని ప్రజానాయకుడు వెంకన్న అని కీర్తించారు.కార్యక్రమంలో వార్డు సభ్యులు చిక్కుళ్ళ శివ, ఎల్లెందుల కిట్టు, కాంగ్రెస్ సీనియర్ నాయకులు చిక్కుళ్ళ కోటయ్య, మేడి శ్రీనివాసులు, సూర ఆంజనేయులు, పల్లె నరేందర్ రెడ్డి, వడ్డేపల్లి రాములు, సూర రాములు, కొండూరు పెద్ద శంకరయ్య, మేడి భిక్షం, ఎల్లెందుల నవీన్, గద్దపాటి వెంకన్న,రాజశేఖర్, కొరివి రమేష్, మేడి మారయ్య, కొండూరు అంజి, తోటకూర ప్రవీణ్, రామలింగయ్య, మేడి నవీన్, వెంకన్న, ఆలకుంట్ల లింగస్వామి, అంతటి స్వామి, రేగట్టె వెంకట్ రెడ్డి, సూర యాదగిరి, కోశిక గిరిబాబు, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



# గ్రామపంచాయితీ సిబ్బందిని రెగ్యులర్ చేయాలి

నార్కట్‌పల్లి, జూలై 7 (ప్రభాతవార్త)

గ్రామపంచాయితీ సిబ్బందిని రెగ్యులర్ చేసి జీఓ 60 ప్రకారం వేతనాలు పెంచాలని డిమాండ్ చేస్తూ గ్రామపంచాయితీ సిబ్బంది జేఏసి పిలుపుమేరకు రాష్ట్రవ్యాప్త నిరవధిక సమ్మె రెండవరోజు కొనసాగుతుంది.నార్కట్‌పల్లి మండల గ్రామపంచాయితీ సిబ్బంది ఆధ్వర్యంలో అన్ని గ్రామాల పంచాయితీ కార్మికులు సమ్మెలో పాల్గొని నిరసన వ్యక్తం చేస్తున్నారు.శుక్రవారం తెలంగాణ ఆంధ్రప్రదేశ్ మన టిఆర్ఎస్ పార్టీ అసెంబ్లీ ఎమ్మెల్యే, ఎంపీ అభ్యర్థుల సెలెక్షన్ కమిటీ చైర్మన్ మరియు నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి పుర ం సంతోష్ వారికి మద్దతుగా దీక్షా శిబిరంలో పాల్గొని సంఘీభావం తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పంచాయితీ సిబ్బందికి వెంటనే వేతనాలు పెంచాలని, వారి అర్హతలకు అనుగుణంగా ప్రమోషన్లు కల్పించి రెగ్యులర్ చేయాలని, జీవిత భీమాను వర్తింపచేయాలని, సిబ్బంది యొక్క న్యాయపరమైన డిమాండ్లను నెరవేర్చాలని డిమాండ్ చేశారు.కార్యక్రమంలో వెంకన్న, షకీల్, శివశంకర్, గోసుల వెంకన్న, శ్రీను, బట్టపొత్తుల అంజి, నరుకుడుబిందెల నరసింహ, అల్లె సాలయ్య, గ్రామ పంచాయితీ ఉద్యోగ కార్మిక జేఏసి నాయకులు, మండలంలోని అన్ని గ్రామ పంచాయితీల కార్మిక సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.






# 9న అండర్-13 రాష్ట్రస్థాయి బ్యాడ్మింటన్ పోటీలకు ఎంపిక

మిర్యాలగూడ క్రైం, జూలై 7 (ప్రభాతవార్త)

మిర్యాలగూడ పట్టణంలోని స్థానిక క్లియోస్పోర్ట్స్ క్లబ్‌లో ఈనెల 9న అండర్-13 రాష్ట్రస్థాయి బ్యాడ్మింటన్ ఎంపిక నిర్వహిస్తున్నట్లు జిల్లా బ్యాడ్మింటన్ అసోసియేషన్ కార్యదర్శి తోట రంగారావు శుక్రవారం తెలిపారు. ఆసక్తి గల క్రీడాకారులు ఆదివారం 9గంటల లోపు క్లియోస్పోర్ట్స్ క్లబ్‌లో పేర్లు నమోదు చేసుకోవాలన్నారు. ఈ సెలెక్షన్‌లో ఎంపికైన వారు సెప్టెంబర్ 20 నుండి 23 వరకు హైదరాబాద్‌లో నిర్వహించే రాష్ట్రస్థాయి పోటీలలో పాల్గొనే అవకాశం ఉందన్నారు. మరిని వివరాలకు కోచ్ రామకృష్ణను సంప్రదించాలన్నారు.

# ఘనంగా మంద కృష్ణ జన్మదిన వేడుకలు

మిర్యాలగూడ క్రైం, జూలై 7 (ప్రభాతవార్త)



ఎంఆర్‌పిఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మంద కృష్ణమాదిగ 59వ జన్మదినోత్సవ వేడుకలను శుక్రవారం మిర్యాలగూడలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంఎస్ఎఫ్ నియోజకవర్గ ఇంచార్జి మచ్చ ఏడుకొండలుమాదిగ, విహెచ్‌పిఎస్ అధ్యక్షులు అహ్మద్‌లు మాట్లాడుతూ దళితులు , వికలాంగుల సంక్షేమం కోసం మంద కృష్ణ చేస్తున్న కృషి ఎనలేనిదన్నారు. అనంతరం కేక్‌కట్‌చేసి జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో పరంగి రాము, పగిడి జీడయ్య, కాశయ్య, గూడపూరి శ్రీనివాస్,మోహన్, దైద సురేష్, గంట సుధాకర్, మచ్చ గౌతం, వివేక్, జిల్లా భాస్కర్, మేక నాగరాజ్, సైదులు, మధు, ఎండి మైమూద్ తదితరులు పాల్గొన్నారు.

# అదార్ నమోదు కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలి

మిర్యాలగూడ రూరల్, జూలై 7 (ప్రభాతవార్త)



మిర్యాలగూడ పట్టణంలోని స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో నూతనంగా అదార్ నమోదు కేంద్రాన్ని శుక్రవారం తహశీల్దార్ అనిల్‌కుమార్, వెంకటాద్రిపాలెం సర్పంచ్ బారెడ్డి అశోక్‌రెడ్డితో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అదార్ కేంద్రం ద్వారా వివిధ సేవలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఆయన వెంట ఎల్ఆర్ఐ సత్యనారాయణ, బిఆర్ఎస్ నాయకులు వెంకన్న, నాగభూషణం, అదార్ కేంద్రం నిర్వాహకులు రాజాతో పాటు సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# గ్రామపంచాయితీ వర్కర్ల సమ్మెకు ఐఎఫ్టీయు మద్దతు

ఆలేరు, జూలై 7, ప్రభాతవార్త: రాష్ట్ర వ్యాప్తంగా గ్రామపంచాయితీ వర్కర్ల సమస్యల పరిష్కారం కోసం జేఏసీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న గ్రామపంచాయితీ వర్కర్ల సమ్మెకు బారత కార్మిక సంఘాల సమైక్య జిల్లా కమిటీ పూర్తి మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా వారు జిల్లా అధ్యక్షులు గడ్డం నాగరాజు మాట్లాడుతూ గ్రామపంచాయితీ వర్కర్లను పర్మినెంట్ చేసి వారికి కనీస వేతనం 19 వేల రూపాయలను ఇవ్వాలని కారోబార్లను పంచాయితీ కార్యదర్శులుగా నియమించాలని డిమాండ్ చేశారు. కార్మిక హక్కులను కాలరాసే నాలుగు లేబర్ కోడులను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. మల్టీ పర్పస్ విధానాన్ని రద్దు చేయాలని కోరారు. గ్రామపంచాయితీ వర్కర్ల సమస్యలు పరిష్కారం అయ్యేంతవరకు ఐఎఫ్టీయు మద్దతు నిలుస్తుందని తెలిపారు. ఈ



కార్యక్రమంలో ఐఎఫ్టీయు జిల్లా సహాయ కార్యదర్శి ఎలగందుల సిద్దులు కోశాధికారి ఇక్కిరి బీరయ్య, బుష శ్రీశైలం, గ్రామపంచాయితీ వర్కర్లుకు పూర్తి మద్దతు తెలియజేసి పాల్గొన్నారు.

# ఆలేరు నియోజకవర్గ కేంద్రాన్ని పట్టించుకోరా..?

## సొంత మండలమేనా అభివృద్ది

ఆలేరు, జూలై 7, ప్రభాతవార్త: ఆలేరు నియోజకవర్గ కేంద్రాన్ని పట్టించుకోకుండా తన సొంత మండలాన్ని యాదగిరిగుట్టకు ఎమ్మెల్యే అభివృద్ధిపై అధిక ప్రాధాన్యత ఇస్తున్నారని మున్సిపల్ కౌన్సిలర్, బీజేవైఎం జిల్లా ఉపాధ్యక్షులు సంగు భూపతి మండిపడ్డారు. శుక్రవారం స్థానిక రహదారి బంగ్లాలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఈ సందర్భంగా మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడ్డాక ముఖ్యమంత్రి కేసీఆర్ యాదాద్రి దేవాలయం లక్ష్మీనరసింహస్వామి ఆశీస్సులతో అభివృద్ధి నోచుకుందని, ఆలేరుకు కాకుండా ఇటీవల 100 పడకల ప్రభుత్వ ఆసుపత్రిని, మెడికల్ కళాశాలలో కూడా యాదగిరిగుట్ట లోనే మంజూరు చేయడం పట్ల తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. గతంలో ఆలేరు రెవెన్యూ డివిజన్ జీవో జారీ చేశామని చెప్పారు. అయినా కూడా ఎలాంటి కార్యక్రమాలకు కూడా నోచుకోలేదని విద్దుర పోయారు. వచ్చే ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ ఆలేరు ప్రజలు తగిన గుణపాఠం



చెబుతారని అన్నారు. ఆలేరుకు వంద పడకల ఆసుపత్రి మెడికల్ కళాశాల తీసుకువచ్చేంతవరకు బీజేపీ బీజేవైఎం పార్టీ తరపున పోరాటం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బీజేవైఎం జిల్లా కార్యదర్శి కంతుల శంకర్, బీజేవైఎం పట్టణ అధ్యక్షులు పెరవు ఆనంద్, ఎగ్గిడి బాలరాజు తదితరులు పాల్గొన్నారు.

# సమస్యలు పరిష్కరించేంత వరకు సమ్మె ఆగదు

మోతె, జూలై 7, ప్రభాతవార్త: తెలంగాణ గ్రామ పంచాయితీ ఎంప్లాయిస్, వర్కర్స్ యూనియన్ సీఐటీయు మోతె మండల కమిటీ ఆధ్వర్యంలో జిల్లా రాష్ట్ర వ్యాప్త రెండవ రోజు సమ్మెలో భాగంగా మోతె ఎంపీడీఓ కార్యాలయం ముందు ధర్నా జరిగింది. ఈ సమావేశంలో మండల అధ్యక్షులు చిట్యాల రవిచంద్ర మాట్లాడుతూ గ్రామపంచాయితీ కార్మికుల సమస్యలు పరిష్కరించడంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఘోరంగా విఫలమైందని అన్నారు. నాటి నుండి గ్రామపంచాయితీ కార్మికులు 11వ పీఆర్సీని వర్తింపజేయాలని పోరాటాలు చేస్తున్న రాష్ట్ర ప్రభుత్వం పట్టించుకోవడం లేదని అన్నారు. ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలకు నిర్వహణకు గ్రామాలను పరిశుభ్రంగా ఉంచడానికి నిత్యం కృషి చేస్తున్న గ్రామపంచాయితీ కార్మికులపై రాష్ట్ర ప్రభుత్వం మేము నెంబర్ 48ని తీసుకువచ్చి పాఠశాలలను ప్రభుత్వ కార్యాలయాలను పరిశుభ్రంగా ఉంచాలని అదనపు పని వారిని వేసింది తప్ప వేతనాలను చెల్లించడంలో ఇతర సమస్యలను పరిష్కరించడంలో చొరవ చూపలేదు. జీవో నెంబర్ 51 తీసుకువచ్చి కార్మికుల పని భద్రతను దూరం చేసి మల్టీపర్పస్ వర్కర్స్‌గా మార్చివేసి పని



భారాన్ని పెంచింది. కార్మికులకు రెండు లక్షల రూపాయల ఇన్సూరెన్స్ ఇస్తామని ముఖ్యమంత్రి హామీనిచ్చి నాలుగు సంవత్సరాలు గడుస్తున్నా అమలుకు నోచుకోవడం లేదు. వచ్చే వేతనాలు కుటుంబ పోషణకు సరిపోక గ్రామపంచాయితీ కార్మికులు అనేక ఆర్థిక ఇబ్బందులకు గురవుతున్నారు. గ్రామపంచాయితీ కార్మికులందరికి కనీస వేతనం 26 వేల రూపాయలు చెల్లించాలని పీఏఫ్ ఈఎస్ఐ పెన్షన్ ఇన్సూరెన్స్ సౌకర్యాలు కల్పించాలని ప్రమాద భీమా 10 లక్షల రూపాయలు చెల్లించాలని 60 సంవత్సరాలు నిండిన వారికి ఐదు లక్షల రూపాయల రిటైర్మెంట్ బెనిఫిట్స్ ఇస్తూ వారి కుటుంబంలో ఒకరికి ఉద్యోగం కల్పించాలని డిమాండ్ చేశారు. కార్మిక సంఘాలను ఈలోపు రాష్ట్ర ప్రభుత్వం కార్మికులతో చర్చలు చేసి గ్రామపంచాయితీ రాష్ట్ర నాయకత్వంతో చర్చలు జరిపి గ్రామపంచాయితీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు అయితబోయిన పరుశరాములు కార్యదర్శి నాగరాజు, సలహాదారు, తుమ్మ కొమ్మ అకుల్, జలగం తిరపయ్య, పోడపంగి లక్ష్మీనారాయణ, గ్రామపంచాయితీ కార్మికులు పాల్గొన్నారు.

సూర్యాపేట వార్త

## సోషల్ మీడియా మండల అధ్యక్షులుగా బొర్ర సతీష్ నియామకం

మోతె, జూలై 7, ప్రభాతవార్త:



మండల పరిధిలోని సిరికొండ గ్రామానికి చెందిన బొర్ర సతీష్‌ను కోదాడ శాసనసభ్యులు బొల్లం మల్లయ్యయాదవ్ ఆదేశానుసారం మండల బీఆర్ఎస్ పార్టీ సోషల్ మీడియా అధ్యక్షుడిగా బొర్ర సతీష్‌ను నియమిస్తున్నట్లు మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు శీలం సైదులు యాదవ్ తెలిపారు. ఈ సందర్భంగా బొర్ర సతీష్ మాట్లాడుతూ నా నియామకం సహకరించిన బొల్లం మల్లయ్యయాదవ్, బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు శీలం సైదులుయాదవ్, బీఆర్ఎస్ నాయకులకు కృతజ్ఞతలు తెలియజేశారు.

## ఘనంగా ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవం వేడుకలు

ఆలేరు, జూలై 7, ప్రభాతవార్త:



ఆలేరు మున్సిపల్ పరిధిలో ఎమ్మార్పీఎస్ 29వ ఆవిర్భావ దినోత్సవం వేడుకలు పురస్కరించుకొని, శుక్రవారం స్థానిక బస్టాండ్ ఆవరణంలో ఆలేరు మండల అధ్యక్షులు గ్యాదపాక మల్లేష్ ఆధ్వర్యంలో జెండాను ఆవిష్కరించారు. అనంతరం ఆలేరు నియోజకవర్గ ఇంచార్జి క్యాసగళ్ల రమేష్ మాదిగ హాజరై మాట్లాడుతూ మాదిగ దండోరా ఉద్యమం ఎన్నో ఉద్యమాలకు ప్రేరణగా నిలిచిందని, అదేవిధంగా అణచివేతను ప్రశ్నిస్తూ హక్కుల సాధన కోసం పుట్టిన దండోరా ఉద్యమంతో మాదిగల ఆత్మగౌరవం పెరిగిందని, సబ్బండ కుల ఉద్యమాలకు మార్గదర్శకంగా నిలిచిందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు సంగి స్వామి, అందె సుధాకర్, ముద్దపాక కృష్ణ, ఉప్పల్ రాజు, రామచెర్ల సిద్దులు, గ్యాదపాక యాదగిరి, కందుల శ్రీకాంత్, శ్రవణ్, ఎర్రకుమార్, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ పార్టీ చేస్తున్న అభివృద్ధి చూసి పార్టీలోకి వలసలు

మోతె, జూలై 7, ప్రభాతవార్త: అసెంబ్లీ ఎన్నికల్లో మరోసారి బీఆర్ఎస్ పార్టీ గెలుపు ఖాయం అని కోదాడ శాసనసభ్యులు బొల్లం మల్లయ్యయాదవ్ పిలుపునిచ్చారు. శుక్రవారం మండలం రాఘవపురం ఎక్స్‌రోడ్లోని శ్రీనివాస ఫంక్షన్ హాల్ నందు మోతె మండల బీఆర్ఎస్ పార్టీ సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా బీక్య తండకు చెందిన 30 కుటుంబాలు ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్ సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. బీఆర్ఎస్ పార్టీలో చేరిన వారికి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణలో ఎన్నడూలేని విధంగా అభివృద్ధి చేసిన ఘనత ముఖ్యమంత్రి కేసీఆర్‌దే అని, దేశంలో ఎక్కడా లేనివిధంగా అభివృద్ధి పథకాలు అమలు చేస్తున్న ఏకైక ముఖ్యమంత్రి కేసీఆర్ అని అన్నారు. దేశ ప్రజలు కేసీఆర్ నాయకత్వాన్ని కోరుకుంటున్నారు. కాంగ్రెస్‌పార్టీ నాయకులు దిక్కులేని పార్టీగా మారింది. తెలంగాణ రాష్ట్రంలో 2014 సంవత్సరానికి ముందు ఆకలి చావులు ఉండేవి. నేడు కేసీఆర్ పాలనలో రాష్ట్రంలో ప్రజలు మూడు పూటలు కడుపు నింపుతున్న ఘనత ముఖ్యమంత్రి కేసీఆర్‌కి దక్కిందన్నారు. నేటికి బీజేపీ పాలిత ప్రాంతాలలో ప్రజలు ఆకలి చావులు కొనసాగుతున్నాయి. రాష్ట్రంలో వ్యవసాయ ఆధారిత విద్యుత్ 24 గంటలు అందిస్తున్నామన్నారు. తెలంగాణ రాష్ట్రంలో అమలవుతున్న సంక్షేమ



పథకాలు మరెక్కడా అమలుకావడం లేదన్నారు. పార్టీలో చేరిన వారు బానోత్ విటల్, మదర్, రమేష్, శ్రీను, లోక్యా, శ్రీను తదితరులు పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు శీలం సైదులు, మాజీ ఎంపీపీ ఆర్ లింగారెడ్డి, సొసైటీ చైర్మన్లు, ఆయా సర్పంచులు, ఎంపీటీసీలు, గ్రామశాఖ అధ్యక్షులు, బీఆర్ఎస్ పార్టీ నాయకులు, పాల్గొన్నారు.

# గ్రామపంచాయతీ కార్మికులతో వెట్టి చాకిరి

**భూధాన్‌పోచంపల్లి, ప్రభాతవార్త :**
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గ్రామపంచాయతీ కార్మికులకు కనీస వేతనాలు ఇవ్వకుండా మల్టీపర్పస్ పేరుతో వెట్టి చాకిరి చేయిస్తున్నారని సీపీఎం పోచంపల్లి మండల కార్యదర్శి పగిళ్ళ లింగారెడ్డి అన్నారు. శుక్రవారం గ్రామపంచాయతీ కార్మికుల సమ్మెకు సీపీయం పార్టీ ఆధ్వర్యంలో సందర్శించి వారికి మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ .. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మల్టీపర్పస్ పేరుతో కార్మికులకు వేతనాలు ఇస్తూ గత జనాభా లెక్కల ప్రకారం వేతనాలు చెల్లిస్తున్నారని నిత్యం పెరుగుతున్న ధరలకు అనుగుణంగా కార్మికులకు వేతనాలు అమలు చేయాలని, కనీసం వేతనం వారికి ఇవ్వాలని ఎస్.ఐ పీఎఫ్ సౌకర్యాలతో పాటు పండుగ సెలవులు, ఆదివారం సెలవులు ఇవ్వాలి డిమాండ్ చేశారు. గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించేంత వరకు సీపీయం పార్టీ వారికి మద్దతు ఉంటుందని తెలియజేశారు. వీరితో పాటు కార్యక్రమంలో సిఐటీయూ మండల కన్వీనర్ మంచాల మధు, సీపీయం మండల కార్యదర్శి వర్గ సభ్యులు కోట రామచంద్రారెడ్డి, బుచ్చిరెడ్డి, మండల కమిటీ సభ్యులు జంగయ్య, లాలయ్య, రమేష్, కృష్ణారెడ్డి, సాయి, గ్రామపంచాయతీ కార్మికులు, నరసింహా, గంగయ్య, భీమయ్య, బాబు, స్వామి, జయమ్మ, పద్మ, సుగుణమ్మ, తదితరులు పాల్గొన్నారు.



# పంచాయతీ కార్మికుల సమ్మెకు బీజేపీ నాయకుల మద్దతు

**వలిగొండ, ప్రభాతవార్త :**
రాష్ట్ర వ్యాప్తంగా గ్రామపంచాయతీ కార్మికులు చేస్తున్న సమ్మెకు శుక్రవారం 2వ రోజు సమ్మెకు బిజేపీ మండల శాఖ ఆధ్వర్యంలో మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ .. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా అనేకమంది కార్మికులు పారిశుద్ధ్య, స్వీపర్లు, పంప్ ఆపరేటర్లు, ఎలక్ట్రీషియన్‌లు, డ్రైవర్, కారోబార్లు, బిల్ కలెక్టర్‌లుగా పనిచేస్తున్నారని, వీరికి రాష్ట్ర ప్రభుత్వం జీవో నెంబర్ 51 తీసుకువచ్చి మల్టీ పర్పస్ వర్కర్ విధానాన్ని ప్రవేశపెట్టి కారోబార్ బిల్ కలెక్టర్‌ల ఆత్మగౌరవాన్ని దెబ్బతీసిందని అన్నారు. కార్మికులకు కనీస వేతనం రూ.19,500లు చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల శాఖ అధ్యక్షులు నాగెల్లి సుధాకర్, దంతూరి సత్తయ్య, బంధారపు లింగస్వామి, గ్రామపంచాయతీ జేఏసీ రాష్ట్ర నాయకులు వడ్డెమాను వెంకటేశం, మట్టిపల్లి వెంకటేశం, కొండె నర్సింహా, ఎండవెల్లి ఎల్లమయ్య, చెద్కు జంగయ్య, సూరారం మధు, నీలం రాజు, పొలెపాక రాజు, కందుల స్వామి, ఎల్లంకి స్వామి తదితరులు పాల్గొన్నారు.



# బ్రహ్మచారికి నివాళులు అర్పించిన ఎమ్మెల్యే గాధరి కిషోర్‌కుమార్

**మోత్కూరు, ప్రభాతవార్త:**
మోత్కూరు పట్టణంలోని ప్రముఖ రచయిత, గాయకుడు మరియు మోత్కూరు పట్టణ స్వచ్ఛ సర్వేక్షన్ బ్రాండ్ అంబాసిడర్ దొంతోజు అభినయ నివాస్ తండ్రి దొంతోజు బ్రహ్మచారి ఇటీవల మరణించడంతో విషయం తెలుసుకున్న తుంగతుర్తి శాసనసభ్యులు గా.గాధరికిషోర్‌కుమార్ జడ్పీచైర్మన్ ఎలిమినేటి సందీప్‌రెడ్డి కలిసి శుక్రవారం వారి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. వారి వెంట మున్సిపల్ చైర్మన్ తీపిరెడ్డి సావిత్రమ్మ, వైస్ చైర్మన్ గొల్లపల్లి వెంకటయ్య, మదర్‌డైరీ నార్మల్ డైరెక్టర్ రచ్చ లక్ష్మీనరసింహారెడ్డి, బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు, అడ్డగూడూరు మండల పార్టీ అధ్యక్షులు పొన్నబోయిన రమేష్, కొమ్మిడి ప్రభాకర్‌రెడ్డి, ఈఎస్‌వై చైర్మన్ పేలపూడి వెంకటేశ్వర్లు, పట్టణ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు బొద్దుపల్లి కళ్యాణ్ చక్రవర్తి, మున్సిపల్ కౌన్సిలర్‌లు పురుగుల వెంకన్న, ఓయూ జేఏసీ నాయకులు మర్రి అనిల్, మున్సిపల్ కో.ఆప్షన్ సభ్యులు గణాని నరసింహా, తదితరులు పాల్గొన్నారు.



# ఎమ్మెల్యే గాధరి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరిన పూసలి కుటుంబాలు

**మోత్కూరు, ప్రభాతవార్త :**
తుంగతుర్తి శాసనసభ్యులు డా.గాధరి కిషోర్‌కుమార్ అభివృద్ధి కార్యక్రమాలకు ఆకర్షితులై మోత్కూరు మున్సిపాలిటీ 1వ వార్డు కౌన్సిలర్ పురుగుల వెంకన్న ఆధ్వర్యంలో మోత్కూరుకు చెందిన 15 పూసల కుటుంబాలకు చెందిన 75 మంది పూసలి వారు శుక్రవారం బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఎమ్మెల్యే డా.గాధరి కిషోర్‌కుమార్ పూసల కుటుంబాలకు పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. పూసల సంఘం అధ్యక్షులు మర్రి ప్రశాంత్, రజిత, శ్రీనివాస్, మహేష్, దీక్షిత, స్టాలిన్‌బాబు, రామ్‌కుమార్, విజయ, నర్సమ్మ, శ్రీవాణి, బాగ్యమ్మ, పూర్ణేశ్వరి, కమల్‌నాథ్, సత్తమ్మ, ఉమ, కళమ్మ, కరుణాకర్, రాములమ్మ తదితరులు పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ తీపిరెడ్డి సావిత్రిమేఘారెడ్డి, వైస్ చైర్మన్ బొల్లేపల్లి వెంకటయ్య, మార్కెట్ చైర్మన్ కొనతం యాకూబ్‌రెడ్డి, పట్టణ అధ్యక్షులు బొద్దుపల్లి కళ్యాణ్‌చక్రవర్తి, మండల పార్టీ అధ్యక్షులు పొన్నెబోయిన రమేష్, కౌన్సిలర్‌లు, భారాస కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు.


## టీఎంటీఆర్‌పీఎస్ జెండా ఆవిష్కరణ

**ఆత్మకూరు(ఎం), ప్రభాతవార్త :**
ఆత్మకూరు(ఎం) మండలంలో టీఎంటీఆర్‌పీఎస్ 29వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా జెండా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మండల ఇంచార్జ్ కుమ్మరికుంట్ల గణేష్, మండల అధ్యక్షులు మందుల పరుశరాములు, మండల మాజీ అధ్యక్షుడు మేడిశ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి కదిరి నవీన్, మాజీ మండల అధ్యక్షుడు పంది రవీందర్, సీనియర్ నాయకులు సుంచు పరమేష్, గట్టు శంకర్, కార్యవర్గ సభ్యులు కదిరే శివకుమార్, ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు గంగారపు చంద్రయ్య, పోలేపాక జిల్లా మహిళా అధ్యక్షురాలు సుశీల, కార్యవర్గ సభ్యులు పల్లెర్ల కిష్టయ్య, తదితరులు పాల్గొన్నారు.



## బీఆర్ఎస్‌లో భారీ చేరికలు

**మోత్కూరు, ప్రభాతవార్త :**



మోత్కూరు పట్టణంలో కాంగ్రెస్, బీజేపీ పార్టీల నుండి సీహెచ్. నరేష్, శ్రీకాంత్, యాకన్న, కిరణ్, కనకయ్య వారితో పాటు పలువురు నాయకులు బీఆర్ఎస్ పార్టీ చేస్తున్న అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలకు ఆకర్షితులై శుక్రవారం తుంగతుర్తి శాసనసభ్యులు డా.గాధరి కిషోర్‌కుమార్ సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలోకి చేరారు. నూతనంగా బీఆర్ఎస్ పార్టీలోకి చేరిన వారిని గులాబీ కండువాలు కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు.

యాదాద్రి భువనగిరి వార్త

## నూతన గ్రామపంచాయతీ భవన నిర్మాణానికి పాలకవర్గం ఆమోదం

**తుర్కపల్లి, ప్రభాతవార్త :**



తుర్కపల్లి మండలం ముఖ్యమంత్రి దత్తత గ్రామమైన వాసాలమర్రిలో నతూన గ్రామపంచాయతీ భవన నిర్మాణానికి గ్రామ పాలకవర్గం ఆమోదం తెలిపారు. శుక్రవారం గ్రామపంచాయతీ కార్యాలయంలో గ్రామసభను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ పోగుల ఆంజనేయులు మాట్లాడుతూ .. గ్రామ అభివృద్ధిలో భాగంగా నూతన గ్రామపంచాయతీ నిర్మాణానికి గ్రామంలో గల 541 సర్వే నెంబర్లు గ్రామపంచాయతీ భవనాన్ని ఆఫీసర్, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ జినుకల శ్యాంసుందర్, జిల్లా పంచాయతీ అధికారిని సునంద, డిఎల్‌పీవో యాదగిరి, ఎంపీడీవో మానే ఉమాదేవి, ఎంపీవో వెంకటేశ్వర్లు, ఉపసర్పంచ్ పలుగుల మధు, వార్డు సభ్యులు మెరుగు సతీష్, బొల్లారం రవి, వసంత, స్వప్న, రాణి, అనురాధ, మహాలక్ష్మి, ఇంచార్జ్ పంచాయతీ కార్యదర్శి శైలజ, కారోబార్ ప్రశాంత్, తదితరులు పాల్గొన్నారు.

## ఇంటింటికి మొక్కల పంపిణీ కార్యక్రమం

**తుర్కపల్లి, ప్రభాతవార్త :**



తుర్కపల్లి మండలం దత్తాయపల్లి గ్రామంలో ఇంటింటికి మొక్కల పంపిణీ కార్యక్రమాన్ని శుక్రవారం సర్పంచ్ వెన్నకూచి రామ్మోహన్‌శర్మ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ .. పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి, నేటి భవిష్యత్తు తరాలకు మంచి వాతావరణాన్ని అందించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ గిద్దె కరుణాకర్, కార్యదర్శి నరసింహా, ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్ స్వామి, గ్రామపంచాయతీ సిబ్బంది, గ్రామప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

## కొరటికల్ గ్రామంలో ఆరుట్ల ఫౌండేషన్ వారి చేతులకర్రల పంపిణీ

**ఆత్మకూరు(ఎం), ప్రభాతవార్త :**
యాదాద్రి భువనగిరి జిల్లా ఆరుట్ల కమలాదేవి రామచంద్రారెడ్డి మనుమరాజు మమత వృద్ధులకు చేతి కర్రలు పంపిణీ చేశారు. గ్రామసర్పంచ్ కోల సత్తయ్యగౌడ్, ఉపసర్పంచ్ చౌరబోయిన స్వామియాదవ్, కో.ఆప్షన్ సభ్యులు కుమ్మరికుంట్ల గణేష్, టీఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు నరుకుడు బిందెల సైదులు, శామకూర నారాయ ణముదిరాజ్, ఖమ్మంపాటి స్వామిగౌడ్, కోల కిష్టయ్యగౌడ్, జోగు రామచంద్రయ్య, నరుకుడు బిందెల అంజయ్య, బూషి యాదయ్య, చామకూర ఉపేందర్‌ముదిరాజ్, బొంత నర్సయ్య, చిన్నం బుచ్చయ్య, కొమిరెల్లి చంద్రారెడ్డి, సున్నోజు పాండరి, కట్టేకోల శ్రీను, పెద్ది బాలనర్సమ్మ, మంచు లక్ష్మమ్మ, జోగు శివ్వమ్మ, బస్వ నర్సమ్మ, శ్రీరాముల వీరమ్మ, ఆటిపాముల సత్తమ్మ, గ్రామపంచాయతీ తదితరులు పాల్గొన్నారు.



# తెలంగాణ విభజన చట్టాలు అమలు చేయని మోడీ పర్యటన సిగ్గుచేటు

## - సిపిఐ ఆధ్వర్యంలో దిష్టిబొమ్మ దగ్ధం

నల్లగొండటౌన్ జూలై 7 ప్రభాతవార్త

తెలంగాణ విభజన చట్టాల హామీలు చేయకుండా తెలంగాణ రాష్ట్రంలో ప్రధాని మోడీ పర్యటించడం సిగ్గుచేటనిసిపిఐ జిల్లా కార్యదర్శి నెల్లికంటి సత్యం విమర్శించారు. ప్రధాన మంత్రి మోడీ తెలంగాణ రాకకు ముందస్తుగా సిపిఐ రాష్ట్ర నాయకులను అరెస్ట్ చేయడాన్ని నిరసిస్తూ సిపిఐ ఆధ్వర్యంలో శుక్రవారం సుభాష్ విగ్రహం సెంటర్లో మోడీ దిష్టిబొమ్మను దగ్ధం చేసి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి నెల్లికంటి సత్యం మాట్లాడుతూ పభుత్వరంగ సంస్థలను ముఖ్యంగా సింగరేణిని ప్రైవేటీకరణ చేస్తూ తెలంగాణ, ఆంధ్ర విడిపోయినపుడు చట్టంలో రూపొందించిన బయ్యారంలో ఉక్కు ఫ్యాక్టరీ, గిరిజన యూనివర్సిటీని నెలకొల్పడంలో నిర్లక్ష్యం చేశారని ఆరోపించారు. తెలంగాణలో పాలమూరు, రంగారెడ్డి ప్రాజెక్టులకు జాతీయ హోదా ఇవ్వకుండా కృష్ణానదిలోతెలంగాణ వాటా తేల్చకుండా అనేక రకాలుగా తెలంగాణ రాష్ట్ర ప్రయోజనాలను దెబ్బతీస్తున్న నరేంద్ర మోడీ తెలంగాణకు రావడం సిగ్గుచేటన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి టి.వెంకటేశ్వర్లు, ఏఐఎస్ఎఫ్ జిల్లా, రాష్ట్ర ఉపాధ్యక్షులు బరిగెల వెంకటేష్, సిపిఐ పట్టణ కార్యదర్శి గాదెపాక రమేష్, లెనిన్, జల్లా యాదయ్య,ముండ్ల సత్యాలు, మదర్, పండిరి, యూసుఫ్, జామిర్, మల్లయ్య, కరీం, యాదగిరి, రమేష్ తదితరులుపాల్గొన్నారు.



# వర్షాలు కురవాలని బొడ్రాయికి నీళ్లు

మోతె, జూలై 7, ప్రభాతవార్త:



వర్షాకాలం ప్రారంభమైన నెల రోజులు కావస్తున్న నేటికి సరైన వర్షం కురవకపోవడంతో శుక్రవారం మండల కేంద్రంలో మహిళలు గ్రామ దేవతలకు నీళ్లు సమర్పించారు. గ్రామ దేవతలైన బొడ్రాయికి పోతురాజుకి 101 బిందెల నీళ్లు పోశారు. వర్షాలు కురవాలని మహిళలు గ్రామ దేవతలను వేడుకున్నారు.

# వచ్చే ఎన్నికలలో రాష్ట్రంలో ఎగిరేది కాంగ్రెస్ జెండా

మునుగోడు జూలై 7 ప్రభాతవార్త



వచ్చే సార్వత్రిక ఎన్నికలలో రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరడం ఖాయమని టిపిసిసి ప్రధాన కార్యదర్శి చల్లమల్ల కృష్ణారెడ్డి అన్నారు. శుక్రవారం కోతులారం గ్రామానికి చెందిన బిజెపి పార్టీ యువ నాయకుడు గుర్జ హరికృష్ణ కాంగ్రెస్‌పార్టీలో చేరారు. ఆయనను చలమల్ల కృష్ణారెడ్డి కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా చలమల మాట్లాడుతూ ఘర్ వాపసి కార్యక్రమం ద్వారా పార్టీ విడిచిన వారంతా తిరిగి పార్టీలోచేరాలని విజ్ఞప్తి చేశారు. యువత కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం తమవంతు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మునుగోడు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సురిగి నర్సింహ, మండలనాయకులు కందుల సూర్యప్రకాశ్, బొమ్మగాని అనిల్, జాల చందుయాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# కులం పేరు పెట్టుకొని ఆత్మగౌరవాన్ని నిలుపుకునేలా చేసింది ఎమ్మార్పీఎస్

## ఘనంగా ఎమ్మార్పీఎస్ 29వ ఆవిర్భావ దినోత్సవం

నల్లగొండటౌన్ జూలై 7 ప్రభాతవార్త

కులం పేరు చెప్పుకోవడానికి సిగ్గుపడే దళిత గిరిజన బహుజన జాతులు తమ పేరు చివరన కులం పేరు పెట్టుకొని ఆత్మగౌరవాన్ని నిలుపుకునేలా చేసింది ఎమ్మార్పీఎస్ ఉద్యమమేనని ఎంఎస్పి నల్లగొండ నియోజకవర్గ ఇంఛార్జ్ బకరం శ్రీనివాస్ మాదిగ, ఉద్యోగుల సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ మల్లెపాక వెంకన్న మాదిగ, జిల్లా అధ్యక్షులు లంకెపల్లి నగేష్ మాదిగ, ఎంఎస్పి నల్లగొండ మండల ఇంఛార్జ్ బొజ్జ దేవయ్య మాదిగలు అన్నారు. ఆసంఘం 29వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా శుక్రవారం నల్లగొండ పట్టణంలోని గొల్లగూడ, 14వ వార్డు మర్రిగూడలో ఆ సంఘం జాతీయ జెండాను ఎగురవేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎస్సీల రిజర్వేషన్లు, ఎబి సి డిల వర్గీకరణ కోసం ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లోని ప్రకాశం జిల్లా ఈదుముడి గ్రామంలో ఏర్పడిన ఎమ్మార్పీఎస్ ఉద్యమాన్ని విస్తరింపజేసి వర్గీకరణతోపాటు సామాజిక ఉద్యమాన్ని నిర్మించారన్నారు. ఏ రాష్ట్రంలో లేనివిధంగా ప్రభుత్వ పథకాలైన ఆరోగ్యశ్రీ, వికలాంగులు, వృద్ధులు, వితంతువులకు పెన్షన్, ఎస్సీ, ఎస్టీ అట్రాసిటి చట్టానిపరిరక్షించుకోవడం కోసం అనేక పోరాటాలు చేసి విజయాలు సాధించారని గుర్తు చేశారు. మందకృష్ణ మాదిగ నాయకత్వం ద్వారానే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల మెడలు వంచైనా ఎస్సీల ఎబిసిడి వర్గీకరణను సాధించుకుంటామన్నారు. ఇప్పటికైనా బిజెపి పార్టీ ఇచ్చిన మాటకు కట్టుబడి ఎస్సీల ఎబిసిడి వర్గీకరణను అమలు చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం మంద కృష్ణ మాదిగ జన్మదిన వేడుకలను కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కురుపాటి కమలమ్మ, పెరిక శ్రీనివాసులు, కొత్త వెంకన్న, కత్తుల మారయ్య, దుబ్బ సత్యనారాయణ,మాసారం వెంకన్న, బొజ్జ నాగరాజు, తొరకొప్పుల రాజు, బొజ్జ శంకరయ్య, యాదయ్య, రేపంగి చంటి, మల్లెపాక రాంబాబు, బొజ్జ నాగయ్య, బొజ్జ లింగస్వామి, కొప్పోలు వెంకన్న, బీపంగి అర్జున్, చిలుముల ప్రభాకర్, బాగిడి స్వప్న, చిలుముల జలంధర్, అశోక్, కత్తుల యాదగిరి, పరమేష్, గిరి, జయకుమార్, పేర్ల లింగస్వామి, నారపాక శేషగిరి, ప్రసాద్, రవి, ఎల్లేష్, నరేందర్, శ్రీను, ఎమ్మార్పీఎస్, ఎంఎస్పీ అనుబంధ సంఘాల నాయకులుపాల్గొన్నారు.



# బిసి సంక్షేమ సంఘం సమావేశం

మునుగోడు జూలై 7 ప్రభాతవార్త



బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులుగా మునుగోడు మండలకేంద్రానికి చెందిన మాదగోని నరేందర్‌గౌడ్‌ను నియమించినట్లు బిసి సంక్షేమసంఘం రాష్ట్ర అధ్యక్షులు గండిచెర్వు వెంకన్నగౌడ్ నియామకపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు వెంకన్నగౌడ్ మాట్లాడుతూ బిసిల సమస్యలపై నిరంతరం పోరాడాలని, బిసిలకు చట్టసభలలో రిజర్వేషన్లు కల్పించేంత వరకు పోరాటం చేయాలన్నారు. నూతనంగా ఎన్నికైన బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు మాదగోని నరేందర్‌గౌడ్ మాట్లాడుతూ నాపై నమ్మకంతో రాష్ట్రఉపాధ్యక్షులుగా నియమించినందుకు బిసిల సమస్యలపై నిరంతరం పోరాటం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలోబిసి యువజన సంఘం జిల్లా అధ్యక్షుడు నేరటి మల్లేష్ యాదవ్, బిసి విద్యార్థిసంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ చామకూరి లింగస్వామి, అశోక్‌స్వామి, భాస్కర్, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# గ్రామపంచాయితీ సిబ్బంది న్యాయమైన డిమాండ్లనుప్రభుత్వం పరిష్కరించాలి

మఠంపల్లి జూలై 7 ప్రభాతవార్త

గ్రామపంచాయితీ సిబ్బంది న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని సిఐటియు నాయకులుసయ్యద్‌రన్‌మియా అన్నారు. శుక్రవారం మండలకేంద్రంలో గ్రామపంచాయితి సిబ్బంది ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సమ్మెకు సంఘీభావం తెలిపారు. సిబ్బంది రెండవరోజైన శుక్రవారం వంట వార్పు కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో ఆయన పాల్గొని అనంతరం మాట్లాడుతూ ప్రభుత్వం గ్రామపంచాయితీ సిబ్బంది అందరినీ వెంటనే పర్మినెంట్ చేయాలని, కనీస వేతనాలు, న్యాయబద్ధమైన డిమాండ్లను ప్రభుత్వం తీర్చే వరకు సిబ్బందికితోడుగా ఉంటామని ఆయన అన్నారు. మండలకేంద్రంలో అన్ని గ్రామపంచాయితీలలో పని చేస్తున్న కాంట్రాక్ట్ కార్మికులు సమ్మెలో పాల్గొనితమ న్యాయమైన డిమాండ్లను పరిష్కరించేంత వరకు సమ్మె కొనసాగిస్తామని వారన్నారు. ఈ కార్యక్రమంలో ఇంటి రవి, మైసయ్య, మోతీలాల్, దేవదానం, గురవారెడ్డి, వీరస్వామి, హమీద్, సైదానాయక్, మారతమ్మ, సామ్రాజ్యం , లక్ష్మి, చైతన్య, సైదమ్మ తదితరులు పాల్గొన్నారు.



# గ్రామ పంచాయితీ సిబ్బంది డిమాండ్లను నెరవేర్చాలి

నార్కట్‌పల్లి, జూలై 7 ప్రభాతవార్త



గ్రామపంచాయితీ సిబ్బంది తమ న్యాయపరమైే డిమాండ్లను చేపట్టిన నిరవధిక సమ్మె రెండవరోజుకు చేరుకుంది.వారి డిమాండ్లను వెంటనే తీర్చాలని జిల్లా జేఏసి ఛైర్మన్ చిన్నపాక లక్ష్మీనారాయణ ప్రభుత్వాన్ని కోరారు. మండల కేంద్రంలోని ఎంపి డిఓ కార్యాలయంలో ముందు సమ్మె నిర్వహిస్తున్న కార్మికులకు మద్దతు తెలిపి మాట్లాడారు.కనీస వేతనం, జీఓ 51 రద్దు, సహాయ కార్యదర్శి నియామకాలు, సిబ్బందిని రెగ్యులర్ చేయడం, ప్రమాద భీమా కల్పించడం వంటి కార్మికుల న్యాయపరమైన హక్కులను ప్రభుత్వం ఆమోదించి అమలు చేయాలని కోరారు. సిపిఐ మండల కార్యదర్శి పెండ్యాల శంకర్, వెంపటి శ్రీను, లొడంగి శ్రవణ్ కుమార్, సిఐటియు కార్యదర్శి బయ్యన్న, జిల్లా జేఏసి కలివేరు కొండా వెంకటయ్య, సిఐటియు జిల్లా అధ్యక్షుడు నరసింహ, మంద ఎల్లయ్య , చిక్కుల రమేష్, నరసింహ, సునీత , ఎండిషకీల్, శివ, శంకరప్ప, బెచ్చి రాములు తదితరులు పాల్గొన్నారు.

# భూనిర్వాసితులకు చెక్కుల పంపిణీ

నార్కట్‌పల్లి, జూలై 7 ప్రభాతవార్త



ఉదయ సముద్రం లిఫ్ట్ ఇరిగేషన్ స్కీమ్ కాలువ తవ్వకాల్లో భూమి కోల్పోతున్న 20 మంది ఔరవాణి, బ్రాహ్మణ వెల్లెంల, యల్లారెడ్డిగూడెం గ్రామ రైతులకు చెక్కుల పంపిణీ కార్యక్రమాన్ని శుక్రవారం నార్కట్‌పల్లి తహశీల్దార్ కార్యాలయంలో అందజేశారు. గర్దవార్, రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు మంచి భవిష్యత్తును అందించాలి

నార్కట్‌పల్లి, జూలై 7 ప్రభాతవార్త

ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించి వారి భవిష్యత్తును తీర్చిదిద్దాలని విశ్రాంత ఉపాధ్యాయులు రాధారపు భిక్షపతి అన్నారు.గురువారం పట్టణంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల (సత్రంబడి)కి అదనపు విద్యా వాలంటీర్ల గౌవ వేతనంకై తన వంతు సహకారంగా రూ.5000ను విరాళంగా అందజేశారు.ఆయన చేసిన దాతృత్వానికి పాఠశాల ప్రధానోపాధ్యాయులు , ఎస్ఎంసి ఛైర్మన్, విద్యార్థుల తల్లిదండ్రులు, పాఠశాల సిబ్బంది తరపున కృతజ్ఞతలు తెలిపారు.

# మున్సిపల్ వైస్ ఛైర్మన్‌పై అవిశ్వాస తీర్మానం

హుజూర్‌నగర్‌టౌన్ జూలై 7 ప్రభాతవార్త



హుజూర్‌నగర్ మున్సిపాల్టీలో అవిశ్వాస తీర్మానం ప్రవేశపెట్టారు. వైస్ ఛైర్మన్ జక్కుల నాగేశ్వరరావుపై అధికార పార్టీకి చెందిన మెజార్టీ కౌన్సిలర్లు, ప్రతిపక్ష కౌన్సిలర్ అవిశ్వాస తీర్మానం ప్రవేశపెట్టేందుకు సంతకాలు చేసి జాయింట్ కలెక్టర్‌కు అందజేశారు. అధికార దుర్వినియోగం, పాలకవర్గాన్ని తప్పుదోవ పట్టించడం వంటి ఆరోపణలతో వైస్ ఛైర్మన్‌పై అవిశ్వాస తీర్మానం ప్రవేశపెడుతున్న కౌన్సిలర్లు పేర్కొన్నారు.

# ముఖ్యమంత్రి సహాయనిధి పేదలకు వరం

### ముఖ్యమంత్రి సహాయనిధి పేదలకు వరం

### - సంక్షేమ పథకాల అమలులో తెలంగాణ నెంబర్ I

హుజూర్‌నగర్‌టౌన్ జూలై 7 (ప్రభాతవార్త)

ఆపదలో ఉన్న నిరుపేదలకు ముఖ్యమంత్రి సహాయనిధి వరమని హుజూర్‌నగర్ శాసనసభ్యులు శానంపూడి సైదిరెడ్డి అన్నారు. శుక్రవారం పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో గరిడేపల్లి మండలం కీతవారిగూడెంకు చెందిన చెన్నగాని సుజాత మంజూరైన రూ.20 వేలు, కడప వెంకయ్యకు మంజూరైన రూ.20వేలు, అదే గ్రామానికి చెందిన కీత రామనర్సమ్మకు మంజూరైన రూ.20వేలను సిఎం సహాయ నిధి నుండి చికిత్స కొరకు మంజూరైన చెక్కులను బాధితులకు ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆపద సమయంలో వైద్య ఖర్చుల కోసం బాధిత కుటుంబాలకు సిఎం కెసిఆర్ అందజేస్తున్న సహాయాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. సిఎం సహాయ నిధి ద్వారా రాష్ట్రవ్యాప్తంగా వేలాది మంది నిరుపేదల ప్రాణాలు నిలబడ్డాయన్నారు. ప్రాణాపాయ స్థితిలో ఉన్న బాధితులను కాపాడేందుకు ప్రభుత్వం సిఎం సహాయనిధి కింద చికిత్స కోసం ఆర్థిక సహాయం అందజేస్తుందని తెలిపారు. ప్రమాదవశాత్తు గాయపడిన వారు కార్పోరేట్ ఆస్పత్రుల్లో వైద్య సేవలను పొందేందుకు ప్రభుత్వం ఆర్థిక సహాయం అందజేస్తుందన్నారు. పార్టీలకతీతంగా ప్రభుత్వం సిఎం సహాయనిధి చెక్కులు అందజేస్తుందన్నారు. ఈ కార్య క్రమంలో మాజీ జడ్పిటిసి పెండెం శ్రీనివాస్‌గౌడ్, హుజూర్‌నగర్ మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ కడియం వెంకటరెడ్డి, సర్పంచ్ కీత జ్యోతిరామారావు, మార్కెట్ కమిటీ డైరెక్టర్ పిడమర్తి అంజి, బందారు భిక్షం తదితరులున్నారు.



## మధ్యాహ్న భోజన కార్మికులకు పెంచిన పెండింగ్ వేతన బకాయిలు విడుదల చేయాలి

నేరేడుచర్లటౌన్ జూలై 7 (ప్రభాతవార్త)

ప్రభుత్వ పాఠశాలల్లో పని చేస్తున్న మధ్యాహ్న భోజన కార్మికులకు ప్రభుత్వం పెంచిన వేతనాలను వెంటనే విడుదల చేయాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు, తెలంగాణ వ్యవసాయ కార్మికసంఘం సూర్యపేట జిల్లా ప్రధాన కార్యదర్శి ధూళిపాళ ధనుంజయనాయుడు శుక్రవారం కోరారు. మధ్యాహ్న భోజన కార్మికులకు రూ.2వేలు పెంచుతున్నట్లు ముఖ్యమంత్రి అసెంబ్లీలో ప్రకటించినందున వెంటనే పెంచిన పెండింగ్ బిల్లులను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఇప్పటి వరకు కేవలం రూ.1,000ల వేతనంగా సంవత్సరాల తరబడి పని చేస్తున్నారని కనీసం వంట బిల్లులు కూడా సక్రమంగా చెల్లించడం లేదని, అధిక వడ్డీలకు అప్పులు తెచ్చి పిల్లలకు వండిపెడుతున్నారని తెలిపారు. మధ్యాహ్న భోజనానికి అవసరం అయ్యే వంట గ్యాస్‌ను ప్రభుత్వం సరఫరా చేయాలని, డ్రస్ కోడ్ ఏర్పాటు చేసి చేనేత చీరెలు అందించాలని, పెరిగిన ధరలకు అనుగుణంగా మెస్ ఛార్జీలు పెంచాలని, ఉద్యోగ భద్రత కల్పించి ప్రమాద బీమా సౌకర్యం ఏర్పాటు చేయాలని కోరారు.

# గ్రామపంచాయితీ ఉద్యోగులను రెగ్యులర్ చేయాలి

### - ఎంపిపి కొట్టె పద్మసైదేశ్వరరావు

మేళ్ళచెరువు జూలై 7 (ప్రభాతవార్త)

స్థానిక మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో శుక్రవారం గ్రామపంచాయతీ సిబ్బంది, పారిశుద్ధ్య కార్మికులు రెండవరోజు శిబిరంను కొనసాగించారు. ఎంపిపి కొట్టె పద్మసైదేశ్వరరావు సమ్మె శిబిరంలో పాల్గొని మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా ఎంపిపి మాట్లాడుతూ గ్రామ పంచాయితీలలో వివిధ స్థాయిలలో పని చేస్తున్న సిబ్బందిని, పారిశుద్ధ్య కార్మికులను అందరినీ వెంటనే రెగ్యులర్ చేయాలని, పారిశుద్ధ్య కార్మికులకు కనీస వేతనం రూ.25వేలు ఇవ్వాలని, గ్రామపంచాయితీలలో పని చేసే ప్రతి ఒక్కరిని ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి ప్రభుత్వ ఉద్యోగులకు ఇస్తున్న అన్ని సదుపాయాలను కల్పించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. సమ్మె శిబిరంలో సిపిఎం బాధ్యులు పాల్గొని మద్దతు తెలిపారు, ఓజో ఫౌండేషన్ సభ్యులు పాల్గొని మద్దతు తెలిపారు. ఈ సమ్మె శిబిరంలో వట్టెపు సైదులు, అన్నెపంగు వెంకటేశ్వర్లు, పసుపులేటి మల్లికార్జున్‌రావు, జనిగె వెంకటేశ్వర్లు, సంకూరు శ్రీనివాసరావు, సాదా వెంకన్న, కేతవరపు సైదులు, చలమల వెంకటేశ్వర్లు, భూక్య సైదా, మోషయ్య, వీరయ్య, కాశీనాథం, కోటయ్య, నాగిరెడ్డి, నాగేశ్వరరావు, భూలక్ష్మి, దేవకర్ణ, వనిత, రాణి, జ్యోతి, మరియమ్మతోపాటు అని గ్రామపంచాయితీల సిబ్బంది అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## నిరుపేదలకు సేవ చేయటమే ప్రధాన ఆశయం

మేళ్ళచెరువు జూలై 7 (ప్రభాతవార్త)

మండలకేంద్రమైన మేళ్ళచెరువులో శుక్రవారం శ్రీరామదూత ఛారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిరుపేద కుటుంబాలకు వస్త్రదానం చేశారు. ఈ సందర్భంగా ట్రస్ట్ సభ్యులు మాట్లాడుతూ నిరుపేద కుటుంబాలకు అనేక విధాలుగా సేవలు అందించడమే ట్రస్ట్ ప్రధాన ఆశయమని అన్నారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు శ్రీదేవి, అన్నపూర్ణ, రజిని, సుజాత, మల్లేశ్వరితో పాటు పలువురు సభ్యులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



## గ్రామపంచాయితీ కార్మికుల సమస్యలను పరిష్కరించాలి

నేరేడుచర్లటౌన్ జూలై 7 (ప్రభాతవార్త)

గ్రామ పంచాయితీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని సిఐటియు మండల కన్వీనర్ నీలా రామ్మూర్తి డిమాండ్ చేశారు. శుక్రవారం నేరేడుచర్ల మండల పరిషత్ కార్యాలయం ముందు గ్రామ పంచాయితీ కార్మికులు చేపట్టిన సమ్మెను ఉద్దేశించి మాట్లాడుతూ జివో.నెం.51ని తీసుకువచ్చి మల్టీపర్పస్ వర్కర్ విధానాన్ని అమలు చేస్తుందన్నారు. దీనిని పూర్తిగా సవరించాలని డిమాండ్ చేశారు. గ్రామాలలో చెత్త చెదారం, జంతు కళేబరాలు, కుళ్ళిపోయిన శవాలు తొలగిస్తూ, మురికి కాలువలను శుభ్రం చేస్తూ జీవితాతం వెట్టిచాకిరి చేస్తున్న గ్రామపంచాయితీ కార్మికులకు కనీస వేతనం నెలకు రూ.21 వేలు ఇవ్వాలని కోరారు. ప్రభుత్వ ఉద్యోగులుగా పర్మినెంట్ చేసి ఆరోగ్య భద్రత కల్పించాలన్నారు.






## దేవాలయ భూములను పరిరక్షించాలి



హుజూర్‌నగర్‌టౌన్ జూలై 7 (ప్రభాతవార్త)

దేవాలయాలకు చెందిన వ్యవసాయ భూములను పరిరక్షించి ఆలయాలను అభివృద్ధి చేయటమే ప్రభుత్వ లక్ష్యమనిదేవాదాయశాఖ ప్రధాన కార్యాలయం భూముల సంరక్షణ అధికారిణి సునీత, ఉమ్మడి నల్లగొండ జిల్లా సహాయ కమీషనర్ మహేంద్రకుమార్ అన్నారు. శుక్రవారం స్థానిక వేణుగోపాల సీతారామచంద్రస్వామి దేవాలయాన్ని సందర్శించి కార్యాలయ రికార్డులను పరిశీలించారు. అన్యాక్రాంతమైన శ్రీవేణుగోపాలస్వామి దేవాలయ భూముల విషయమై ధర్మకర్తలను విచారించి ఆట్టి భూములపై కమీషనర్‌కు నివేదిక అందజేస్తామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో గుజ్జుల కొండారెడ్డి, అర్చకులు, స్థానాచార్యులు, సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా మార్కెట్ కమిటి చైర్మన్ శ్రీధర్ జన్మదిన వేడుకలు



నేరేడుచర్లటౌన్ జూలై 7 (ప్రభాతవార్త)

నేరేడుచర్ల మార్కెట్ కమిటీ చైర్మన్ నాగండ్ల శ్రీధర్ జన్మదిన వేడుకలు శుక్రవారం స్థానిక మార్కెట్ కమిటీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి పలువురు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ చందమళ్ల జయబాబు, వైస్ చైర్మన్ చల్లా శ్రీలతారెడ్డి, పట్టణ ప్రధాన కార్యదర్శి చిత్తలూరి పెద సైదులు, బిఆర్ఎస్ పార్టీ నాయకులు కుంకు శ్రీనివాసరావు, కొణతం ఆదిరెడ్డి, ఆకారపు వెంకటేశ్వర్లు, టి.శ్రీకాంత్, ఇంజమూరి రాములు, ఇంజమూరి మల్లయ్య, గోపగాని మారయ్యగౌడ్, వెంకటరెడ్డి, ప్రసాద్, ఇంజమూరి రాజేష్, గంట సైదులు, చిట్యాల శ్రీను, నక్క రమాదేవి, శ్రీకాంత్, నక్క గిరి, కొమరాజు వెంకట్,మార్కెట్ కమిటీ డైరెక్టర్లు షేక్ ఇంతియాజ్, వజ్రం సత్యనారాయణ, పోలిశెట్టి శ్రీను, ఇంజమూరి శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాల విద్యార్థులకు బ్యాగుల పంపిణీ

నేరేడుచర్లటౌన్ జూలై 7 (ప్రభాతవార్త)

నేరేడుచర్ల మున్సిపాల్టీపరిధిలో చింతబండలోని ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు దివంగత బిఆర్ఎస్ పార్టీ నాయకులు షేక్ గౌస్ కుమారుడు షేక్ ఇంతియాజ్ 50 స్కూల్ బ్యాగులను శుక్రవారం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో షేక్ ఇసాక్, చింతలచెరువు సైదులు, ఉదయ్, తలారి సతీష్, రామగాని సతీష్, సోహెల్, సందీప్ తదితరులు పాల్గొన్నారు.

## దళిత సంక్షేమంతోనే దేశాభివృద్ధి

దేవరకొండ,7జూలై,(ప్రభావార్త):
దళిత సంక్షేమంతోనే దేశాభివృద్ధి అని దేవరకొండ శాసన సభ్యులు,బిఆర్ఎస్ పార్టీ జిల్లాఅధ్యక్షులు రమావత్ రవీంద్ర నాయక్ అన్నారు.శుక్రవారం టిఎస్ ఎంఆర్పిఎస్ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా దేవరకొండ పట్టణంలో నిర్వహించిన ర్యాలీలో ఆయన పాల్గొన్నారు. అనంతరం అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా రవీంద్రకుమార్ మాట్లాడుతూ వలస ఆపిన దళితబంధు వారి కుటుంబాలలో సరికొత్త కాంతులు వెలిగాయని అన్నారు.అంబేద్కర్ ఆశయాలకు ప్రతిరూపం కెసిఆర్ అని,75ఏండ్ల స్వాతంత్ర్యంలో దళితులకు ఒరిగింది శూన్యంఅని, తెలంగాణలో 9ఏళ్ల పాలనలోనే వందేళ్ల తెలంగాణ సంక్షేమం జరిగిందన్నారు.,దళితులతోనే సంక్షేమంతోనే దేశాభివృద్ధి అని, వారి సంక్షేమానికి ప్రభుత్వం కృషి చేస్తుందని అన్నారు.బిఆర్ఎస్‌తోనే దళితుల అభ్యున్నతి సాధ్యంఅని, వారి జీవితాలలో వెలుగులు నింపాలనే సంకల్పంతో దళిత బంధు పథకం అమలు చేయడం జరిగిందని అన్నారు.బడుగు బలహీన వర్గాలసంక్షేమం కోసం ప్రభుత్వం ఎన్నో పథకాలు అమలు



చేస్తుందని అన్నారు. డాక్టర్ బిఆర్ అంబేద్కర్ ఆశయ సాధనకోసం ముఖ్యమంత్రి కెసిఆర్ కృషి చేస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటిసి సలహాదారు మారుపాకుల సురేష్ గౌడ్, పిఏసిఎస్ చైర్మన్ పల్లా ప్రవీణ్ రెడ్డి, వైస్ ఎంపిపి చింతపల్లి సుభాష్, టిఎస్ ఎమ్మార్పిఎస్, నాయకులు ముదిగొండ ఏలేష్, ఎర్ర యాదగిరి,విజయమారి రవి,మద్దిమడుగు కర్ణయ్య, గోవర్ధన్, సైదులు, జగన్,తదితరులు పాల్గొన్నారు.

## ఏడుకొండలు మృతి పట్ల సంతాపం

నార్కట్‌పల్లి, జూలై 7 ప్రభాతవార్త



మండలంలోని చెర్వుగుట్ట గ్రామానికి చెందిన రేగట్టె ఆనంద్ అల్లుడు కట్ట ఏడుకొండలు అనారోగ్యంతో మృతి చెందగా ఆయన మృతదేహానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు ఎంపిటిసి మేకల రాజిరెడ్డి మరియు గ్రామ ముఖ్యులు.వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు.నివాళులు అర్పించిన వారిలో కోఆప్షన్ సభ్యులు కమ్మంపాటి వెంకటయ్య, వార్డు సభ్యులు బాలం పద్మ భిక్షం, గాదరి రాంబాబు, ముఖ్య నాయకులు రేగట్టె వెంకట్ రెడ్డి, దొడ్డి యాదయ్య, గోదల వెంకట్ రెడ్డి, మేకల కరుణాకర్ రెడ్డి, పానగట్టు శంకర్ తదితరులు ఉన్నారు.

# గ్రామ పంచాయితీ కార్మికుల వేతనాలు పెంచాలి

చింతపల్లి,7జూలై,(ప్రభావార్త):
గ్రామ పంచాయితీ కార్మికుల వేతనాలు పెంచాలని ఏఐటియుసి జిల్లా కార్యదర్శి నూనె వెంకటేశ్వర్లు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గ్రామ పంచాయితీ కార్మికుల వేతనాలు పెంచాలని,ఇతర సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ జెఏసి రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు ఏఐటియుసి ఆధ్వర్యంలో చింతపల్లి మండల యండివో కార్యాలయం ముందు రెండో రోజు సమ్మె కొనసాగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కనీసవేతనం 19వేలు, స్వీపర్లకు 15,600లు,మల్టీ పర్పస్ విధానం రద్దుచేయాలని,ప్రమాదభీమా,పిఎఫ్, ఈఎస్ఐ వర్తింప జేయాలని,గుర్తింపుకార్డు ఇవ్వాలని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వ నాలుగు లేబర్‌కోడ్‌లు రద్దు చేయాలని, వారాంత,పండుగ, సెలవులు అమలు చేయాలని అన్నారు.అన్ని కార్మిక చట్టాలు వర్తింపజేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ డివిజన్ ఆర్గనైజింగ్ కార్యదర్శి ఎస్‌కె.శంషొద్దిన్, జిల్లా నాయకులు వట్టికోట శ్రీకాంత్, గ్రామ పంచాయితీ




కార్మికులు తుప్పరి యాదయ్య,శ్రీశైలం,అంజయ్య, బిక్కమ్మ, నర్సమ్మ,లింగమ్మ, యాదమ్మ,భారతమ్మ, లక్ష్మమ్మ,జంగమ్మ, ఇస్తరయ్య, మల్లయ్య, తదితరులు పాల్గొన్నారు.

## మృతురాలి కుటుంబానికి బియ్యం అందజేత

తుర్కపల్లి, ప్రభాతవార్త :



తుర్కపల్లి మండలం దత్తాయపల్లి గ్రామానికి చెందిన ఎద్దు లక్ష్మి అనారోగ్యంతో మరణించగా వారి కుటుంబానికి మాధవరం నాగరాజు జ్ఞాపకార్థం ఆయన కుమారుడు మాధవరం కృష్ణయాదవ్ 50 కేజీల బియ్యాన్ని శుక్రవారం కుటుంబసభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో మాధవరం రాజయ్య, గొప్ప ప్రభాకర్‌రెడ్డి, గుండా ప్రభాకర్, వీసం రాజయ్య, ఎద్దు వీరస్వామి, ఎద్దు నర్సింహులు, ఎద్దు రవి, గుంటి ఆంజనేయులు, మంత్రి సాయికుమార్, గుజుక రామచంద్రం, పాల్గొన్నారు

# రాచకొండ ప్రాంతాన్ని టెంపుల్ సిటీగా అభివృద్ధి చేస్తాం

**రాచకొండ ప్రాచీన శివాలయాన్ని పున నిర్మిస్తాం**

**రూ.6 కోట్లతో శివాలయ పున నిర్మాణ పనులు ప్రారంభం**


సంస్థాన్‌నారాయణపురం, జూలై 7 ప్రభాతవార్త
రాచకొండ ప్రాంతంలోని ప్రాచీన దేవాలయాలు అన్నింటిని కలిపిప రాచకొండ ప్రాంతాన్ని టెంపుల్ సిటీగా అభివృద్ధి చేస్తామని మునుగోడు ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి అన్నారు. గత తొమ్మిదేళ్ల క్రితం గుప్త నిధుల తొవ్వకాల్లో బయటపడిన 8 అడుగుల శివలింగాన్ని రేచర్ల పద్మనాయ కుల కాలంలో నిర్మించిన ప్రాచీన శివాలయం శిధిలావస్థలో చేయడంతో తవ్వకాల్లో బయటి పడిన శివలింగంను శివాలయంలో ప్రతిష్టింపజేసి దేవాలయ పున నిర్మాణ పనులను శుక్రవారం ఎమ్మెల్యే ప్రభాకర్‌రెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించి పనులను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటిసి వీరమల్ల భానుమతి వెంకటేశంగౌడ్, సింగిల్‌విండో చైర్మన్ జక్కిడి జంగారెడ్డి,



వైస్ ఎంపిపి రాజు, బిఆర్ఎస్ మండల అధ్యక్షులు కత్తుల లక్ష్మయ్య, మన్నె ఇంద్రసేనారెడ్డి, పల్లె గోవర్ధన్‌రెడ్డి, శివరాత్రి సాగర్, బొడ్డుపలిల గాలయ్య, ప్రముఖ్‌రెడ్డి, రాచప్ప సమితి సభ్యులు బద్దుల కృష్ణ కుమార్, సూరపల్లి వెంకటేశం, శ్రీనివాసులు, సర్పంచులు కవిత, శ్రీను, గణేష్, ఎంపిటిసిలు భాస్కర్, మోత్యా నాయక్ తదితరులున్నారు.

# చండూరువాసికి బిలాస్‌పూర్‌లో మెడికల్ సీట్

చండూరు,7జూలై,(ప్రభావార్త):



చండూరు మండలానికి చెందిన వర్కాల పవన్‌కి ప్రముఖ ఏయిమ్స్ బిలాస్పూర్‌లో జర్నల్ సర్జన్ విభాగంలో మెడికల్ పిజి ఆల్ ఇండియా 1663 ర్యాంకు సాధించారు.ఈ సందర్భంగా స్థానిక మండల కేంద్రంలో విలేకరుల సమావేశంలో హైకోర్టు న్యాయవాదులు కంచర్ల నిషాంత్, బొమ్మరగోని కిరణ్‌లు పవన్‌ను ఘనంగా శాలువాతో సత్కరించి అభినందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పిజి మెడికల్ సీటు సాధించిన వర్కాల పవన్ చండూరు మండలవాసి కావడం గర్వకారణం అని,ఇంకా ఉన్నత విద్య అభ్యసించి రాష్ట్రానికి ,జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని వారు ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో తోటి మిత్రులు నిఖిల్, శ్రీకాంత్, ప్రవీణ్, హరి,శివ,పాల్గొన్నారు.

## రెండో రోజుకు చేరిన పంచాయతీ కార్మికుల దీక్షలు

చౌటుప్పల్, జూలై 7 ప్రభాతవార్త
జ్ుగ్రామ పంచాయతీ సిబ్బంది, కార్మికులు చేపట్టిన సమ్మె శిబిరం శుక్రవారం రెండో రోజుకు చేరాయి. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు ఎండి.పాషా మాట్లాడుతూ ప్రభుత్వం దొంగ వైఖరి వహిస్తూ కార్మికులకు విడదీయాలనే కుట్రతో ప్రభుత్వం మొండి వైఖరితో ముందుకు సాగుతుందన్నారు. ప్రభుత్వం తన వైఖరిని మార్చుకుని వారి సంక్షేమానికి పాటు



పడాలన్నారు. అర్హులైన వారిని పంచాయతీ కార్యదర్శు లుగా ని యమించాలన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు ఆదిమూలం నందీశ్వర్, బత్తుల దాసు, గుడ్డేటి పాపయ్య, ఎలువర్తి నర్సింహా తదితరులున్నారు.

## ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ వేడుకలు

చౌటుప్పల్, జూలై 7 ప్రభాతవార్త



చౌటుప్పల్‌లో ఎమ్మార్పీఎస్ 29వ ఆవిర్భావ వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. అదే విధంగా మంద కృష్ణ మాదిగ జన్మదిన వేడుకలను పురస్కరించుకుని కేక్ కట్ చేసి మిఠాయిలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు బోయ రామచంద్రం, బోయ లింగస్వామి, మేడి శంకర్, బొడ్డు శ్రావణ్‌కుమార్, బోదుల లింగస్వామి, బోదుల నరేష్, ఆరుట్ల లింగస్వామి, శ్రావణ్‌కుమార్, ఊదరి శ్యామ్‌సుందర్, శ్రీనివాస్, బోయ ఆండన్, బోయ అఖిల్, బోదుల గణేష్, రామచంద్రం తదితరులున్నారు.

## బీబీనగర్ మండల కాంగ్రెస్ అధ్యక్షునిగా సుర్కంటి సత్తిరెడ్డి

బీబీనగర్, జూలై 7 ప్రభాతవార్త
బీబీనగర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షునిగా సుర్కంటి సత్తిరెడ్డి నియమితులయ్యారు. ఈ మేరకు టి.పిసిసి అధ్యక్షులు రేవంత్‌రెడ్డి ఆదేశాల మేరకు డిసిసి అధ్యక్షులు కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి సుర్కంటి సత్తిరెడ్డిని నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. కాగా తనపై ఉంచిన



నమ్మకాన్ని వమ్ము చేయకుండా పార్టీ బలోపేతం కోసం పాటుప డతానన్నారు. తన ఎంపికకు సహకరించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు.

# భూ క్రమబద్ధీకరణ పనులను వేగవంతంగా పూర్తి చేయాలి

**–భూ పరిపాలన శాఖ ఛీఫ్ కమీషనర్ నవీన్ మిట్టల్**


**భువనగిరి, ప్రభాతవార్త :** భూ క్రమబద్ధీకరణ పనులను వేగవంతంగా పూర్తి చేయాలని రాష్ట్ర భూ పరిపాలన శాఖ ఛీఫ్ కమీషనర్ నవీన్ మిట్టల్ జిల్లా కలెక్టర్‌లకు సూచించారు. శుక్రవారం ఆయన జిల్లా కలెక్టర్‌లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జీవో 58,59,76,118 కింద భూ క్రమబద్ధీకరణ ధరణి కార్యక్రమాలపై సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ .. జీవో 59 కింద గతంలో వచ్చిన ధరఖాస్తులలో 10లక్షల కంటే అధికంగా చెల్లించాల్సిన ధరఖాస్తుదారులు ఇప్పటి వరకు చెల్లింపులు ప్రారంభించలేదని, వెంటనే వారికి నోటీసులు జారీ చేయాలని, అలాగే లక్ష లోపు చెల్లించాల్సిన ధరఖాస్తుదారులకు సైతం నోటీసులు జారీ చేసి త్వరితగిన చెల్లించేలా చర్యలు చేపట్టాలని పేర్కొన్నారు. జీవో 58 క్రింద లబ్ధిదారులకు పట్టాలను ఉచితంగా పంపిణీ చేసే కార్యక్రమంలో భాగంగా పెండింగ్ పనులను వెంటనే పూర్తి చేయాలని తెలిపారు. భూముల క్రమబద్ధీకరణ కటాఫ్ తేదీని 2 జూన్ 2020కు పొడిగిస్తూ జీవో 58,59,76 కింద ప్రభుత్వం మరో మారు స్వీకరించిన ధరఖాస్తులను క్షేత్రస్థాయిలో విచారించేందుకు బృందాలను ఏర్పాటు చేసి నెల రోజుల లోపు అర్హులను ఎంపిక చేయాలని, అలాగే జీవో 118 కింద పెండింగ్ ఉన్న ధరఖాస్తులు 15 రోజుల లోపు పూర్తి చేయాలని




అన్నారు. ధరణి కింద పెండింగ్‌లో ఉన్న ధరఖాస్తులను త్వరిత గతిన పరిష్కరించాలని సూచించారు. భూ సమస్యల పరిష్కారం కోసం ధరణిలో కొత్తగా ఐదు మ్యాడ్యూల్స్ అందుబాటులోకి తెచ్చామని, ధరణి సేవలను విస్తృతం చేయడంతో పాటు చిన్న, చిన్న లోపాలను సవరించడం జరుగుతుందని తెలిపారు. వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి, జిల్లా రెవెన్యూ అడిషనల్ కలెక్టర్ డి.శ్రీనివాస్‌రెడ్డి, కలెక్టరేట్ సూపరింటెండెంట్‌లు నాగేశ్వరావు, నాగలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

# ధరణి పెండింగ్ ధరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలి






**నెలరోజుల్లోగా జీఓ 58,59 కింద వచ్చిన ధరఖాస్తుల క్షేత్రస్థాయి విచారణ పూర్తి చేయాలి**

**భూ సంబంధిత సమస్యల పరిష్కారానికి ధరణిలో నూతన మాడ్యుల్స్**

**రాష్ట్ర రెవెన్యూ శాఖ ముఖ్య కార్యదర్శి నవీన్ మిట్టల్**

ప్రభాతవార్త ప్రతినిధి, నల్లగొండ: ధరణి పెండింగ్ దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలని రెవెన్యూ శాఖ ముఖ్య కార్యదర్శి నవీన్ మిట్టల్ అన్నారు. శుక్రవారం జిల్లా కలెక్టర్‌లు, అధనపు కలెక్టర్లు రెవిన్యూ అధికారులు, తహశీల్దార్‌లతో హైద్రాబాద్ నుండి వీడియో సమావేశం నిర్వహించి జీవో 58,59,76,118 కింద భూ క్రమబద్ధీకరణ, ధరణి పెండింగ్ దరఖాస్తులు, ధరణిలో నూతన ఆప్షన్‌పై సమీక్షించారు. ఈ సందర్భంగా రెవెన్యూ శాఖ ముఖ్య కార్యదర్శి నవీన్ మిట్టల్ మాట్లాడుతూ జీవో 59 కింద గతంలో వచ్చిన దరఖాస్తులలో 10లక్షల కంటే అధికంగా చెల్లించాల్సిన 1458 దరఖాస్తుదారులు ఇప్పటి వరకు చెల్లింపులు ప్రారంభించలేదని, వెంటనే వారికి నోటీసులు జారీ చేసి చెల్లింపుచేసేలా చూడాలని సూచించారు. జీవో 59 కింద లక్షలోపు చెల్లించాల్సిన 3689 దరఖాస్తుదారులకు సైతం నోటీస్‌లు అందించి త్వరితగతిన చెల్లింపు చేసేలా అవగాహన కల్పించాలని ఆయన తెలిపారు. ప్రభుత్వం చాలా తక్కువ ధరకు భూ క్రమబద్ధీకరణ చేస్తున్నప్పటికి అలసత్వం వహించడం సరికాదని, లబ్దిదారులు ముందుకు వచ్చి చెల్లింపులు ప్రారంభించాలని ఆయన పేర్కొన్నారు.భూములు క్రమబద్దీకరణ కటాఫ్ తేదిని జూన్2 2020కు పొడిగిస్తూ జీవో 58,59, 76 కింద ప్రభుత్వం మరో మారు దరఖాస్తులను స్వీకరించిందని జీవో 58 కింద 1,20,357 జీవో 59 కింద 57,661, జీవో 76 కింద 11,810 దరఖాస్తులు వచ్చాయని వీటిని క్షేత్రస్థాయి విచారణ ద్వారా అర్హులను ఎంపిక చేసి నెలరోజుల వ్యవధిలో క్షేత్రస్థాయి విచారణ ద్వారా అర్హులను ఎంపిక చేయాలని సూచించారు. జీవో 118 కింద పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులు 15 రోజులు పూర్తి చేయాలని అన్నారు.నాలా కన్వెర్షన్ భూములు, ప్రభుత్వ భూముల్లో, ఇంటి జాగాలలో మిస్సింగ్ సర్వే నెంబర్ల కేటాయింపుకు మరియు ఏర్పాటు చేశామని రైతు భూమిలో కొంత అమ్మినప్పుడు తన ఖాతాలో విస్తీర్ణం తొలగింపోలేదని అలాంటి వాటిని సవరించేందుకు కలెక్టర్ లాగిన్‌లో అవకాశం కల్పించడం జరిగిందని తెలిపారు. ఆర్ఎస్ఆర్ ప్యూరిఫికేషన్ కోసం ముందస్తుగా 5 ఎకరాల పై ఉన్న 12,546 కేసులను మండలాల వారిగా గుర్తించి సమస్య పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని సూచించారు. మిస్సింగ్ సర్వే నెంబర్లు విస్తీర్ణ సవరణ దరఖాస్తులలో ఆర్ఎస్ఎస్ విస్తీర్ణం, ప్రస్తుతం ఉన్న సర్వే నెంబర్‌లు పరిశీలించి పరిష్కరించాలని ఆయన తెలిపారు. జిల్లా కలెక్టర్ టి. వినయ్‌కృష్ణారెడ్డి మాట్లాడుతూ జీవో 58 కింద వచ్చిన 4581 దరఖాస్తులు, జీవో 59 కింద వచ్చిన 6039 దరఖాస్తులు మొత్తం కలిసి 10,620 దరఖాస్తులను తహశీల్దార్‌లు క్షేత్రస్థాయిలో పర్యటించి విచారణ చేస్తున్నట్లు పనులు ప్రోగ్రెస్‌లో ఉన్నందున త్వరితగతిన పూర్తి చేస్తామన్నారు. ఈ సందర్భంగా రెవిన్యూ ముఖ్య కార్యదర్శి కలెక్టర్‌ను అభినందించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా నుండి అధనపు కలెక్టర్ (రెవెన్యూ) భాస్కర్‌రావు, కలెక్టరేట్ ఏ.ఓ మోతీలాల్, సూపరింటెండెంట్ చంద్రవదన, తహశీల్దార్, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా మట్టపల్లి శ్రీలక్ష్మీనరసింహస్వామి నిత్యకళ్యాణం



**మఠంపల్లి జూలై 7 ప్రభాతవార్త :** ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మట్టపల్లి లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో శ్రీరాజ్యలక్ష్మి చెంచులక్ష్మి సమేత శ్రీలక్ష్మీనరసింహస్వామి నిత్యకళ్యాణంను అర్చకులు శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో శుక్రవారం ప్రత్యే క పూజలు నిర్వహించి కళ్యాణతంతు కార్యక్రమాన్ని వందలాదిమంది భక్తుల నడుమ అర్చకులు శాస్త్రోక్తంగా నిర్వ హించారు. ఈ సందర్భంగా భక్తులు కళ్యాణాన్ని తిలకించి పూజా కార్యక్రమాల్లో పాల్గొని స్వామివారిని దర్శించు కొని తరించారు. శుక్రవారం కావడంతో శ్రీరాజ్యలక్ష్మి అమ్మవారిని పల్లకీపై కృష్ణానది తీరమునకు తీసుకువచ్చి కృష్ణమ్మకు హారతి ఇచ్చి పూజ కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అనువంశిక ధర్మ కర్తలు చెన్నూరు విజయ్‌కుమార్, మట్టపల్లిరావు,కార్య నిర్వహణ అధికారి సిరికొండ నవీన్, అర్చకులు రామాచార్యులు, పద్మనాభాచార్యులు, బదరీనారాయణచార్యులు, లక్ష్మినర్సింహమూర్తి, ఆంజనేయాచార్యులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# వైకుంఠధామంలో విద్యుత్ సౌకర్యం, నీటి కనెక్షన్ లేకుంటే వారం రోజుల్లో పూర్తి చేయాలి

**స్థానిక సంస్థల అధనపు కలెక్టర్ ఖుష్బూగుప్తా**



**ప్రభాతవార్త ప్రతినిధి, నల్లగొండ:** జిల్లాలో వైకుంఠధామంలో విద్యుత్ సౌకర్యం,నీటి కనెక్షన్ లేకుంటే వారం రోజుల్లో పూర్తి చేయాలని స్థానిక సంస్థల అధనపు కలెక్టర్ ఖుష్బూగుప్తా అధికారులను ఆదేశించారు. శుక్రవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఉదయాదిత్య భవన్‌లో టిఎస్ఎస్ పిడిఎల్‌పిడి, ఈఈలు, డిఈలు, ఏఈలు, ఆర్‌డబ్ల్యూఎస్, డిఈలు, ఏఈలతో అధనపు కలెక్టర్ సమావేశం ఏర్పాటు చేసి సమీక్షించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జిల్లాలో గ్రామాల్లో నిర్మించిన వైకుంఠధామంలో నీటి సరఫరా ఏర్పాటు చేయాలని, విద్యుత్ సౌకర్యం, నీటి సౌకర్యం లేని చోట్ల వెంటనే పనులు పూర్తి చేయాలని ఆమె ఆదేశించారు. ఈ సమావేశంలో ఎస్‌పిడిసిఎల్ ఎస్ఈ చంద్రమోహన్, డి.పి.ఓ విష్ణువర్ధన్‌రెడ్డి, ఆర్‌డబ్ల్యూఎస్ ఈఈ ముజీబుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

# స్వచ్ఛంద సేవలు విస్తరించాలి : ఎమ్మెల్యే గాధరి కిషోర్‌కుమార్



**మోత్కూరు, ప్రభాతవార్త :** గ్రామీణ ప్రాంతాలలో స్వచ్ఛంద సేవలో విస్తరించాలని తుంగతుర్తి ఎమ్మెల్యే గాధరి కిషోర్‌కుమార్ అన్నారు. శుక్రవారం మోత్కూరులో ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ మోత్కూరు మండల శాఖ నూతన భవన నిర్మాణానికి ఆయన జిల్లా పరిషత్ చైర్మన్ ఎలిమినేటి సందీప్‌రెడ్డితో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ .. రక్తదానాలను ప్రోత్సహిస్తూ ఆపద కాలంలో ఉన్న పేదలకు సాయం అందిస్తూ గ్రామీణ ప్రజలకు ఉచిత వైద్య సేవలు అందించేందుకు రెడ్‌క్రాస్ మరిన్ని కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు. ఈ సందర్భంగా అధిక రక్తదానాలు చేసి గవర్నర్ అవార్డులు పొందిన జైసుబ్రహ్మణ్యశర్మ, అహ్మద్‌లను ఎమ్మెల్యే సన్మానించారు. అనంతరం మోత్కూరు పురపాలక పారిశుద్ధ్య సిబ్బందికి 40 మందికి ప్రత్యేక కిచెన్ కిట్లను అందజేశారు.ఈ కార్యక్రమంలో పురపాలిక పారిశుద్ధ్య చైర్పర్సన్ తీపిరెడ్డి సావిత్రిమేఘారెడ్డి, ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ యాదాద్రి భువనగిరి జిల్లా శాఖ చైర్మన్ డాక్టర్ జీ.లక్ష్మీనరసింహారెడ్డి, మార్కెట్ చైర్మన్ కే.యాకూబ్‌రెడ్డి, పురపాలిక వైస్ చైర్మన్ బి.వెంకటయ్య, కౌన్సిలర్‌లు మదర్‌డైరీ డైరెక్టర్ రచ్చ లక్ష్మీనరసింహారెడ్డి, తహసీల్దార్ అహ్మద్, ఎస్సై ఎంపీడీవో పి.మనోహర్‌రెడ్డి, రెడ్‌క్రాస్ జిల్లా డైరెక్టర్‌లు కే.ప్రభాకర్‌రెడ్డి, ఎస్ఎస్‌చారి, పన్నాల శ్రీనివాసరెడ్డి, మోత్కూరు మండల శాఖ కార్యదర్శి మెట్టు మంగేష్, ఉపాధ్యక్షులు ముప్పా వెంకటరెడ్డి, కోశాధికారి బస్సు రవి, క్యాంపుల చైర్మన్ అనిల్‌చేపూరి, డైరెక్టర్‌లు భారాస మండల పట్టణ అధ్యక్షులు పి.రమేష్, బి.కళ్యాణ్, చక్రవర్తి సీపీఐ మండల కార్యదర్శి అన్నపువెంకట్ తదితరులు పాల్గొన్నారు.

# ఈ నెల 24న సూర్యాపేటకు సీఎం కెసిఆర్



**ప్రభాతవార్త, సూర్యాపేట :** సూర్యాపేట జిల్లా కేంద్రంలో పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొనేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి కెసిఆర్ ఈ నెల 24న సూర్యాపేటకు రానున్నట్లు సమాచారం. జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయం, జిల్లా పోలీస్ కార్యాలయం ప్రారంభించనున్నారు. అదే విధంగా నూతనంగా నిర్మించబడిన మెడికల్ కళాశాల భవనాన్ని, ఇంటిగ్రేటెడ్ మార్కెట్‌ను ముఖ్యమంత్రి కెసిఆర్ ప్రారంభిస్తారని పార్టీ శ్రేణులు పేర్కొంటున్నారు. అనంతరం జిల్లా కేంద్రంలో జరిగే బహిరంగ సభలో ఆయన పాల్గొంటారు. ఈ మేరకు సమీకృత కలెక్టర్ కార్యాలయ, ఎస్పీ కార్యాలయ పనులను వేగవంతం చేశారు. ఇప్పటికే రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గుంతకండ్ల జగదీష్‌రెడ్డి పలు పర్యాయాలు ఆయా కార్యాలయాలను పరిశీలించి పనులను వేగవంతం చేయాలని కాంట్రాక్టర్లకు సూచించిన సంగతి తెలిసిందే. వారం రోజుల్లో పనులన్నీ పూలసీరాం నాయక్; మధునాయక్, బాలు నాయక్, రావుల సత్యనారాయణ, ఠమావత్ శ్రీను నాయక్ తదితరులు పాల్గొన్నారు.